JANASAMAYAM FORTNIGHTLY

TGTEL/26/A2074

# జన సమయం

సామాజిక,రాజకీయ పక్షపత్రిక

సంపుటి : 1 సంచిక : 4 1-15 జూన్ 2026 ఎడిటర్ : వి. యాదమ్మ పేజీలు : 52 వెల : 20/-



## హస్తానికి కంచుకోట..

## సౌత్ ఇండియాలో కాంగ్రెస్ కింగ్

JANASAMAYAM FORTNIGHTLY

Registration No: TGTEL/26/A2074

# జన సమయం

## సామాజిక, రాజకీయ పక్షపత్రిక

**తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాల్లో రాజకీయ,సామాజిక,**

**మానవీయ కథనాలు వ్రాసే జర్నలిస్టులు ,**

**వ్యాసకర్తలు మీరు వ్రాసిన కథనాలను మాకు పంపించండి .**



TGTEL/26/A2074

# జన సమయం

సామాజిక, రాజకీయ పక్షపత్రిక

H.No. 4-42-332, Chennareddy Nagar, Asbestos Colony, Hyderabad (TG) 500037

సంపుటి : 01 సంచిక : 04 1-15 జూన్ 2026 పేజీలు : 52 వెల : 20/-

## లోపల పేజీలో....


| | |
|---|---|
| సౌత్ ఇండియాలో | 6 |
| సిఎంగా డి.కె. శివకుమార్ | 9 |
| కన్నతల్లి | 10 |
| ఆశల ఊట | 12-13 |
| ఐదవ శక్తిపీఠం | 22 |
| వన్నెతరగని | 23 |
| సరళాసాగర్ | 24-25 |
| పసిపాప కన్నీరు. | 29 |
| చంద్రుని గర్భంలో | 30-31 |
| రాజ్యాంగం | 40-43 |
| సాహిత్యం | 44 |
| ఆరోగ్యం | 46 |
| క్రీడలు | 48 |
| సినిమా | 49 |


Editor, Publisher & Owned By :
**V. YADAMMA**
H.No. C154,Parvathapur Village,
Ghanapur Mandal
Wanaparthy Dist.Telangana-509380

Editor :
**V. YADAMMA**
H.No. C154,Parvathapur Village,
Ghanapur Mandal
Wanaparthy Dist.Telangana -509380
Cell : 9381205266
email : janasamayam@gmail.com

Printer : **VARDA YADAIAH**
Printed at : Mythri Art Printers,
Shop No. 10, Dcc Bank Complex,
Mahabubnagar,Telangana-509001.

Place of Publication **V.YADAMMA**
H.No. C154,Parvathapur Village,
Ghanapur Mandal, Wanaparthy Dist.
Telangana -509380
Cell : 9381205266

*Ads Manging Director*
Panditi Prudhvi Kumar Reddy
Cell : 8977022449

## సంపాదకీయం

# రైతు దాన్యాన్ని సత్వరమే కొనండి

రైతులు ఆరుగాలం కష్టపడి పండించి, పంటను అమ్మటానికి ప్రభుత్వ మార్కెట్ కు తెస్తే , మార్కెట్ లో దాన్యం తూకం వేయటానికి వారాలు సమయం తీసుకోవటం అన్యాయమే. మరోవైపు ప్రకృతి... బోరున వర్షం పడడం తో దాన్యం తడిసిపోతుంది. తడిసిన దాన్యం ఎండే దాకా రైతు మార్కెట్ లోనే ఉండే పరిస్థితి. అనేక మార్కెట్ లలో రైతులకు కనీస వసతులు కూడా లేవు. ఇదిలా ఉంటే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పార్టీ లు ఒకరి మీద మరొకరు విమర్శలు చేసుకుంటున్నారు. ఈ సంవత్సరము రాష్టం లో వరి దాన్యం 28 శాతం పెరిగింది అని, అయితే కేంద్ర ప్రభుత్వం మాత్రం గతం కంటే కొనుగోలు లో 35 % కోత విధించిందని రాష్ట్ర ప్రభుత్వం అంటోంది. ధాన్యం కొనుగోళ్లలో పంజాబ్, హర్యానా రాష్ట్రాలకు ప్రధాన్యం ఇచ్చి, తెలంగాణ మీద వివక్ష చూపుతోంది అని స్వయంగా మంత్రులు అంటున్నారు. బిజెపి మాత్రం 'రైతు గోషా – బిజెపి భరోసా ' పేరిట వ్యవసాయ మార్కెట్ ల వద్ద రైతులను కలిసి, రైతు పండించిన ప్రతి గింజ కొనాలని డిమాండ్ చేస్తోంది. ఏది ఏమైనా రాజకీయాలు పక్కన పెట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి పంటను కొనుగోలు చేసి, గిట్టుబాటు ధర కల్పించాలి.

V. yadamma
– ఎడిటర్

# ప్రధానితో విజయ్ భేటీ..!



తమిళనాడులో తొలిసారి రాజకీయ పార్టీని స్థాపించి, రెండేళ్లలోనే ముఖ్యమంత్రి కూడా అయిన విజయ్ ఇవాళ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ని ఢిల్లీలో తొలిసారి కలుసుకున్నారు. రాష్ట్రానికి చెందిన పలు సమస్యల్ని ప్రధానితో భేటీలో ఆయన ప్రస్తావించారు. ఇందులో కర్నాటక నిర్మిస్తున్న మెకదాతు ప్రాజెక్టుకు అనుమతుల నిరాకరణ, తమిళనాడు రాష్ట్ర గీతానికి ప్రాధాన్యం సహా పలు అంశాలున్నాయి.

ప్రధాని మోడీతో తొలిసారి జరిగిన 20 నిమిషాల భేటీలో విజయ్.. ఇటీవల హాలండ్ నుండి పురాతన రాగి ఫలకాలను తిరిగి తీసుకువచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే కర్నాటకలోని మెకెదాటులో డ్యామ్ ప్రాజెక్ట్ కు కేంద్రం అనుమతి ఇవ్వొద్దని కోరారు. ఈ ప్రాజెక్ట్ వల్ల తన రాష్ట్రంలోని దిగువ ప్రాంతాలలో నీటి లభ్యతపై ప్రభావం పడుతుందని ప్రధానికి తెలిపారు. రెండు రాష్ట్రాల సరిహద్దుకు సమీపంలో కర్ణాటక ప్రభుత్వం ఏకపక్షంగా ఆనకట్ట నిర్మించే ఏ ప్రయత్నమైనా కావేరీ జల ట్రిబ్యునల్, సుప్రీంకోర్టు తీర్పు స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. అటువంటి ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి అవసరం కాబట్టి, ఆనకట్ట నిర్మాణానికి అనుమతి ఇవ్వవద్దని జలశక్తి మంత్రిత్వ శాఖను ఆదేశించాలని విజయ్ ప్రధాని మోదీని కోరారు.

మరోవైపు ప్రభుత్వ కార్యక్రమాల ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ప్లే చేయడానికి అనుమతించాలని కూడా కోరారు. జాతీయ గీతం, జాతీయ గేయం రెండింటినీ కలిపి ప్లే చేయాల్సి వచ్చినప్పుడు, వందేమాతరంలోని ఆరు చరణాలను ముందుగా పాడాలని జనవరిలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఉత్తర్వుల నేపథ్యంలో ఈ అభ్యర్థన చేశారు. విజయ్ ప్రమాణ స్వీకారంలో వందేమాతరం, జనగణమన తర్వాత రాష్ట్రగీతం ఆలపించడం స్థానికంగా విమర్శలకు కారణమైంది. ప్రధానితో భేటీ తర్వాత విజయ్.. హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లతోనూ సమావేశం కానున్నారు.

# సౌత్ ఇండియా లో కాంగ్రెస్ పార్టీ హవా



(బండి విజయ్‌కుమార్)

సౌత్ ఇండియా లో కాంగ్రెస్ పార్టీ హవా నడుస్తోంది. దక్షిణాది ప్రజలు 'హస్తానికి అండ'గా నిలబడుతున్నారు. స్థానిక పార్టీ లతో పాటు జాతీయ పార్టీ బిజెపి నీ సైతం వెనక్కి నెట్టి, కాంగ్రెస్ పార్టీ దూసుకొచ్చింది. ఒక రకంగా ' సౌత్ కింగ్ ' గా కాంగ్రెస్ పార్టీ మారి పోయింది. ఇప్పటి కే కర్ణాటక, తెలంగాణ, కేరళ లలో పూర్తి మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉండగా, ఇటీవల జరిగిన తమిళనాడు ఎన్నికల్లో 5 అసెంబ్లీ సీట్లు గెలుచుకుని, అతి పెద్ద పార్టీ అయిన టీవీకే పార్టీ కి మద్దతు ఇచ్చి అధికారం లో భాగస్వామ్యం తీసుకుంది. గతంలో డి ఎం కే తో ఉన్న పొత్తు ను పక్కన పెట్టీ మరి విజయ్‌కి మద్దత్తు ఇచ్చారు. దీనితో తమిళనాడు లో కూడా కాంగ్రెస్ జెండా ఎగురుతోంది. అప్పటికే 2004 జాతీయ సాధారణ ఎన్నికల్లో లోక్ సభ కు కాంగ్రెస్ పార్టీ నుండి తమిళనాడు లో 9 మంది గెలుపొందారు. ఇక తెలంగాణ రాజకీయాల్లో 2023 లో త్రిముఖ పోటీ ఉన్నా కాంగ్రెస్ మెజార్టీ సాధించి 64 సీట్లలో గెలుపొంది, ముఖ్యమంత్రి గా ఎనుముల రేవంత్ రెడ్డి సర్కార్ అధికారం లోకి వచ్చింది. ప్రధానంగా ఒకదశలో తెలంగాణ లో అధికారం లో ఉన్న భారత రాష్ట్ర సమితి నీ కాదని, భారతీయ జనతా పార్టీ అధికారం లోకి వస్తుందని బిజెపి జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు విస్తృత ప్రచారం చేసినా అవకాశం దక్కలేదు. లోక్ సభ ఎన్నికల్లో మాత్రం కాంగ్రెస్ పార్టీ తో సమానంగా బీజేపీ 8 సీట్లను సాధించింది. 8 అసెంబ్లీ సీట్లకు బిజెపి పరిమితం అయింది. ఇటీవల జరిగిన కేరళం అసెంబ్లీ ఎన్నికల్లో జాతీయ స్థాయిలో మిత్రపక్షం, రాష్ట్ర స్థాయిలో వైరి వర్గం పార్టీ అయిన సిపిఎం పార్టీ నీ ఓడించి 63 అసెంబ్లీ సీట్లను గెలుచుకుని, ఎక్కువ సీట్లు సాధించిన పార్టీ గా నిలబడింది. అలాగే యూడి ఎఫ్ కూటమి తో కలుపుకొని 140 సీట్లకు గాను 102 సీట్లతో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టింది. వీ.డి. సతీషన్ ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టారు. బిజెపి కి పట్టున్న రాష్ట్ర మైన కర్ణాటక రాష్ట్రంలో కూడా 2023లో జరిగిన ఎన్నికల్లో బిజెపి తో పాటు దేవెగౌడ, కుమార స్వామి పార్టీ లను పక్కకు నెట్టి సిద్దరామయ్య నేతృత్వం లో కాంగ్రెస్ పార్టీ 135 అసెంబ్లీ సీట్లు గెలుచుకుని అధికారం లోకి వచ్చింది. సాధారణ మెజారిటీ 113 సీట్లు కాగా, దానిని దాటి ఎక్కువ సీట్లు గెలిచిన పార్టీ గా అవతరించింది.

అటు హిమాచల్ ప్రదేశ్ లో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉంది. ముఖ్య మంత్రి సుఖ్వేద్ సింగ్ సుఖు సారద్యం లో ప్రభుత్వం ఏర్పడింది. దాదాపు 40 సీట్లను గెలుచుకుని సత్తా చాటింది. ఝార్ఖండ్ లోనూ జెఎం ఎం తో కలిసి కాంగ్రెస్ భాగస్వామ్య ప్రభుత్వం ఏర్పడింది. ఉత్తరాది లో ఒకటి , దక్షిణాది లో ఒకటి భాగస్వామ్యం ప్రభుత్వాలు, దక్షిణాదిన పూర్తి మెజారిటీతో 3 రాష్ట్రాల్లో అధికారం లో ఉండడం చూస్తే, కేరళం రుతు పవనాలు కేరళం నుండి తెలంగాణ మీదుగా మహారాష్ట్ర వరకు వీస్తాయి. అలాగే కాంగ్రెస్ పార్టీ కూడా అలాగే విస్తరణ చెందుతుంది అని పలువురు రాజకీయ విశ్లేషణ చేస్తున్నారు.

హైకమాండ్ ఆదేశాలకు అనుగుణంగా రాజీనామా చేశా. నా రాజీనామా ఆమోదిస్తారని సంపూర్ణ విశ్వాసంతో ఉన్నా. రాజ్యాంగమే నాకు ధర్మ.. ఓటర్లే నాకు దేవుళ్లు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే రాజీనామా చేశా. భవిష్యత్తులో కూడా రాష్ట్ర ప్రయోజనాల కోసమే పనిచేస్తా. అనుకోకుండా రాజకీయాల్లోకి వచ్చాను. సీఎం అవుతానని కలలో కూడా అనుకోలేదు. 7 కోట్ల కన్నడ ప్రజలకు సేవలందించాను.

–సిద్ధరామయ్య




# ట్రబుల్ షూటర్‌కు ముఖ్యమంత్రి పదవి

కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి సిద్ధిరామయ్య రాజీనామా చేయడంతో కాంగ్రెస్ ట్రబుల్ షూటర్ డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టడం అనేది దాదాపు ఖాయం అయింది డీకే శివకుమార్‌కి ముఖ్యమంత్రి పదవి అనేది కాంగ్రెస్ పార్టీకి ఆపద వచ్చిన ప్రతిసారీ అడ్డుగోడగా నిలబడిన ఒక 'ట్రబుల్ షూటర్'కు దక్కిన అత్యున్నత గౌరవం. సిద్ధరామయ్య తన పదవి నుంచి తప్పుకున్న తరుణంలో, అధిష్టానం డీకేకే పూర్తి బాధ్యతలు అప్పగించడం వెనుక దశాబ్దాల నిబద్ధత ఉంది. 2002 మహారాష్ట్ర రాజకీయ సంక్షోభం అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం. విలాస్‌రావు దేశ్‌ముఖ్ ప్రభుత్వం కూలిపోతుందని ప్రత్యర్థులు సంబరాలు చేసుకుంటున్న వేళ, డీకే శివకుమార్ రంగంలోకి దిగారు.



ఎవరికీ తెలియని విషయం ఏమిటంటే, ఆ ఎమ్మెల్యేలను బెంగుళూరుకు తరలించేటప్పుడు డీకే స్వయంగా ఫ్లైట్ టిక్కెట్లు బుక్ చేయకుండా, రోడ్డు మార్గంలో రహస్య మార్గాలను ఎంచుకున్నారు. ఆ 40 మంది ఎమ్మెల్యేలను తన సొంత రిసార్టులో ఉంచి వారిని బయటి వ్యక్తులతో కలవనియకుండా వ్యూహాలను అమలు చేస్తూ మహరాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడటానికి సహకరించారు. ఇక 2017 రాజ్యసభ ఎన్నికల ఘట్టం ఒక అగ్ని పరీక్ష. అహ్మద్ పటేల్‌ను ఓడించి, కాంగ్రెస్ కీలక నాయకుడిని ఓడించి దెబ్బతీయాలని అమిత్ షా అప్పట్లో పక్కా ప్రణాళికలు వేశారు. అధిష్టానం సూచనలతో రంగంలోకి దిగిన డీకే గుజరాత్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలందరినీ బిజెపికి చిక్కకుండా కాశ్మీర్, ముంబై అంటూ తిప్పుతూ చివరికి బెంగళూరు తన రిసర్ట్ కి




చేర్చారు. ఆ సమయంలో ఐటీ దాడులు జరుగుతున్నా, డీకే తన ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసి, తన అనుచరుల ద్వారా ఎమ్మెల్యేల ప్రతి కదలికను మానిటర్ చేశారు. అమిత్ షా వంటి నాయకుడు రంగంలో ఉన్నప్పుడు,ఒకే రిసార్టులో 42 మంది ఎమ్మెల్యేలను కదలకుండా ఉంచడం మామూలు విషయం కాదు. డీకే తన ఇంటికి ఐటీ అధికారులు వస్తున్నారని తెలిసి కూడా, తాను రిసార్టులో ఎమ్మెల్యేల దగ్గరే ఉండిపోయి, అక్కడి నుంచే మొత్తం ఆపరేషన్ నడిపించారు. అహ్మద్ పటేల్ గెలిచిన రోజు, డీకేకి ఫోన్ చేసి సోనియా గాంధీ పలకరించినప్పుడు, "మీరు లేకపోతే ఇది సాధ్యమయ్యేది కాదు" అని చెప్పిన మాట ఆయనకు వంద పదవులతో సమానం.అయింది బీజేపీ ఆయనపై వేసిన కేసులు, ఈడీ విచారణలు అన్నీ కేవలం ఆయనను పార్టీకి దూరం చేయడానికే. ఆయనకు ఎంతటి ఆఫర్లు ఇచ్చారంటే, కాంగ్రెస్ నుంచి తప్పుకుంటే బీజేపీ లోకి వస్తే నీ కేసులన్నీ ఎత్తేస్తాం' అని కూడా చెప్పారు. కానీ డీకే లొంగలేదు నాకు అధికారం ముఖ్యం కాదు, కాంగ్రెస్ పార్టీ ముఖ్యం".అని జైలును ఎంచుకున్నాడు తప్ప వెనక్కి తగ్గలేదు. అలాంటి కచ్చితమైన నిబద్ధతే ఆయనను తీహార్ జైలులో సోనియా గాంధీ వచ్చి పలకరించేలా చేసింది పార్టీ మొత్తం ఆయన వెనుక నిలబడేలా చేసింది. 2023లో అధికారం దక్కినప్పుడు, సిద్ధరామయ్యకి సీఎం పదవి దక్కినా, డీకే ఏమాత్రం అసహనానికి లోను కాలేదు. పార్టీ గెలుపు కోసం తనకున్న నెట్‌వర్క్ అంతా వాడి, కింది స్థాయి కార్యకర్త వరకు పార్టీని ఎలా బలోపేతం చేయాలో చేసి చూపించారు. ఇవాళ సిద్ధరామయ్య రాజీనామా చేసి ఆఫీసు నుంచి బయటకు వస్తుంటే, డీకే ఆయనను సాదరంగా పలకరించి,ఆయనకు పాదాభివందనం చేశారు ఇది ఆయన నిబద్ధత సోనియా గాంధీ మీద నమ్మకంతో, కాంగ్రెస్ జెండానే ఊపిరిగా బతికిన ఒక అంకితభావం గల నాయకుడికి దక్కిన విజయం.

# నాణ్యమైన విత్తనం అంధుబాటులో ఉంచాలి- వ్యవసాయ అధికారి బి.వెంకటేష్

మహబూబ్ నగర్, : విత్తన డీలర్లకు ఖరీఫ్ సన్నద్ధత సమావేశం వ్యవసాయ సహాయ సంచాలకుడు బి. రాంపాల్ అధ్యక్షతన రైతు శిక్షణ కేంద్రం మహబూబ్ నగర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని డీలర్లకి పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్నారకాల లభ్యత, నాణ్యమైన విత్తనం అంధుబాటులో ఉంచాలని తెలిపారు సీడ్ నివేదిక,రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు, మరియు స్టాక్ బోర్డు నిర్వాహన గురించి వివరించారు పంట వ్యర్థాలు కాల్చడం వల్ల కలిగే నష్టాలు వివరించారు. పంటల వైవిధ్యీకరణ మరియు వివిధ పంటలు విత్తనాలు అంధుబాటులో ఉంచాలని సూచించారు. అధిక మోతాదు యూరియా వాడుక వల్ల కలిగే నష్టాలు వివరించారు. ఎరువుల బుకింగ్ యాప్ గురుంచి డీలర్ల సందేహాలు నివృత్తి చేసారు. ఈ ప్రోగ్రామ్ లో హన్వాడ, మహమ్మదాబాద్, గండీడ్ మరియు కోయిల్కొండ మండల వ్యవసాయ అధికారులు, డీలర్లు పాల్గొన్నారు.

# కర్ణాటకలో అధికార మార్పిడి.. కొత్త సీఎంగా డీకే శివకుమార్



కర్ణాటక సీఎం పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేయడం.. ఆయన స్థానంలో డీకే శివకుమార్ కొత్త ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనుండటం ఖాయమైంది. ఈ వారం ప్రారంభంలో డీకే, సిద్ధూ ఇద్దరూ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలిశారు. రాహుల్ గాంధీ, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, పార్టీ కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, రణదీప్ సింగ్ సుర్జేవాలాతో మంతనాలు జరిపారు. ఈ భేటీల అనంతరం సీఎం పదవికి రాజీనామా చేయాలని సిద్ధరామయ్యను కాంగ్రెస్ అధిష్టానం ఆదేశించింది.

కర్ణాటకలో సీఎం మార్పు ఖాయమైంది. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్లు సీఎం సిద్ధరామయ్య ప్రకటించారు. బెంగళూరులో మంత్రివర్గ సహచరులతో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో మాట్లాడిన సిద్ధూ.. తదుపరి ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపడతారన్నారు. సిద్ధరామయ్య నివాసంలో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ ముగిసిన అనంతరం మంత్రి హెచ్‌కే పాటిల్ మాట్లాడారు. డీకే శివకుమార్‌ను కొత్త ముఖ్యమంత్రి చేస్తున్నానని సిద్ధరామయ్య చెప్పారు. డీకే సీఎం అవుతారు" అని పాటిల్ తెలిపారు. కర్ణాటకలో సీఎం మార్పు గురించి చాలా కాలంగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఎప్పటికప్పుడు ఈ వార్తలను కాంగ్రెస్ నాయకత్వం తోసిపుచ్చింది. కొద్ది రోజుల క్రితం వరకు కూడా సీఎం పదవిని వీడటానికి సిద్ధూ సుముఖంగా లేరని ప్రచారం జరిగింది. ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం రాజ్యసభ పదవి ఆఫర్ చేయడంతోపాటు జాతీయ స్థాయిలో ఆయన సేవలను వాడుకోవాలని భావించినట్లు వార్తలొచ్చాయి.సీఎం పదవి చేతులు మారుతున్న వేళ.. సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌తోపాటు మంత్రివర్గ సహచరులు హాజరైన బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో భావోద్వేగ దృశ్యాలు కనిపించాయి. డీకే శివకుమార్ సీఎం సిద్ధరామయ్య కాళ్లు మొక్కడం, ఆయన డీకేను పైకి లేపి హత్తుకోవడం అందర్నీ ఆకట్టుకుంది. ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. డీకే సిద్ధూ కాళ్లను మొక్కుతున్న ఫొటోను చూస్తుంటే.. సీఎం కావడానికి ముందు తన సీనియర్ ఆశీస్సులు తీసుకుంటున్నట్లుగా ఉంది. వాస్తవానికి కర్ణాటక ఎన్నికలు ముగిసిన తర్వాత సీఎం పదవి కోసం సిద్ధరామయ్యతోపాటు డీకే శివకుమార్ పోటీ పడ్డారు. అయితే సీనియర్ అయిన సిద్ధూ వైపు కాంగ్రెస్ అధిష్టానం మొగ్గు చూపింది. ముఖ్యమంత్రి పదవిలో చెరో రెండున్నరేళ్లు కొనసాగేలా రహస్య ఒప్పందం కుదిరిందనే ప్రచారం జరిగింది. దానికి తగ్గట్టుగానే కాంగ్రెస్ నాయకత్వం ఇప్పుడు సిద్ధూను సీఎం పదవికి రాజీనామా చేయాలని ఆదేశించింది.

# కన్నతల్లి కన్నీటికి కదంతొక్కిన హిమవీరులు

## ఒక తల్లి తెగిపడిన చేయి.. న్యాయం కోసం గర్జించిన ఐటీబీపీ  సింహాలు!



అది దేశ సరిహద్దు కాదు... కానీ అక్కడ వందలాది తుపాకులు గురిపెట్టబడ్డాయి. అక్కడ శత్రుదేశ సైనికులు లేరు... కానీ యుద్ధ వాతావరణం నెలకొంది. సరిహద్దుల్లో దేశాన్ని కాపాడే ఒక జవాన్, కన్నతల్లికి జరిగిన అన్యాయంపై కన్నీరు మున్నీరైతే... ఖాకీ సామ్రాజ్యం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తే... చివరకు ఏం జరిగింది? తన తోటి జవాన్ ఆవేదనను చూసి ఆ 'హిమవీరులు' ఎలా కదం తొక్కారు? కాన్పూర్ పోలీస్ కమిషనరేట్‌ను వణికించిన ఆ హైడ్రామా వెనుక ఉన్న పూర్తి సంచలన కథనం మీకోసం.

**క్యాన్యులా తెచ్చిన శాపం.. కుళ్ళిపోయిన కన్నతల్లి చేయి!**

దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టే ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీస్  జవాన్ వికాస్ సింగ్ కథ ఇది. మే నెలలో అతని 56 ఏళ్ల తల్లి నిర్మలా దేవి అస్వస్థతకు గురవడంతో కాన్పూర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించాడు. తల్లి త్వరగా కోలుకుంటుందని ఆశించిన ఆ కొడుక్కు అక్కడ ఘోరమైన షాక్ తగిలింది.  వైద్యుల నిర్లక్ష్యం ఎంత దారుణంగా ఉందంటే... ఆమెకు ఇంజక్షన్ ఇవ్వడానికి చేతికి అమర్చే క్యాన్యులాను  తప్పుగా గుచ్చారు. ఆ చిన్న పొరపాటు కాస్తా ఇన్ఫెక్షన్‌గా మారి, రోజురోజుకూ ఆమె కుడి చేయి నల్లగా కందిపోయింది. చివరకు గ్యాంగ్రీన్ (కణజాలం చనిపోవడం) సోకి, ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉండడంతో, మే 17న వేరే ఆసుపత్రి వైద్యులు ఆమె కుడి చేతిని మోచేతి వరకు పూర్తిగా నరికివేయాల్సి వచ్చింది. డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల కన్నతల్లి ప్రాంగం కోల్పోయిన ఆవేదనతో వికాస్ సింగ్ స్థానిక రైల్ బజార్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు. బాధ్యులైన కృష్ణ, పారస్ ఆసుపత్రుల యాజమాన్యంపై కేసు పెట్టాలని కోరాడు. కానీ, అక్కడి పోలీసులు పైసా ఖర్చు లేకుండా బాధితుడిని వెనక్కి పంపారు; ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యాల ప్రభావానికి లొంగి FIR నమోదు చేయడానికి నిరాకరించారు. న్యాయం కోసం ఆ జవాన్ ఆసుపత్రి వారు నరికేసిన తన తల్లి చేతిని ఒక థర్మోకోల్ ఐస్ బాక్సులో భద్రపరిచాడు. ఆ బాక్సును చేత్తో పట్టుకుని, కన్నీళ్లతో కాన్పూర్ వీధుల్లోని పోలీస్ అధికారుల కార్యాలయాల చుట్టూ మూడు రోజుల పాటు తిరిగాడు. "సార్.. ఇది నా తల్లి చేయి.. నా తల్లికి న్యాయం చేయండి" అంటూ అతడు వేడుకున్నా ఖాకీల హృదయం కరగలేదు. ఈ భావోద్వేగ దృశ్యాలు సోషల్ మీడియాలో రావడంతో దేశవ్యాప్తంగా ప్రజల రక్తం మరిగిపోయింది. న్యాయ వ్యవస్థ నిద్రపోవచ్చు, కానీ సైన్యం నిద్రపోదు. తమ సహచర జవాన్‌కు జరిగిన ఈ ఘోర అన్యాయం, పోలీసుల ఉదాసీనత ఐటీబీపీ బలగాల వరకు చేరింది. అంతే... అప్పటివరకు సరిహద్దుల్లో క్రమశిక్షణగా ఉన్న ఆ సింహాలు ఒక్కసారిగా గర్జించాయి. కమాండెంట్ గౌరవ్ ప్రసాద్ నేతృత్వంలో దాదాపు 50 మంది సాయుధ ఐటీబీపీ జవాన్లు భారీ మిలిటరీ ట్రక్కులు, జిప్సీ వాహనాల్లో నేరుగా కాన్పూర్ పోలీస్ ప్రధాన కార్యాలయానికి (కమిషనరేట్) దూసుకొచ్చారు. అధునాతన ఆటోమేటిక్

ఆయుధాలతో జవాన్లు కమిషనరేట్ ప్రాంగణాన్ని చుట్టుముట్టారు. నిమిషాల వ్యవధిలో పోలీస్ హెడ్‌క్వార్టర్స్ మొత్తం మిలిటరీ జోన్‌లా మారిపోయింది. జవాన్ల కళ్లలో ఆగ్రహం, చేతుల్లో లోడ్ చేసిన తుపాకులను చూసి స్థానిక పోలీసులు ఒక్కసారిగా హడలెత్తిపోయారు. ఆర్మీ కమాండెంట్ నేరుగా పోలీస్ కమిషనర్ చాంబర్‌లోకి వెళ్లి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. సైన్యం దెబ్బకు కాన్పూర్ పోలీస్ కమిషనర్ రఘుబీర్ లాల్ తక్షణమే దిగిరాక తప్పలేదు. మూడు రోజులుగా సాగతీసిన పోలీసులు, ఐటీబీపీ తుపాకుల నీడలో కేవలం మూడు నిమిషాల్లో యాక్షన్‌లోకి వచ్చారు. తక్షణ విచారణ: చీఫ్ మెడికల్ ఆఫీసర్ నేతృత్వంలో ఒక ఉన్నత స్థాయి వైద్య కమిటీని ఏర్పాటు చేశారు. FIR నమోదు: వైద్యుల నిర్లక్ష్యం ప్రాథమికంగా రుజువు కావడంతో, సదరు ఆసుపత్రులపై భారతీయ న్యాయ సంహిత (BNS) సెక్షన్ 125 (ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించడం) కింద కేసు నమోదు చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ ఘటన నేర్పిన పాఠం ఏమిటి? ఈ రోజు వికాస్ సింగ్ వెనుక ఐటీబీపీ అనే పెద్ద సైన్యం ఉంది కాబట్టి, సాయుధ బలగాలు వచ్చి పోలీసుల మెడలు వంచి న్యాయం సాధించాయి. కానీ, ఇదే స్థానంలో ఏ సామాన్యుడో ఉంటే పరిస్థితి ఏంటి? ఆ ఐస్ బాక్సు రోడ్డు పక్కన కరిగిపోయేది కాదా? ఈ ఘటన దేశంలో పోలీసుల లంచగొండితనానికి, ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల అహంకారానికి పరాకాష్ఠ.

# కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్



(మహబూబ్‌నగర్, ప్రతినిధి)

కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన లారీలు ఏర్పాటు చేసి ధాన్యం తరలించాలని సూచన మూసాపేట మండలంలోని వేముల, కొమిరెడ్డిపల్లి, మహమ్మద్ హుస్సేన్ పల్లి, నందిపేట గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్, మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులతో కలిసి సందర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు పరిశీలించారు.రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఇందులో భాగంగా వేముల గ్రామం లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ఇంకా రెండు లారీలు ధాన్యం రవాణా కు ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. కొమ్మిరెడ్డిపల్లి వరి కొనుగోలు కేంద్రంలో ఒక లారీ అవసరం ఉందని సంబంధిత రైతులు,కొనుగోలు కేంద్రం ఇంచార్చి ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ధాన్యం రవాణా కు లారీలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా మహమ్మద్ హుస్సేన్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో 6000 గన్ని బ్యాగులు అవసరమని, 6 లారీలు ఏర్పాటు చేయాలని రైతులు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. అలాగే పైన తెలిపిన కొనుగోలు కేంద్రాలలో కొన్ని లారీలు, ట్రాక్టర్లు దాన్యం రైస్ మిల్స్ దగ్గర అన్లోడింగ్ కావడంలేదని రైతులు వివరించారు.ధాన్యం రవాణాకు, లారీల ఏర్పాటు,గన్నీల సరఫరా కు పౌర సరఫరాల శాఖ అధికారులతో మాట్లాడి ఏర్పాటు కు తగిన చర్యలు తీసుకున్నారు.ఆన్లైన్ ప్రొక్యూర్ మెంట్ మేనేజ్మెంట్ సిస్టమ్ లో (ఓపీఎంఎస్) లో వెంటనే పెండింగ్ ఎంట్రీ లు నమోదు చేసి ధాన్యం చెల్లింపులు వేగవంతం చేయాలని ఆయన సూచించారు.

# ఆశల ఊట.. నిరాశల బాట - తెలంగాణలో నిరుద్యోగ పర్వం




తెలంగాణ గడ్డపై నేడు నిరుద్యోగం అనేది కేవలం ఒక గణాంకం కాదు, అది లక్షలాది మంది యువత గుండె చప్పుడు. ఒకవైపు మెరిసే సాఫ్ట్వేర్ టవర్లు, హైటెక్ హంగులు కనిపిస్తుంటే.. మరోవైపు డిగ్రీ పట్టాలు చేతపట్టుకుని ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగుల ఆవేదన వినబడుతోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు దాటినా, "నీళ్లు, నిధులు, నియామకాలు" అనే మలిదశ ఉద్యమ నినాదంలో మూడవదైన 'నియామకాలు' ఇంకా ప్రశ్నార్థకంగానే మిగిలిపోయాయి. 2025-26 నాటికి రాష్ట్రంలో నిరుద్యోగ రేటులో కొంత మార్పు కనిపిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయి. ప్రభుత్వ అధికారిక గణాంకాల ప్రకారం తెలంగాణలో యువత (15-29 ఏళ్లు) నిరుద్యోగ రేటు సుమారు 9.9% గా నమోదైంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఇది 13.6% వరకు ఉండటం తీవ్ర ఆందోళనకరం. ఏటా లక్షలాది మంది విద్యార్థులు విద్యను పూర్తి చేసి క్యాంపస్ల నుండి బయటకు వస్తున్నారు, కానీ మార్కెట్లో అందరికీ సరిపడా అవకాశాలు మాత్రం లభించడం లేదు. ఈ నేపథ్యంలో, తెలంగాణ నిరుద్యోగ సమూహం, తెలంగాణలో లక్షలాది మంది గ్రామీణ, పట్టణ యువత నగరాల్లోని కోచింగ్ సెంటర్లలో గదులు అద్దెకు తీసుకుని, కంటి నిండా నిద్ర లేకుండా ప్రభుత్వ ఉద్యోగం కోసం ఏళ్ల తరబడి శ్రమిస్తున్నారు. అయితే, ఈ ప్రయాణంలో వారిని అనేక అడ్డంకులు వెంటాడుతున్నాయి.

**పేపర్ లీకేజీల భయం:** గతంలో జరిగిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీకేజీల ఉదంతాలు నిరుద్యోగుల గుండెల్లో కోలుకోలేని దెబ్బ తీశాయి. ఏళ్ల కష్టం ఒక్క లీకేజీతో బూడిదలో పోసిన పన్నీరవుతుండటంతో అభ్యర్థుల్లో వ్యవస్థపై నమ్మకం సడలింది. ఆత్మవిశ్వాసం దెబ్బతిని తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు.

'జాబ్ క్యాలెండర్' - ఆశలకు, హద్దులకు మధ్య: సుమారు 2 లక్షల ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'జాబ్ క్యాలెండర్' ప్రకటించినప్పటికీ, ఆచరణలో మాత్రం వేగం కనిపించడం లేదు. నోటిఫికేషన్లు రావడం, పరీక్షలు జరగడం, ఆపై కోర్టు కేసులు, ఫలితాల విడుదల.. ఈ మధ్య కాలయాపన అభ్యర్థుల వయోపరిమితిని హరిస్తూ వారికి శాపంగా మారింది. ప్రభుత్వ ఉద్యోగాలు రాకపోయినా దేశంలోనే అత్యున్నత సాంకేతిక విద్యాసంస్థల్లో సీటు సాధిస్తే జీవితం స్థిరపడిపోతుందని భావించిన మెరిట్ విద్యార్థులకు సైతం ప్రస్తుత గ్లోబల్ మార్కెట్ గట్టి షాక్ ఇచ్చింది.

భారతదేశంలోని ప్రతిష్టాత్మక ఇంజనీరింగ్ కాలేజీలైన NITT మరియు IITలో క్యాంపస్ ప్లేస్మెంట్లు మరియు ప్రీ-ప్లేస్మెంట్ ఆఫర్స్ (PPO) ద్వారా ఉద్యోగాలు సాధించిన పలువురు విద్యార్థులకు అమెరికన్ టెక్నాలజీ దిగ్గజం 'ఒరాకిల్' (Oracle) కోలుకోలేని షాక్ ఇచ్చింది.

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 30,000 మంది ఉద్యోగులను ఒరాకిల్ లేఆఫ్స్ పేరుతో తొలగించిన నేపథ్యంలో, కొత్తగా ఎంపికైన ఫ్రెషర్స్ ఆఫర్లను సైతం ఆ సంస్థ రద్దు చేసింది. చాలా టాప్ కాలేజీల్లో "ఒక విద్యార్థికి ఒకే ఉద్యోగం" అనే కఠినమైన నిబంధన ఉంటుంది. దీని ప్రకారం, క్యాంపస్ ప్లేస్మెంట్లో ఒకసారి ఒక కంపెనీకి విద్యార్థి ఎంపికైతే.. అతను ఆమె ఇతర కంపెనీల ఇంటర్వ్యూలకు హాజరు కావడానికి కాలేజీ యాజమాన్యం అనుమతించదు. ఇప్పుడు ఒరాకిల్ చివరి నిమిషంలో ఆఫర్ రద్దు చేయడంతో, అటు కాలేజీ ప్లేస్మెంట్ సీజన్ ముగిసి, ఇటు చేతిలో ఉద్యోగం లేక విద్యార్థులు అయోమయంలో పడ్డారు. ఈ నిర్ణయం వల్ల NIT వరంగల్, IIT హైదరాబాద్, VNIT నాగ్పూర్, IIT రూర్కీ, మరియు IIT (BHU) వారణాసి వంటి ప్రముఖ విద్యాసంస్థల విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వ ఉద్యోగాలు దొరక్క, ఇటు క్యాంపస్ ప్లేస్మెంట్లు కూడా చేజారడంతో చాలామంది యువతీ యువకులు హైదరాబాద్లోని ఐటీ, ఫార్మా, మరియు ఇతర ప్రైవేట్ రంగాలలో చిన్న ఉద్యోగాలలో స్థిరపడుతున్నారు. కానీ ఇక్కడి కష్టాలు వర్ణనాతీతం.

ఐటీ కంపెనీల నుండి చిన్న తరహా పరిశ్రమల వరకు, పని గంటల పరిమితి లేకపోవడం నేడు పెద్ద సమస్యగా మారింది. 'వర్క్ ఫ్రమ్ హోమ్' లేదా 'హైబ్రిడ్' సంస్కృతి వచ్చినా..ఉదయం9 నుండిరాత్రి 9 వరకు, కొన్నిసార్లు అర్ధరాత్రి వరకు పని చేయించుకోవడం పరిపాటిగా మారింది. శ్రమకు తగ్గ వేతనం ఇవ్వకపోగా, కార్పొరేట్ టార్గెట్ల పేరిట తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారు.

గ్లోబల్ మార్కెట్ ఒడిదుడుకులు, ఆర్థిక మాంద్యం భయాల వల్ల హైదరాబాద్లోని ఐటీ కంపెనీలు ఎప్పుడు లేఆఫ్స్ ప్రకటిస్తాయో తెలియని అభద్రతాభావంలో ఉద్యోగులు బతుకుతున్నారు. ఒకే ఒక్క ఈమెయిల్తో సడన్గా ఉద్యోగులను తొలగించడం వల్ల, నెలవారీ ఈఎంఐలు కుటుంబ బాధ్యతలు ఉన్నవారి జీవితాలు ఒక్కసారిగా రోడ్డున పడుతున్నాయి.

హైదరాబాద్ వంటి నగరాల్లో ఐటీ వృద్ధి చెందుతున్న కొద్దీ రియల్ ఎస్టేట్ రెంట్లు, నిత్యావసరాలు, రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగాయి. ప్రైవేట్ రంగంలో వచ్చే ఐదంకెల జీతం కూడా నెలాఖరు వచ్చేసరికి చేతిలో చిల్లిగవ్వ మిగల్చడం లేదని మధ్యతరగతి ఉద్యోగులు వాపోతున్నారు. సమస్యలు గుట్టలుగా ఉన్నప్పటికీ, నిరుద్యోగ రక్కసిని అరికట్టేందుకు ప్రభుత్వం కొన్ని సానుకూల వ్యూహాత్మక చర్యలను కూడా చేపడుతోంది. ఇవి యువతలో కొత్త ఆశలను రేకెత్తిస్తున్నాయి:

**రాజీవ్ యువ వికాసం:** నిరుద్యోగ యువత కేవలం ఉద్యోగాల కోసమే ఆశగా ఎదురుచూడకుండా, వారే స్వయంగా పారిశ్రామికవేత్తలుగా మారేందుకు ఈ పథకం దోహదపడుతోంది. స్వయం ఉపాధి కల్పించుకునే యువతకు 3 లక్షల వరకు ఆర్థిక సహాయం, సబ్సిడీలు అందించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు వస్తోంది. స్కిల్ యూనివర్సిటీల స్థాపన కేవలం అకడమిక్ డిగ్రీలు మాత్రమే నేటి గ్లోబల్ మార్కెట్కు సరిపోవడం లేదు. పరిశ్రమలకు తక్షణమే అవసరమయ్యే నైపుణ్యాలను నేర్పించేందుకు ప్రభుత్వం 'స్కిల్ యూనివర్సిటీల'ను ఏర్పాటు చేస్తోంది. ఇది అకాడమియా–ఇండస్ట్రీ మధ్య ఉన్న గ్యాప్ను పూడ్చనుంది. నిరుద్యోగం అనేది కేవలం ఒక ఆర్థిక సమస్య మాత్రమే కాదు.. అది ఒక నిశ్శబ్ద సామాజిక సంక్షోభం. ఒక దేశ లేదా రాష్ట్ర భవిష్యత్తు అక్కడి యువత మానవ వనరులపై ఆధారపడి ఉంటుంది. ప్రభుత్వం కేవలం నోటిఫికేషన్లకే పరిమితం కాకుండా, లీకేజీలు లేని పారదర్శకమైన నియామక ప్రక్రియను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి. అదేవిధంగా, ప్రైవేట్ రంగంలో శ్రమ దోపిడీని నివారించేందుకు, అంతర్జాతీయ లేఆఫ్స్ సంక్షోభాల నుండి స్థానిక ఉద్యోగుల హక్కులను కాపాడేందుకు బలమైన చట్టపరమైన రక్షణ కల్పించాలి.

# రాజకీయ సన్యాసం తీసుకుంటా.. కేటీఆర్ సంచలన సవాల్..!!

హైద్రాబాద్, ప్రతినిధి:

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. త్వరలో గ్రేటర్ ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో.. ప్రధాన పార్టీలు కసరత్తు మొదలు పెట్టాయి. ప్రత్యర్థి పార్టీలను టార్గెట్ చేస్తున్నాయి. ప్రభుత్వం పైన బీఆర్ఎస్ నేతలు తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారు. అదే విధంగా వరుస సమావేశాలతో క్షేత్ర స్థాయిలో వ్యూహాలు అమలు చేస్తున్నారు. ఇదే సమయంలో ప్రభుత్వం పైన విమర్శలు చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఓపెన్ సవాల్ చేసారు. ఇప్పుడు ఈ సవాల్ రాజకీయంగా సంచలనంగా మారుతోంది. తమ హయాంలో ఏ ఒక్కరినీ ఇబ్బంది పెట్టలేదని కేటీఆర్ చెప్పుకొచ్చారు. పేదలు తెలియక ప్రభుత్వ భూముల్లో ఇళ్లు కట్టుకుంటే జీవో 58, 59 కింద పట్టాలు ఇచ్చామని చెప్పారు. రెండు న్నర లక్షల మంది పేదలకు పట్టాలు ఇచ్చిన మహానాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ రెండున్నరేళ్లలో హైదరాబాద్‌లో ఒక్క ఇంటినైనా కట్టారా అని ప్రశ్నించారు. హైదరాబాద్ నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కట్టినట్లు చూపిస్తే నేను శాశ్వతంగా రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాలు విసిరారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ శనివారం, ఆదివారం నాడు ఇండ్లు కూలగొట్టారని కేటీఆర్ మండిపడ్డారు. కూకట్‌పల్లిలో బుచ్చమ్మ ఇంటికి హైడ్రా అధికారులు నోటీసులు అంటించారని.. ఇల్లు పోతుందనే భయంతో ఆ మహిళ ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. హైదరాబాద్‌లో ఒక్క ఇల్లు కట్టలేదు.. కానీ కూలగొట్టిన ఇండ్లు వేలల్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటే ఇండ్లు కూలగొట్టే ప్రభుత్వమని ఎద్దేవా చేశారు.



**కేటీఆర్ వరుస సమావేశాలతో..** గుంపు మేస్త్రీ అంటే ఇళ్లను కట్టాలి కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఇళ్లను కూలగొడుతున్నాడని మండిపడ్డారు. దేశం మొత్తం కాంగ్రెస్ దరిద్రాన్ని వదిలించుకున్నారని.. తెలంగాణలో మాత్రం ఆ దరిద్రాన్ని తెచ్చుకున్నామని అన్నారు. దొంగ గ్యారంటీ కార్డులతో కొంప ముంచారని మండిపడ్డారు. కేసీఆర్ కల్యాణ లక్ష్మీకి రూ.లక్ష ఇస్తే.. కాంగ్రెస్ వాళ్లు అదనంగా తులం బంగారం ఇస్తామని అన్నారని గుర్తుచేశారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ఒక్క రూపాయి అయినా పెన్షన్ పెంచిందా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లయ్యిందని.. ఒక్కరికైనా రూ.2500 వచ్చాయా అని అడిగారు. కోడలుకు రూ.2500 ఇస్తామన్నాడని.. అత్తకు 4వేల పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చాడని తెలిపారు. ఇలా ప్రతి వర్గానికి శఠగోపం పెట్టారని విమర్శించారు. కేసీఆర్ ఒక్క రూపాయికే నల్లా కనెక్షన్ ఇచ్చి ఇంటింటికీ మంచినీటి గోస తీర్చారని కేటీఆర్ తెలిపారు. ఏడాదిన్నరలోనే కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చారని పేర్కొన్నారు. 2028లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# ఆర్థికబలం కోసం కీలక అడుగు వేసిన హైదరాబాద్ మెట్రో!



హైదరాబాద్ మెట్రో విషయంలో తెలంగాణా ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలను తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మెట్రోను టేకోవర్ చేసిన సర్కార్, మెట్రో రైలు సేవలను మరింత సమర్థవంతంగా నడపడానికి తాజాగా మరోమారు కీలక చర్య తీసుకుంది. రూ. 13,600 కోట్ల విలువైన రుణాలను రీఫైనాన్స్ చేసేందుకు హైదరాబాద్ మెట్రోరైల్ లిమిటెడ్ ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ తో ఒప్పందం కుదుర్చుకుంది. మెట్రో రీ ఫైనాన్స్ కు ఒప్పందం ఈ ఒప్పందం ద్వారా మెట్రో సంస్థ ఆర్థిక భారం తగ్గి, మెట్రో దీర్ఘకాలిక స్థిరత్వం సాధించనుంది. ఢిల్లీలో జరిగిన ఈ ఒప్పంద కార్యక్రమంలో చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ మనోజ్ కుమార్ దూబె, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు సమక్షంలో అధికారులు సంతకాలు చేశారు. 20 ఏళ్ల కాలపరిమితితో త్రైమాసిక వాయిదాలలో రుణాలను చెల్లించేలా ఈ రీఫైనాన్సింగ్ ఏర్పాటు చేయబడింది. మెట్రో కనెక్టివిటీని మరింత బలోపేతం చేస్తామన్న సీఎస్ ఈ ఒప్పందం సందర్భంగా సీఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ, హైదరాబాద్ మెట్రోలో 100 శాతం యాజమాన్య వాటా ప్రభుత్వానికి బదిలీ అయిన విషయాన్ని ప్రకటించారు. హైదరాబాద్ నగర రవాణా వ్యవస్థను ఆధునికీకరించడం మరియు మెరుగుపరచడం ప్రభుత్వం అగ్ర ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. హైదరాబాద్ దేశ ఆర్థిక వృద్ధికి కీలక ఇంజిన్‌గా ఉందని, మెట్రో కనెక్టివిటీని మరింత బలోపేతం చేయడం ద్వారా ట్రాఫిక్ రద్దీ తగ్గి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించవచ్చన్నారు. ఆర్థిక ఒత్తిడి నుండి ఊపిరి పీల్చుకోనున్న మెట్రో ఈ రీఫైనాన్సింగ్ ద్వారా మెట్రో సంస్థ ఆర్థిక ఒత్తిడి నుంచి ఊపిరి పీల్చుకుంటుంది. ప్రస్తుతం ఉన్న అధిక వడ్డీ రుణాలను తక్కువ వడ్డీ రేట్లతో భర్తీ చేయడం ద్వారా ఆర్థిక ఆదా సాధ్యమవుతుంది. ఇది మెట్రో సర్వీసుల విస్తరణ, నిర్వహణ మరియు కొత్త లైన్ల నిర్మాణానికి ఉపయోగపడుతుంది. ఈ ఒప్పందంలో భారత ప్రభుత్వం, ఎల్ అండ్ టి మరియు బృందాల సహకారాన్ని సీఎస్ ప్రశంసించారు. ప్రజా రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్న సీఎస్ హైదరాబాద్‌లో సమర్థవంతమైన, సుస్థిరమైన ప్రజా రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ చర్య వల్ల మెట్రో ప్రయాణికుల సంఖ్య పెరిగి, నగర ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఆర్థిక సహాయం ద్వారా మెట్రో సేవల నాణ్యత మరింత మెరుగుపడి, నగర ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరకనుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

# గ్రామ పంచాయతీలకు కేంద్రం తీపికబురు!




తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీలు, మండలాలు మరియు జిల్లా పరిషత్తుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం భారీ బహుమతి అందించింది. 16వ ఆర్థిక సంఘం 2026-31 ఐదేళ్ల కాలానికి రాష్ట్రానికి రూ.9,968 కోట్లు గ్రాంట్లుగా కేటాయించింది. గ్రామీణ జనాభా మరియు రాష్ట్ర వైశాల్యం ప్రాతిపదికన ఈ నిధులు కేటాయించబడ్డాయి.

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి వాడాలని కేంద్రం మార్గదర్శకాలు

ఈ నిధులు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి వాడాలని కేంద్రం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వ్యర్థాల నిర్వహణ, గ్రామీణ రహదారులు, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థలు వంటి ప్రాథమిక అవసరాలపైనే ఈ డబ్బు ఖర్చు చేయాలి. ఎలాంటి పరిస్థితుల్లోనూ ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లు లేదా ఇతర పరిపాలనా ఖర్చులకు ఈ నిధులను వినియోగించకూడదని కఠిన నిబంధన విధించింది.

నిధుల వినియోగంపై కఠిన షరతులు కేంద్రం ఈ నిధుల పారదర్శకత, సరైన వినియోగం కోసం బలమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసింది. ప్రతి స్థానిక సంస్థ తన ఖర్చు వివరాలను ఇ-గ్రామ్‌స్వరాజ్ పోర్టల్‌లో నమోదు చేయాలి. త్రైమాసిక మరియు వార్షిక నివేదికలు సమర్పించాలి. ఆడిట్ నివేదికలు తప్పనిసరిగా సమర్పించాలి. ఏవైనా అవకతవకలు లేదా దుర్వినియోగం జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఏటా రెండు విడతల్లో నిధుల విడుదల దేశవ్యాప్తంగా 16వ ఆర్థిక సంఘం మొత్తం రూ.4,35,236 కోట్లు గ్రామీణ స్థానిక సంస్థలకు కేటాయించింది. ఇందులో 80% గ్రామ పంచాయతీలకు, 10% మండల పరిషత్తులకు, 10% జిల్లా పరిషత్తులకు వెళ్తాయి. నిధులు ఏటా రెండు విడతల్లో జూన్, అక్టోబర్ నెలల్లో విడుదల చేయనున్నారు. మొత్తం నిధుల్లో 20% పనితీరు ఆధారంగా విడుదల అవుతాయి. తెలంగాణకు ఈ నిధులు గ్రామీణ జనాభాకు 90% మరియు వైశాల్యానికి 10% వెయిటేజ్ ఇచ్చి లెక్కించబడ్డాయి.

నిధుల బదిలీ ఇలా రాష్ట్రం గ్రామీణ జనాభాలో 1.92 శాతం, వైశాల్యంలో 0.37 శాతం వాటా కలిగి ఉంది. నిధులు ముందుగా రాష్ట్ర ప్రభుత్వ ఖాతాకు వచ్చి, 10 పనిదినాల్లోగా సంబంధిత గ్రామీణ సంస్థల ఖాతాలకు బదిలీ చేయాలి. ఎన్నికలు జరిగి, ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ఉన్న సంస్థలకు మాత్రమే ఈ నిధులు విడుదలవుతాయి. గ్రామ సభలు, మండల మరియు జిల్లా సమావేశాల్లో తీర్మానాలు చేసి, ఆ తీర్మానాలను పోర్టల్‌లో నమోదు చేయాలి.

తెలంగాణ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని వేగవంతం చేసేలా భారీ నిధుల కేటాయింపు ఈ భారీ నిధుల కేటాయింపు తెలంగాణ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని వేగవంతం చేస్తుందని, మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులను సమర్థవంతంగా వినియోగించి గ్రామాలను స్వయం సమృద్ధి గ్రామాలుగా

# చర్లపల్లి నుంచి మరో వీక్లీ ఎక్స్ ప్రెస్
# తెలుగు రాష్ట్రాల మీదుగా ఈశాన్యానికి..!







**హైద్రాబాద్ , ప్రతినిధి:**
తెలంగాణ నుంచి తెలుగు రాష్ట్రాల మీదుగా ప్రయాణిస్తూ ఈశాన్య భారతానికి చేరుకునే కొత్త వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలును దక్షిణ మధ్య రైల్వే అందుబాటులోకి వస్తుంది. ఇది ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల నుంచి ఈశాన్య భారతంలోని పర్యాటక ప్రాంతాలకు వెళ్లేందుకు ఎంతో ఉపయోగపడనుంది. ఈ వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలుకు సంబంధించిన షెడ్యూల్, స్టాప్ లు, బోగీలు, ఇతర వివరాలను అధికారులు తాజాగా విడుదల చేశారు.

చర్లపల్లి నుంచి ప్రతీ సోమవారం అగర్తలకు వెళ్లే వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలు నంబర్ 17031 జూలై 27న ప్రారంభం కాబోతోంది. అలాగే అగర్తల నుంచి తిరుగు ప్రయాణంలో ప్రతీ శుక్రవారం చర్లపల్లికి మరో వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలు నంబర్ 17032 జూలై 31న ప్రారంభం కానుంది. చర్లపల్లి నుంచి సాయంత్రం 4.20కు బయలుదేరే వీక్లీ ఎక్స్ ప్రెస్ గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, శ్రీకాకుళం రోడ్, పలాస మీదుగా ఒడిశాలోకి ప్రవేశిస్తుంది. అక్కడి నుంచి బెంగాల్ మీదుగా త్రిపుర రాజధాని అగర్తలకు గురువారం సాయంత్రం 4.55కు చేరుకుంటుంది. అంటే మూడు రోజుల ప్రయాణం ఉంటుంది. అలాగే అగర్తలలో శుక్రవారం ఉదయం 5.30కు బయలుదేరే వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలు ఆదివారం 8.40కి చర్లపల్లి చేరుకుంటుంది. ఈ రెండు రైళ్లలోనూ ఒక సెకండ్ ఏసీ, ఎనిమిది థర్డ్ ఏసీ, ఏడు థర్డ్ ఏసీ (ఎకానమీ), నాలుగు జనరల్ సెకండ్ క్లాస్ కోచ్ లు అందుబాటులో ఉంటాయి. ఈ రైలు తెలుగు రాష్ట్రాల్లో అతి తక్కువ హాల్ట్ లు కలిగి ఉంది. ముఖ్యంగా తెలంగాణలో చర్లపల్లి నుంచి బయలుదేరాక ఒక్క హాల్ట్ కూడా లేదు. ఏపీలో మాత్రం 9 హాల్ట్ లు ఇచ్చారు. దూరప్రాంత రైలు కావడంతో ఇలా పరిమిత స్టాప్ లు ఇచ్చినట్లు తెలుస్తోంది.

# తెలంగాణలో రేషన్ కార్డుల ఏరివేత.. వారికి రేషన్ కట్, జాబితాలో ప్రైవేట్ ఉద్యోగులు

హైద్రాబాద్, ప్రతినిధి

తెలంగాణలో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి తెల్ల రేషన్ కార్డులు పొందిన ప్రభుత్వ, భారీగా వేతనాలు పొందే సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల కార్డులను పౌరసరఫరాల శాఖ రద్దు చేస్తోంది. రూ. 6 లక్షల కంటే ఎక్కువ వార్షిక ఆదాయం ఉండి ఐటీ రిటర్న్స్ దాఖలు చేసేవారిని, పరిమితికి మించి భూమి ఉన్నవారిని అనర్హులుగా గుర్తిస్తున్నారు. అయితే బ్యాంకు రుణాల కోసం తప్పుడు ఆదాయం చూపిన నిజమైన అర్హులకు అన్యాయం జరగకుండా అధికారులు క్షేత్రస్థాయి విచారణ జరుపుతున్నారు. తెలంగాణలో నిరుపేదలకు అందాల్సిన తెల్ల రేషన్ కార్డులను దుర్వినియోగం చేస్తున్న అనర్హులపై పౌరసరఫరాల శాఖ ఉక్కుపాదం మోపుతోంది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తప్పుడు సమాచారంతో కార్డులు పొంది ఇన్నాళ్లూ దర్జాగా రేషన్ బియ్యాన్ని, ఇతర ప్రభుత్వ సదుపాయాలను అనుభవిస్తున్న వారి ఏరివేత ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఈ తనిఖీల్లో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగుచూశాయి. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న కొందరితో పాటు, నెలకు రూ. 50 వేల నుంచి రూ. 2 లక్షల వరకు భారీ వేతనాలు తీసుకునే సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల పేరిట కూడా తెల్ల రేషన్ కార్డులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

ఉమ్మడి కుటుంబం నుంచి విడిపోయి ప్రత్యేకంగా కొత్త కార్డులు మంజూరు చేయించుకున్న వారిలో ఈ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు అధికంగా ఉన్నారు. ఇన్నాళ్లూ వీరంతా తమ తల్లిదండ్రుల రేషన్‌కార్డుల్లో సభ్యులుగా కొనసాగడం వల్ల వీరి అసలు వివరాలు, ఆదాయం బహిర్గతం కాలేదు. ప్రస్తుతం డేటా విశ్లేషణ ద్వారా వీరి గుట్టు రట్టవడంతో అలాంటి వారి కార్డులను అధికారులు తొలగిస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన తాజా నిబంధనల ప్రకారం.. లబ్ధిదారుల వార్షిక ఆదాయం రూ. 6 లక్షల కంటే ఎక్కువగా ఉండి, ఆదాయ పన్ను చెల్లిస్తున్న



వారి కార్డులను తక్షణమే రద్దు చేస్తున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో 3.20 ఎకరాల కంటే ఎక్కువ తరి భూమి లేదా 7.20 ఎకరాల కంటే ఎక్కువ కుష్కి భూమి ఉన్న వారి రేషన్ కార్డులను కూడా ఏరివేస్తున్నారు. ప్రభుత్వ విచారణతో ఇన్నాళ్లూ లబ్ధి పొందిన అనర్హులైన కార్డుదారుల్లో ప్రస్తుతం తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. అనర్హుల ఏరివేత ప్రక్రియలో నిజమైన పేదలకు, అర్హులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటోంది. కేంద్ర ప్రభుత్వం పంపిన లబ్ధిదారుల ప్రాథమిక జాబితాలో సాంకేతిక పొరపాట్ల వల్ల కొందరు అర్హుల పేర్లు కూడా నమోదయ్యాయి. వార్షిక ఆదాయం రూ. 6 లక్షలుగా తప్పుగా చూపిస్తున్న వారి వివరాలను అధికారులు క్షేత్రస్థాయిలో పునఃపరిశీలిస్తున్నారు. మరికొందరు లబ్ధిదారులు బ్యాంకుల నుంచి వ్యాపార, వ్యక్తిగత రుణాలు పొందటం కోసం ఐటీ రిటర్న్స్‌లో లేని ఆదాయాన్ని ఉన్నట్లుగా చూపించినట్లు విచారణలో వెల్లడైంది. ఇలాంటి వారికి అధికారులు నేరుగా ఫోన్ చేసి వివరాలు సేకరిస్తున్నారు. లబ్ధిదారులు చెప్పిన సమాధానాలు, వారు సమర్పించిన పత్రాలపై విచారణ అధికారి సంతృప్తి చెందితే వారి కార్డులను యథావిధిగా కొనసాగిస్తున్నారు. అనుమానాస్పద కార్డుల విషయంలో అధికారులు నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారు చెప్పిన సమాచారం వాస్తవమా కాదా అనే అంశాన్ని అన్ని కోణాల్లో ఆరా తీస్తూ నివేదికలు సిద్ధం చేస్తున్నారు.

# ఈ టీచర్లకు ఫుల్ డిమాండ్.. ఒక్క క్లాస్ చెబితే రూ.23 లక్షలు.. భారీగా వెచ్చిస్తోన్న కంపెనీలు!

ఒక్క క్లాస్ చేబితే చాలు రూ. 23 లక్షల జీతం పొందొచ్చు. అవునండీ ఇది నిజమేనటా. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం పెరుగుతున్న క్రమంలో ఏఐ గురువులకు సైతం డిమాండ్ భారీగా పెరుగుతోంది. కీలక రంగాల్లో ఏఐపై పాఠాలు చెబితే ఒక్క రోజులో ఒక్క క్లాస్ కు 25 వేల డాలర్ల వరకు వెచ్చిస్తున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. మరి అందుకు సంబంధించిన వివరాలు ఇప్పుడే మనం తెలుసుకుందాం.




ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా టెక్నాలజీ రంగాన్ని కుదిపేస్తున్న అంశం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ . పెద్ద పెద్ద టెక్ కంపెనీల నుంచి చిన్న కంపెనీల వరకు అన్ని రంగాలు వేగంగా ఏఐని అందిపుచ్చుకుంటున్నాయి. కృత్రిమ మేధలో బేసిక్ టాస్కులకే పరిమితం కాకుండా విస్తృత స్థాయిలో ఏఐని వినియోగించుకునేందుకు కంపెనీలు భారీగా ఖర్చు చేస్తున్నాయి. ఈ కొత్త టెక్నాలజీని ఉపయోగించే విషయంలో తొలుత సంకోచించిన బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సంస్థలు ఇప్పుడు ఏఐ నిపుణుల వైపు చూస్తున్నాయి. ఏఐని విస్తృత స్థాయిలో అందిపుచ్చుకోకపోతే తాము మార్కెట్ పోటీలో వెనకబడిపోతామని భావిస్తున్నాయి. దీంతో ఏఐ సాధనాలు వాడేలా తమ ఉద్యోగులను సిద్ధం చేసే ఫైనాన్స్ ట్రైనింగ్ కంపెనీల వైపు చూస్తున్నాయి. అలా ట్రైనింగ్ ఇస్తోన్న ఓ సంస్థ ఇప్పుడు ప్రాచుర్యం పొందింది. అదే అమెరికాకు చెందిన వాల్ స్ట్రీట్ ప్రాంప్ట్ .

2025లో ఈ వాల్ స్ట్రీట్ ప్రాంప్ట్‌ను ఫెలిపే సినిస్టెర్రా, డేవ్ వాంగ్ స్థాపించారు. ఆ ఇద్దరు గతంలో సాఫ్ట్ బ్యాంకులో పని చేశారు. ఏఐ ప్లానింగ్‌లో అమెరికా బ్యాంకర్లు ఎక్కడ వెనకబడ్డారో చెప్తూ భారీగా ఆర్జిస్తున్నారు. ఒక్క కాస్ చెబితేనే 25 వేల డాలర్లు అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.23,85,322 వరకు వసూలు చేస్తున్నారని గ్లోబల్ మీడియాల్లో కథనాలు వచ్చాయి. ప్రముఖ ఫైనాన్షియల్ కంపెనీలైన సిటీ గ్రూప్, బ్యాంక్ ఆఫ్ అమెరికా వంటివి వాల్ స్ట్రీట్ ప్రాంప్ట్ కంపెనీ కస్టమర్ల జాబితాలో ఉన్నాయట. ఓపెన్ ఏఐ చాట్ జీపీటీ, ఆంత్రోపిక్ క్లాడ్, గూగుల్ జెమినై టూల్స్ తో తమ రోజు వారీ ఫైనాన్షియల్ టాస్కులను సులభంగా పూర్తి చేయడంలో బ్యాంకుల వంటి ఆర్థిక సంస్థల సిబ్బందికి శిక్షణ ఇస్తున్నారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉద్యోగులకు ప్రత్యామ్నాయంగా చూస్తున్నా భవిష్యత్తులో ఇదే అవసరంగా మారడాన్నన చూస్తామని ఈ ఏఐ టీచర్లు చెబుతున్నారు. మరోవైపు చాలా మంది బ్యాంకర్లకు ఏఐ టూల్స్ను సమర్థవంతంగా ఉపయోగించడంలో తగిన నైపుణ్యాలు లేవు. దాంతో పాత మోడళ్లనే ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఈ గ్యాప్‌ను పూరించేందుకు భారీ సంఖ్యలో ఏఐ నిపుణుల అవసరం ఉందని టెక్ రంగం వర్గాలు చెబుతున్నాయి. అలాగే ఏఐతో లేఆఫ్స్ ఐటీ రంగానికే పరిమితం కావడం లేదు, స్టాండర్డ్ చార్టర్డ్, సిటీ గ్రూప్, వెల్స్ ఫార్గో అండ్ కో, బ్యాంక్ ఆఫ్ అమెరికా వంటి సంస్థలూ సంప్రదాయ ఉ ద్యోగాలను తొలగించే ప్రణాళికలు చేస్తున్నట్లు ప్రకటించాయి. రికార్డ్ స్థాయి ఆదాయాలను ఆర్జిస్తున్నా కూడా అవన్నీ కలిసి ఇప్పటి వరకు 5000 వేల ఉద్యోగులను తొలగించాయి. ఇక ఏఐ విస్తృత వినియోగంలో ఆసియా ముందువరుసలో ఉంది. ఐఎంఎఫ్ విడుదల చేసిన ఏఐ ప్రిపేర్డ్‌నెస్ సూచీలో 174 దేశాల్లో సింగపూర్ తొలిస్థానంలో ఉంది.

# కృష్ణానదిపై తెలంగాణ, కర్ణాటక సరిహద్దుల్లో కొత్త బ్యారేజ్.. ఆ ప్రాంతాలకు జలకళ!



తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మధ్య నదీజలాల విషయంలో కీలక చర్చలు జరుగుతున్నాయి. రాష్ట్రాల మధ్య సరిహద్దు ప్రాంతంలో కృష్ణా నదిపై ఒక కొత్త బ్యారేజీ నిర్మాణం కోసం ముఖ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్టు ద్వారా సాగు, తాగునీటి అవసరాలు తీరడంతో పాటు రవాణా వ్యవస్థ కూడా మెరుగుపడనుంది. ఈ అభివృద్ధి రెండు రాష్ట్రాల మధ్య స్నేహపూర్వక సహకారానికి ఉదాహరణగా నిలవనుంది. కృష్ణా నదిపై కొత్త బ్యారేజ్ తెలంగాణా రాష్ట్రంలోని నారాయణపేట జిల్లాలోని కొల్హార్ గ్రామం మరియు కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు జిల్లాలోని కోర్తుండా గ్రామం మధ్య కృష్ణా నదిపై ఈ బ్యారేజీని నిర్మించాలని ప్రతిపాదించారు. సుమారు 2 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉండే ఈ బ్యారేజీపై ఒక వంతెన కూడా నిర్మించనున్నారు. దీని మొత్తం వ్యయం సుమారు రూ.500 కోట్లుగా అంచనా వేయబడింది. ఈ ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు జూరాల జలాశయానికి కింద భాగంలో ఈ ప్రాజెక్టు ఏర్పాటు చేయడం ద్వారా మక్తల్ నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు సాగునీరు, తాగునీరు అందుతుంది. ముఖ్యంగా కృష్ణా మండల ప్రాంతంలో నీటి కొరత ఉన్న గ్రామాలు ఈ ప్రాజెక్టు ద్వారా ప్రయోజనం పొందతాయి. అంతేకాకుండా, శక్తినగర్ ప్రాంతంలో ఉన్న పాత వంతెనపై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గి, రెండు రాష్ట్రాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది. ఇది వాణిజ్యం, పర్యాటకం మరియు సామాజిక అభివృద్ధికి దోహదపడుతుంది. భీమా నదిపై మరో చిన్న బ్యారేజీ ప్రతిపాదన చేసిన తెలంగాణా మంత్రి దీనికోసం తాజాగా జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో కర్ణాటక ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకురాగా, తెలంగాణ సానుకూలంగా స్పందించింది. తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి భీమా నదిపై మరో చిన్న బ్యారేజీ నిర్మాణాన్ని కూడా ప్రతిపాదించారు. నారాయణపేట జిల్లా తంగడిగి మరియు కర్ణాటకలోని సుగూరు మధ్య 0.25 టీఎంసీల సామర్థ్యంతో ఈ బ్యారేజీని నిర్మించాలని సూచించారు. ఈ చిన్న ప్రాజెక్టు సరిహద్దు గ్రామాల రైతులకు అదనపు ప్రయోజనం చేకూరుస్తుంది. సంయుక్త కమిటీ ఏర్పాటు.. ప్రాజెక్టల సాధ్యాసాధ్యాలపై సమగ్ర నివేదిక రెండు రాష్ట్రాల ఇంజినీర్లతో కూడిన ఒక సంయుక్త కమిటీని ఏర్పాటు చేసి, ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలను వివరంగా అధ్యయనం చేయనున్నారు. హైడ్రాలజీ, ముంపు ప్రాంతాలు, పర్యావరణ ప్రభావం, సాంకేతిక అంశాలు వంటివి పరిశీలించి సమగ్ర నివేదిక సమర్పించనున్నారు. ఆ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు. ఈ ప్రాజెక్టులు అనుకున్నట్టు రాష్ట్రాలు సంయుక్తంగా చేయగలిగితే, తెలంగాణ-కర్ణాటక సంబంధాల్లో కొత్త అధ్యాయం మొదలవుతుంది.

# గ్రామాలలో ఈవీ విప్లవం

## తెలంగాణా సర్కార్ కీలక నిర్ణయం!




ఇప్పటి వరకు నగరాలకే పరిమితమైన ఈవీ విప్లవం ఇప్పుడు తెలంగాణ గ్రామాలను కూడా తాకుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఖర్చు తక్కువ రవాణా సౌకర్యాల పట్ల ప్రజల్లో ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. ప్రాథమిక వ్యవసాయ క్రెడిట్ సొసైటీలు ద్వారా ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**8 జిల్లాల్లో 35 చోట్ల ఛార్జింగ్ స్టేషన్లు**

మొదటి దశలో రాష్ట్రంలోని 8 జిల్లాల్లో 35 చోట్ల ఛార్జింగ్ స్టేషన్లు నెలకొల్పనున్నారు. వీటిని వచ్చే నెలలో ప్రారంభించే అవకాశం ఉంది. ప్రతి స్టేషన్ నిర్మాణానికి సుమారు 20 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. కేంద్ర ప్రభుత్వం పథకం కింద 13 లక్షల రూపాయల సబ్సిడీ అందిస్తుంది. మిగిలిన 7 లక్షల రూపాయలు తమ సొంత నిధులతో భరించాలి. ఛార్జింగ్ సౌకర్యాల కొరత వల్ల యజమానులు ఇబ్బంది ఈ మోడల్ ద్వారా సహకార సంఘాలకు కొత్త ఆదాయ వనరు ఏర్పడనుంది. గత రెండేళ్లలో గ్రామీణ తెలంగాణలో 12,041 ఎలక్ట్రిక్ వాహనాలు అమ్ముడయ్యాయని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అయితే ఛార్జింగ్ సౌకర్యాల కొరత వల్ల యజమానులు ఇబ్బంది పడుతున్నారు. ఇంటి నుంచి దూరంగా వెళ్తే ఛార్జ్ అయిపోతే తిరిగి రావడం కష్టంగా మారుతోంది. డిమాండ్ ఎక్కువగా ఉన్న 35 స్థలాల ఎంపిక ఈ సమస్యను పరిష్కరించేందుకు PACSల వద్ద ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా రైతులు, గ్రామీణులకు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది.తెలంగాణ స్టేట్ రిన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఈ ప్రాజెక్టుకు సాంకేతిక సహాయం అందిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా సర్వే నిర్వహించి డిమాండ్ ఎక్కువగా ఉన్న 35 స్థలాలను ఎంపిక చేశారు. ప్రస్తుతం ఒక్క కిలోవాట్ గంటకు సుమారు రూ.18 చార్జీతో ఛార్జింగ్ అందించనున్నారు. మరిన్ని ఛార్జింగ్ పాయింట్స్ ఏర్పాటు చేసే ప్రణాళిక డిమాండ్ పెరిగే స్థాయిలో మరిన్ని ఛార్జింగ్ పాయింట్స్ ఏర్పాటు చేసే ప్రణాళిక కూడా ఉంది. ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది. దీంతో ఈవీ వినియోగదారులకు సౌకర్యం కలుగుతుంది. PACST 3-4 సంవత్సరాల్లో తమ పెట్టుబడిని తిరిగి పొంది, అదనపు ఆదాయం పొందవచ్చు. ప్రస్తుతం రాష్ట్రంలో 908 PACSలు క్రియాశీలంగా పనిచేస్తున్నాయి. దశలవారీగా ఈ సంఖ్యను పెంచి ఎక్కువ సంఘాల వద్ద స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# ఐదవ శక్తి పీఠం అలంపూర్ జోగులాంబ దేవాలయం

అలంపూర్

దక్షిణ కాశీగా బహుళ ప్రాశస్త్యం పొందిన అలంపూర్‌లో ఉత్తర వాహి అయిన తుంగభద్రా నది తీరంనందున గల ఈ క్షేత్రాన్ని దక్షిణ కాశీగా పిలువబడు తున్నది. శాసనాలలో అలంపుర, హతంపురం, అలంపురములుయు, హేమలాపురముయు దీకి పేర్లు ఉన్నాయి. ప్రస్తుతం ఈ పట్టణం అలంపూర్‌గా పిలువబడుతున్నది. ఉర్దూ రికార్డులలో ఉన్న దర్గాలో సమాధియైన షా అలీ పహిల్వాన్ పేరును స్మరించుకోనుటకు అల్పూదు, అలంపూరు ఆధారాలు లేవు. అలంపూర్‌ను శిలాయుగం, చారిత్రక యుగం, బాధామి చాళుక్యయుగం, రాష్ట్ర కూటయుగం, కళ్యాణీ చాళుక్యయుగం, కాకతీయ యుగం, షా అలీపహీల్వాన్, విజయనగర యుగం ఇలా అనేక యుగాలకు చెందిన వారు అలంపూర్‌ను పాలించారు. కాశీ క్షేత్రాకి ఈ క్షేత్రాకి దగ్గరి పోలికలున్నాయి. కాశీలో గంగానది, విశ్వేశ్వరుడు, విశాలాక్షి, 64 ఘట్టాలున్నాయి. సమీపాన త్రివేణి సంగమం ఉంది. అలంపూర్‌లోను ఉత్తరవాహిగా పిలువబడే తుంగభద్రనది తీరంలో ఉంది. బ్రహ్మేశ్వరుడు, జోగుళాంబ, పావనాశి, మణికర్ణిక లాంటి ఘట్టాలున్నాయి. సమీపంలోనే కృష్ణా, తుంగభద్ర సంగమముంది. దక్షిణ కాశి అనడాకి ఇవన్నీ నిదర్శనాలు. నవ బ్రహ్మలలో బాలబ్ర హ్మేశ్వరుడు ప్రధానుడు. ఈ దేవాలయం చుట్టు బహి:ప్రదక్షిణా పథమును, ప్రాకారమును, ముఖ మంటపమును చాళుక్య విజయాది త్యుడు క్రీ.శ 702లో కట్టించినట్లు చరిత్రాధా రాలున్నాయి. ఆప్రాకారద్వారమే ప్రస్తుతం ఉన్న ప్రవేశ ముఖద్వారం, ప్రాకాలములు కట్టిన శిల్పి ఈ శాసనాచార్యుడు. ఈ ఆలయాకి రెండు వైపులా బ్రహ్మ, అర్ధనారిశ్వర మూర్తుల విగ్రహాలున్నాయి. గోడ గూళ్లలో అష్టదిక్పాలకుల శిల్పాలు తప్ప ఎట్టి శిల్పము కానరావు. ఈ దేవతను జోగుళాంబ అమ్మవారు మహంకాళీ, మహాలక్ష్మి, మహాసరస్వతీ స్వరూపంగా పిలువబతున్నది. నిత్యానాథసిద్ధుడు రచించిన 'రసరత్నాకరము' అనే గ్రంథంలో ఈ దేవతను యోగాంబ అు పేర్కొన్నారు. తాంద్రుడైన మహాబైరబుడు యోగీశ్వరీ అు జోగుళాంబను పిలిచారు. అమ్మవారికి విశృంఖలా అు మరొక పేరున్నట్లు లలితా సహస్రనామ భాష్యములో పేర్కోనబడినది. జోగుళా శబ్దం యోగ శబ్దం కావచ్చును. భారతదేశంలో ఉన్న దేవీ అష్టాదశ శక్తి పీఠాలలో జోగుళాంబ శక్తిపీఠం ఒకటి. రాష్ట్రంలో ఉన్న 4 శక్తి పీఠాలలో 5వ శక్తి పీఠంగా విరాజిల్లుతున్నది. అలంపూర్‌కు సమీపంలో పవిత్ర జీవనదులైన కృష్ణా, తుంగభద్ర నదుల సంగమమే కూడవెల్లి సంగమేశ్వకరం, కూడవెల్లి సంగమేశ్వరం దగ్గర తుంగభద్రనది ఉత్తర వాహిగా ప్రవహించి కృష్ణా నదిలో కలుస్తోంది. అందుకే ఆ ప్రాంతాన్ని కూడ వెల్లి సంగమేశ్వరంగా పిలువబడుతున్నది. ఈశ్వరుడు సంగమేశ్వరుడిగా ఆలయాలకు శ్రీశైల జలాశయంతో ముంపునకు గురికావడం వల్ల ఆ దేవాలయాల సముదాయాన్ని అలంపూర్‌కు తరలించారు.





# వన్నె తరగని గద్వాల జరీ చీర

గద్వాల

రాతియుగ చరమాంకంలో నాగరికత బీజం నాటిన తొలి దశలోనే మన భారత దేశంలో చెట్లనారనుంచి దారం తీసి వస్త్ర ఉత్పత్తి చేసిన ఘనచరిత్ర మనది. కాల క్రమేణ నాణ్యత పెరిగి సమాజంలో అనేక వర్గాలకు చేనేత కుటీర పరిశ్రమ గా విలసిల్లుతూ 17వ శతాబ్దం లోనే ఎంతో విలువ గల భారతీయ వస్త్రాలను విదేశాలకు ఎగుమతి చేసినట్లు చరిత్ర చెబుతున్నది. గ్రామీణ ప్రాంతంలో కుల మత భేదం లేకుండా ప్రధాన ఉపాధి కల్పనా పరిశ్రమగా విలసిల్లి చేనేత మనుగడకు ఆంగ్లేయులు దెబ్బతీశారు. డాకా మజిలీలు, పట్టుచీరలు, రాజ్‌మహల్, కంగోరా, అగ్గిపెట్టెలో ఇమిడే చీర తదితర అత్యుత్తమ నాణ్యత గల రకాలను ఉత్పత్తి చేసిన కళాకారుల చేతి వేళ్ళు నరికి ఎగుమతి ఆంక్షలు విధించి ఆంగ్లేయ పాలకులు విఘాతం కలిగించారు. అయినప్పటికి స్వాతంత్ర్య పోరాట సమయంలో జాతిపిత మహాత్మాగాంధీజి కృషి ఫలితంగా ఉప్పెనలా వస్త్రాల ఉత్పత్తితో పాటు వినియోగం పెరిగి విదేశీ వస్త్రాల బహిష్కరణ జరిగింది. స్వాతంత్ర్యానంతరం ఆంగ్లేయ దమననీతి కొనసాగడం వల్ల చేనేత పరిశ్రమకు ఊతం లభించలేదు. అయినప్పటికి వారసత్వ పరం పరంగా నేటికి గద్వాల సంస్థాన పరిధిలో అతినాణ్యత గల జరీ చీరలు నేసే కళాకారులు ఇంకనూ మిగిలివున్నారు. గద్వాల చీరలకు సుమారు 3 వందల సంవత్సరాలకు పైగా చరిత్ర వుంది. అలనాటి జరీ చీరల ఉత్పత్తి గద్వాల సంస్థానధీశుల కళాపోషణతో ముడిపడి వుంది. ఈ చీరలో కళాత్మక వైవిధ్యానికి మహాసముద్రంలో చేపల సంఖ్య కూడా సరితూగలేని ప్రతీతి. నేడు దేశంలో ప్రతి వస్త్రాలయంలో గద్వాల జరీ చీరలు విస్తారంగా లభ్యమవుతున్నాయి. గద్వాల చీరల నైపుణ్యానికి దేశ విదేశాలలో మంచి గుర్తింపువుంది. ఇంతటి ఆకర్షణ వెనుక కొన్ని వందల సంవత్సరాలుగా దాగి వున్న కఠోరశ్రమదాగి వుంది. దేశంలో వ్యవసాయం తరువాత స్వయం ఉపాధి కల్పనా పరిశ్రమగా అలరారుతూ భారతీయ సంస్కృతికి ప్రతీకలా నిలిచినా చేనేత పరిశ్రమ నేడు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. నేత కార్మికుడికి సరైన మలేక, నేత మ తప్ప మరో మ రాక, ఆర్థాకలి తో దారిద్ర్యం కోరల్లో చిక్కుకున్న దైనస్థితి రాష్ట్ర వ్యాప్తంగా నెలకొంది. పాలమూరు జిల్లాలో 4 దశాబ్దాల క్రితం దాదాపు 25 వేల కుటుంబాలు చేనేత పరిశ్రమ పై ఆధారపడి ఉపాధి పొందుతూ జిల్లా వాసుల అవసరాలు తీర్చేవారు. అయితే చేనేత అభివృద్ధి ముసుగులో చేనేత మిల్లులు రంగప్రవేశం చేసి చిత్త శుద్ధి లే ప్రభుత్వ చట్టాలు, కార్మిక చట్టాలు, అధికారుల నిర్యక్ష్యదోరణి నేపధ్యంలో చేనేత పై ప్రభుత్వం కొన్ని వందల కోట్ల రుపాయలకు పెరిగినా నేత కార్మికుల జీవన ప్రమాణం పెంచక పోగా మరింత సంఖ్య నేడు 25 వందలకు పడి పోగా చరిత్ర పుట్టల్లో కలిసిపోయే ప్రమాదముంది. చేనేత పరిశ్రమ ప్రభుత్వ అధీనంలోకి వెళ్ళిన తొలిదశలో గద్వాల అలంపూర్ ప్రాంతాలలో కొన్ని చేనేత సంఘాలు ఏర్పడి చేనేత కార్మికులపై అధికారం, అజమాయిషీకి నాంది పలికింది. అయితే అనతి కాలంలోనే గద్వాలలో పలు సంఘాలు కాలగర్భంలో కలిసిపోగా ఇటీవల కాలంలో వెలిసిన మరికొన్ని సంఘాలకు ప్రభుత్వ సహకారం లేక మూతపడేందుకు సిద్ధంగా వున్నట్లు వందతులు వినిపిస్తున్నాయి. అయితే ఇప్పటికీ వస్త్ర ఉత్పత్తి కొనసాగిస్తున్న కొన్ని లక్షలాది రూపాయల విలువైన స్వంత ఆస్తులు కలిగిన కొన్ని హేండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటిలు ప్రభుత్వ విధానాల వల్ల తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. నూలుపై కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీ నేతాకారుడు ఉత్పత్తి చేస్తున్న వస్త్రాలపై సబ్సిడీ ఇవ్వగలిగితే నేత కార్మికుకి ప్రోత్సాహాకరంగా వుంటుంది. ఇక పోతే సంఘాల్ను తమ ఉత్పత్తులను అధికశాతం ఆప్కోకు అందజేయడంవల్ల ప్రభుత్వ రాయితీ సౌకర్యం వారికి అందు ద్రాక్షపండులాగే మిగిలిపోయింది. ఆప్కో కొనుగోలు చేసిన వస్త్రాలకు కొన్ని నెలలుగా ఆ సంస్థ బకాయా పడటంతో కొన్ని సంఘాలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. ఏది ఏమైనా గద్వాల చీరల వల్ల ఎందరు లాభపడినా ఎందరి ఆకర్షించినా చేనేత కార్మికులు తమ నైపుణ్యం మేరకు పారితోషకాన్ని పొందడం లేదన్నది నగ్నసత్యం.



# సరళాసాగర్ ప్రాజెక్టు

**వనపర్తి**

కొత్తకోట మండలంలో గల సరళాసాగర్ ప్రాజెక్టు ప్రపంచలోనే రెండవది. ఆసియా ఖండంలోనే మొదటిది గల ఒకే ఒకటి ఆటోమేటిక్ సైఫన్ సిస్టమ్ గల సరళాసాగర్ ప్రాజెక్టుకు ఒక ప్రత్యేకత ఉన్నది. కొత్తకోట మండలంలో శంకరమ్మ పేట గ్రామం దగ్గర ప్రాజెక్టు నిర్మించారు. మండల



కేంద్రానికి దాదాపు 8 కి.మీల దూరంలో వుంది. మహబుబ్‌నగర్ జిల్లా కేంద్రానికి 58 కీ.మీ.ల దూరంలో 7వ జాతీయ రహదారికి దాదాపు 8 కి.మీలో సరళాసాగర్ ప్రాజెక్టు నిర్మాణం చేశారు.

**సరళాసాగర్ ప్రాజెక్టు వివరాల్లోకి వెళ్లితే**

మొదట షాగాపూర్ వాగు ఉండేది. దానిపై సరళాసాగర్ ప్రాజెక్టు నిర్మించారు. ఆనాటి నైజం సర్కార్‌లో ఉన్న వనపర్తి సంస్థానధీశులు రాజా రామేశ్వర రావు చొరవతో ఈ ప్రాంతంలో చిన్న వాగు ఉండేది. అక్కడ నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఆయా గ్రామాలు నిల్వ ఉన్న నీటిలో ముగిపోకుండా అధికంగా ఉన్న నీటి ప్రవాహం వరదల వల్ల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్ల కూడదు ఆలోచించారు. ఈ ప్రాజెక్టు పై రాజా రామేశ్వర రావు పి.యస్. రామకృష్ణ రాజు అనే ఇంజనీరు తో చర్చించారు. దీనికి పరిష్కారం చూపము వారి కోరారు. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యాకి మించి వచ్చే అదనపు నీటితో గ్రామాలు ముగిపోకుండా ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం కలగకుండా ఉండాలంటే అదనంగా వచ్చే నీటి ఆటోమేటిక్ సైఫన్ సిస్టమ్ ద్వారా బయటకు పంపవచ్చు సూచనలు ఇచ్చారు. అయితే ఈ టెక్నాలజికీ సంబంధించిన కోర్సులు కాలిఫోర్నియా పంపించి ఈ కోర్సు టెక్నాలజి చదివించి సరళాసాగర్ ప్రాజెక్టు నిర్మాణాకి రూపకల్పన తేవాలనే ఉద్దేశంతో ఈ డిజన్ నిర్మాణంలో నీటి నిల్వ సామర్థ్యం కన్నా అదనంగా వచ్చే నీరు ఆటోమేటిక్ సైఫన్ సిస్టమ్ ద్వారా నీరు బయటకు వెలుతుంది అు రాజా రామేశ్వరరావు తన తల్లి గారైన సరళాదేవి పేరుతో ప్రాజెక్టు నిర్మాణాకి 1947లో జూలై10వ తేదిన శంఖుస్థాపన చేశారు. స్వాతంత్ర్యం లభించిన అనంతరం జరిగిన మార్పుల తర్వాత 1947 సెప్టెంబర్ 15న హైదరాబాద్ మిల్ట్రీ గవర్నర్ మేజర్ జనరల్ జె.యన్.చౌదరి. శంఖుస్థాపన గావించారు. దాదాపుగా 12 సం॥రాల పాటు నిర్మాణపు పనులు కొనసాగాయి. ఆ తరువాత 1959 మే 1వ తేదిన సరళాసాగర్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయింది. సరళాసాగర్ ప్రాజెక్టు అ్ని హంగులు పూర్తి చేసుకొన్న తరువాత 26 జూలై 1959వ తేదిన అప్పటి రాష్ట్ర పి.డబ్ల్యు.డి. మంత్రి జె.వి. నర్సింగ రావు ప్రాజెక్టు ద్వారా నీటి వదులుతు సరళాసాగర్ ప్రాజెక్టును ప్రారంభించారు. ప్రాజెక్టు నిర్మాణాకి దాదాపుగా అప్పుడు 35 లక్షల ఖర్చు చేశారు.

**సరళాసాగర్ ప్రాజెక్టు**

సరళాసాగర్ ప్రాజెక్టు లో 17 హుడ్‌సైఫన్‌లను నిర్మించారు. 4 ప్రేమింగ్ సైఫన్‌ల ఏర్పాటు చేశారు. ఒక్కొక్క ప్రేమింగ్ సైపన్ ద్వారా సెకన్‌కు 2వేల క్యూసెక్కుల నీరు బయటకు వెళుతుంది. 17 హుడ్ సైఫన్‌ల ద్వారా 58,480

క్యూసెక్కుల నీరు సెకన్‌కు బయటకు వెళుతుంది, యం.యస్.వేర్ ద్వారా 2354 క్యూసెక్కుల నీరు సెకన్‌కు బయటకు వెళుతుంది. ప్రాజెక్టు నీటి లెవల్ దగ్గర ఏర్పాటు చేసిన గాలి పైపుల ద్వారా ఆటోమేటిక్‌గా సైఫన్‌ల ద్వారా నీరు దూసుకెళుతు ప చేస్తాయి. సైపన్ పొడవు 391 ఫీట్లు నిర్మించారు. మట్టికట్ట 3537 ఫీట్లు రాతి కట్టడం 520 ఫీట్లు ఏర్పాటు చేశారు. సరళాసాగర్ ప్రాజెక్టు నుంచి 10 గ్రామాలకు సాగునీరు అందించడాకి ప్రాజెక్టు డిజైన్ చేశారు. ఎడమ కాల్వ క్రింద 3796 ఎకరాల సాగునీరు అందిస్తుంది.వీటి 17 కి.మీల పొడవు నిర్మించారు. 82 క్యూసెక్కుల నీరు వెళువడుతుంది. దీ ద్వారా కుడి కాల్వ క్రింద 2 గ్రామాలకు సాగు నీరు అందిస్తారు. కాలువ పోడవు 8 కి.మీ ఉంటుంది. సుమారు 388 ఎకరాలకు సాగునీరు అందిస్తుంది. 6.89 క్యూసెక్కుల నీరు బయటకు వెళుతుంది.

**సరళాసాగర్ ప్రాజెక్టు నీరు వస్తున్నప్పుడు సందర్శకులను ఆకర్షిస్తుంది.**


సరళాసాగర్ ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నీరు వచ్చినపుడు ఆటోమేటిక్ సైఫిన్‌లు పచేస్తాయి. సైఫన్‌లు నీటి బయటకు పంపే సమయం చాలా చుడచక్కు దృశ్యం. సైఫన్‌ల ముందు నీటిపై ఎగురుతున్నా వైనం చూస్తె సందర్శకులను కనువిందు చేస్తుంది. సైఫన్ పచేసే సమయంలో చాలా మంది ప్రజలు వచ్చి తిలకిస్తారు. ఈ ప్రాజెక్టు భారతదేశంలో ఎక్కడ లే ఈ సిస్టమ్ చూడడాకి జనం తండోపతండాలుగా వస్తారు. ప్రస్తుత పరిస్థితులలో కరువు కారణంగా నీరు లేక పోవడం వల్ల ప్రజలు అటువైపు వెళ్ళడం లేదు. శాశ్వత నీటి వసతి కల్పిస్తే ఒక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుంది. సరళాసాగర్‌కు సమీపంలో గ్రామంలో గెస్ట్‌హౌస్ నిర్మించారు. అ్ని హంగులతో ఇది వుంది. గతంలో ఇక్కడ చేపల పెంపకంకు సంబందించి హౌసులు కూడ నిర్మించారు. కా అవి ఇప్పుడు పూర్తి గా ద్వంసం అయ్యాయి. సరళాసాగర్ ప్రాజెక్టుకు నీటి సౌకర్యం కల్పిసై పూర్వ వైభవం సంతరించుకుంటుంది. వర్షాలపై ఆదారపడి వుండాల్సిన అవసరం లేదు, కానీ ఆసియా ఖండంలోనే ఒకే ఒకటి గల సరళాసాగర్ ప్రాజెక్టు

**పూర్వవైభవం తీసుకురావలు ప్రజలు**

కోరుతున్నారు. మానవ ప్రమేయం లేకుండా ఆటోమేటిక్ సైఫన్‌ల ద్వారా ఎగజిమ్ముతు బయటకు నీరు వెళ్ళడం ప్రజలను ఆశ్చర్యాకి గురిచేస్తు వారికి సంతోష్ను ఇస్తుంది. కాబట్టి సరళాసాగర్ ప్రాజెక్టుకు శాశ్వత జలాలు తరలించి ఆయకట్టు ప్రాంతాకి నీరు అందించే ప్రతిపాదనలు గత సంవత్సరం నుంచి ఊపందుకున్నాయి. మొదట ముచ్చింతల వాగు నుండి కోటి రూపాయలతో సరళాసాగర్‌కు నీటి మళ్ళించాలు ప్రస్తావన వచ్చింది. ముచ్చింతల వాగు వర్షాదారం మీద ఆధారపడి వుంది కాబట్టి ఆ ప్రతిపాదనలు ముందుకు సాగలేదు. కావున సరళాసాగర్ ప్రాజెక్టుకు కేవలం 10 కి.మీ ల దూరంలో జూరాల ప్రాజెక్టు ఎడమ కాల్వను అనుసంధానం చేస్తు నిర్మించిన రామన్ పాడ్ బాల్సెంగ్ రిజర్వాయర్ ఉంది. దీ నుంచి నీటి ఎత్తి పోతల ద్వారా తేవాలు సంకల్పించారు. అది కూడ ఆచరణ సాధ్యం కాలేదు. సరళాసాగర్ ప్రాజెక్టు పూర్వవైభవం కలిగిస్తే రాష్ట్రంలో నలుములల నుంచి సందర్శకులు తండోపతండాలుగా తరలివస్తారు. వారికి సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయాల్సి వస్తుంది. సరళాసాగర్ ప్రాజెక్టు గురించి గతంలో పర్యాటక కేంద్రంగా మార్చాలు ఎన్నో విజ్ఞాపనలు ప్రజల నుండి ప్రభుత్వ అధికారులకు అందించారు. ప్రభుత్వ అధికారులు, పాలకులు ప్రజలకిచ్చిన హామీలు నీటి మూటలుగానే మిగిలి పోయాయి. ప్రాజెక్టు ప్రాంతంలో ఖాళీ స్థలంలో ప్రజలకు సౌకర్యార్థంగా ఉండాలు పార్కు ఏర్పాటు చేయాలు ప్రతిపాదన కూడా మరుగున పడిపోయింది. ప్రాజెక్టు ఆవరణలో నిర్మించిన గెస్ట్‌హౌస్‌ను అధికారులు, పాలకులు విందులు వినోదాలనకు వాడుకు వదిలేస్తున్నారు తప్ప దాని మరమ్మత్తుల గురించి పట్టించుకోవడం లేదు.

# వైద్యరంగంలో అద్భుతం.. చైనా నుంచి హైదరాబాద్‌లో ఉన్న మహిళకు డాక్టర్ రోబోటిక్ సర్జరీ


(హైద్రాబాద్, జనసమయం ప్రతినిధి)
హైదరాబాద్‌లోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ, యూరాలజీ ఆసుపత్రి వైద్య రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించింది. చైనాలోని వూహాన్ నగరంలో ఉన్న ప్రముఖ రోబోటిక్ సర్జన్ డాక్టర్ సయ్యద్ ఎండ్ గౌస్.. సుమారు 3900



కిలోమీటర్ల దూరంలో ఉన్న హైదరాబాద్ బంజారాహిల్స్ ఏఐఎన్‌యూ ఆసుపత్రిలోని 57 ఏళ్ల మహిళా రోగికి 5జీ నెట్‌వర్క్ ఆధారిత రోబో సహాయంతో విజయవంతంగా మూత్రనాళ శస్త్రచికిత్స చేశారు. కేవలం 90 నిమిషాల్లో ముగిసిన ఈ టెలిసర్జరీ వైద్యరంగంలో సరికొత్త విప్లవానికి నాంది పలికింది.

అంతర్జాతీయ వైద్య చరిత్రలో ఒక అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. చైనాలో ఉన్న ఒక భారతీయ డాక్టర్ దాదాపు 3900 కిలోమీటర్ల వైమానిక దూరంలో ఉన్న హైదరాబాద్ నగరంలోని ఒక రోగికి రోబోటిక్ సాంకేతికత సాయంతో అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. గ్లోబల్ హెల్త్‌కేర్ రంగంలో సరికొత్త దారులను తెరిచిన ఈ ప్రతిష్టాత్మక రోబోటిక్ టెలిసర్జరీకి సంబంధించిన పూర్తి వివరాలను హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ యూరాలజీ బంజారాహిల్స్ ప్రతినిధులు వెల్లడించారు. ఏఐఎన్‌యూ ఎండీ, చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ మల్లికార్జున, సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ సయ్యద్ ఎండ్ గౌస్ ఈ అరుదైన సర్జరీకి సంబంధించిన సాంకేతిక వివరాలను మీడియాకు వివరించారు. హైదరాబాద్‌కు చెందిన 57 సంవత్సరాల మహిళా రోగి గత కొంతకాలంగా మూత్రనాళం ఇరుకుగా మారడంతో తీవ్రమైన మూత్ర విసర్జన సమస్యలతో బాధపడుతున్నారు. గతంలో ఆమెకు స్టెంటింగ్ ప్రక్రియ ద్వారా తాత్కాలిక ఉపశమనం కల్పించినప్పటికీ ఆ సమస్య పదే పదే పునరావృతమవుతూ వచ్చింది. దీంతో ఆమెకు శాశ్వత పరిష్కారం అందించేందుకు సాధారణ మూత్ర ప్రవాహాన్ని పునరుద్ధరించేలా యాంటి రిఫ్లక్స్ యూరెటరిక్ ఇంప్లాంటేషన్ శస్త్రచికిత్స చేయాలని ఏఐఎన్‌యూ వైద్య బృందం నిర్ణయించింది. ఇదే సమయంలో రోబోటిక్ టెలిసర్జరీపై జరుగుతున్న ఒక అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లో పాల్గొనేందుకు ఏఐఎన్‌యూ సర్జన్ డాక్టర్ సయ్యద్ ఎండ్ గౌస్ చైనాలోని వూహాన్ నగరానికి వెళ్లారు. సాంకేతికతపై ఉన్న నమ్మకంతో ఆయన వూహాన్ నుంచే హైదరాబాద్‌లోని రోగికి శస్త్రచికిత్స చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ విప్లవాత్మక ఆపరేషన్ కోసం వైద్య బృందం అత్యంత పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. అంతర్జాతీయ శస్త్రచికిత్స కావడంతో రోగి ముందస్తు సమ్మతితో పాటు ఇరు దేశాల ప్రభుత్వాల నుంచి నియంత్రణ సంస్థల నుంచి అవసరమైన అన్ని అనుమతులను తీసుకున్నారు. మే 18వ తేదీన ఈ శస్త్రచికిత్సను రియల్ టైమ్‌లో విజయవంతంగా నిర్వహించారు. ఇందుకోసం చైనాలోని వూహాన్ టోంగ్జీ ఆసుపత్రిలో ఒక వైద్య నిపుణుల బృందాన్ని, హైదరాబాద్‌లోని ఏఐఎన్‌యూ ఆసుపత్రిలో మరో బ్యాకప్ నిపుణుల బృందాన్ని సిద్ధంగా ఉంచారు. ఒకవేళ అంతర్జాతీయ ఇంటర్నెట్ కనెక్టివిటీలో లేదా 5జీ సిగ్నల్స్‌లో ఎలాంటి సాంకేతిక లోపం తలెత్తినా.. రోగి ప్రాణాలకు ముప్పు లేకుండా తక్షణమే హైదరాబాద్‌లోని వైద్యులు శస్త్రచికిత్సను తమ చేతుల్లోకి తీసుకునేలా అంతర్గత ఏర్పాట్లు కూడా చేసుకున్నారు.

# హైడ్రా మెగా ఆపరేషన్. కోట్ల విలువైన భూములకు కంచె




హైదరాబాద్ నగరంలో కబ్జారాయుళ్లకు, అక్రమ నిర్మాణదారులకు హైడ్రా పంజా విసురుతోంది. ఐటీ కారిడార్ పరిధిలో నిర్వహించిన భారీ ఆపరేషన్‌లో కోకాపేట, ఖానామెట్, భరత్‌నగర్ పరిసరాల్లోని మొత్తం 4 విలువైన స్థలాలను కబ్జా నుంచి విడిపించింది. దీని ద్వారా ఒక్కరోజే రికార్డు స్థాయిలో రూ.4,117 కోట్ల విలువైన ప్రభుత్వ, చెరువు భూములను కాపాడి కంచెలు వేసింది. కోకాపేట కొత్తచెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోని విల్లాల అక్రమ నిర్మాణాలను, ఖానామెట్‌లో మాయం చేయాలని చూసిన ఈదులకుంట చెరువును, రోడ్డు విస్తరణకు పరిహారం పొంది మరీ కబ్జా చేసిన స్థలాలను హైడ్రా స్వాధీనం చేసుకుంది.

హైదరాబాద్ మహానగరంలో అత్యంత ఖరీదైన, విలాసవంతమైన ప్రాంతంగా పేరొందిన కోకాపేట, ఐటీ కారిడార్ పరిసరాల్లో సాగుతున్న భూకబ్జాలకు హైడ్రా చెక్ పెట్టింది. మార్కెట్లో ఎకరా భూమి ధర దాదాపు రూ.150 కోట్ల నుంచి రూ.177 కోట్ల వరకు పలుకుతున్న ఈ ప్రాంతంలో.. పక్కా ప్రణాళికతో చెరువులను, ప్రభుత్వ భూములను మింగేస్తున్న బడా రియల్టర్ల ఆటలను అధికారులు భగ్నం చేశారు. నగరం వ్యాప్తంగా నాలుగు ప్రధాన ప్రాంతాలలో ఏకకాలంలో భారీ ఆపరేషన్ నిర్వహించిన హైడ్రా బలగాలు.. దాదాపు రూ.4117 కోట్ల విలువైన ప్రభుత్వ, చెరువు భూములకు విముక్తి కల్పించి వాటి చుట్టూ రక్షణ కంచెలను ఏర్పాటు చేశాయి. ఈ విడత ఆపరేషన్‌లో ప్రముఖ స్థిరాస్తి సంస్థలు చేసిన అక్రమాలు బట్టబయలయ్యాయి. కోకాపేటలోని కొత్తచెరువును లక్ష్యంగా చేసుకుని గోల్డ్‌ఫిష్ కాలనీ పేరుతో వెలిసిన ఓ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ.. చెరువు పూర్తి స్థాయి నీటి మట్టం పరిధిలోని 1.09 ఎకరాల స్థలాన్ని అక్రమంగా ఆక్రమించింది. అక్కడ విల్లాలను నిర్మించడమే కాకుండా.. మిగిలిన చెరువు భాగాన్ని మట్టితో పూడ్చివేసి ఓపెన్ ఏరియాగా మార్చేసింది. ఆ స్థలంలో విల్లా నివాసితుల కోసం లగ్జరీ గార్డెన్లు, బాస్కెట్‌బాల్, వాలీబాల్ కోర్టులు, పిల్లల ఆట స్థలాలను నిర్మించింది. దీనిపై ప్రజావాణిలో స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా దస్త్రాలను పరిశీలించిన హైడ్రా.. అది పూర్తిగా ఎఫ్‌టీఎల్ పరిధి అని తేల్చింది. వెంటనే రంగంలోకి దిగి ఆ ఆటస్థలాలను, గోడలను పూర్తిగా తొలగించి ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకుంది. అలాగే కోకాపేట పెద్దచెరువు పరిధిలో వివిధ బహుళ అంతస్తుల సంస్థలు ఆక్రమించిన దాదాపు 22 ఎకరాల స్థలాన్ని కూడా కాపాడింది. ఈ ఒక్క ప్రాంతంలోనే కాపాడిన భూమి విలువ రూ.3 వేల కోట్ల పైమాటే అని అధికారులు వెల్లడించారు.


మరోవైపు ఐటీ కారిడార్‌లోని శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ గ్రామ పరిధిలో ఉన్న ఈదులకుంట చెరువును ఏకంగా మ్యాప్ నుంచే మాయం చేసేందుకు జరిగిన కుట్రను హైడ్రా అడ్డుకుంది. శిల్పారామం ఎదురుగా ఉన్న తమ్మిడికుంట చెరువు నిండితే.. ఆ వరద నీరు కాలువ ద్వారా ఈదులకుంటకు చేరుతుంది. అయితే కబ్జాదారులు పక్కా స్కెచ్‌తో ఆ వరద కాలువను వేరే రూట్‌లోకి మళ్లించి చెరువు ఎండిపోయేలా చేశారు. ఆ తర్వాత స్కైస్క్రాపర్స్ నిర్మాణానికి భూమిని సిద్ధం చేశారు. దీనిపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కూడా కేసు నమోదైంది. హైడ్రా అధికారులు శాటిలైట్ చిత్రాలను పరిశీలించి, పాత ఎఫ్‌టీఎల్ సరిహద్దులను గుర్తించి 6.50 ఎకరాల చెరువు స్థలాన్ని కాపాడి కంచె వేశారు. దీని మార్కెట్ విలువ దాదాపు రూ.600 కోట్లు ఉంటుంది. దీనికి ఆనుకుని ఉన్న సర్వే నంబర్ 11/37లోని మరో 5.16 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా కబ్జారాయుళ్లు సర్వే నంబర్లు మార్చి దక్కించుకోవాలని చూడగా.. హైడ్రా ఆ రూ.500 కోట్ల భూమిని కూడా స్వాధీనం చేసుకుంది. ఇక భరత్‌నగర్ –ఖైతలాపూర్ – హఫీజ్‌పేట్ రహదారి విస్తరణ పరిధిలో మరో కబ్జా వెలుగు చూసింది. రెయిన్‌బో విస్టా మీదుగా రైల్వేట్రాక్ వరకు 100 అడుగుల రహదారి నిర్మాణం కోసం జీహెచ్‌ఎంసీ గతంలో భూసేకరణ చేపట్టి, ఒక భూయజమానికి పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించింది. అయితే సదరు యజమాని డబ్బులు తీసుకున్నప్పటికీ రోడ్డుకు ఇవ్వాల్సిన 1700 గజాల స్థలాన్ని తన కబ్జాలోనే ఉంచుకుని అక్కడ కార్యాలయం, గోశాలను నిర్మించాడు. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలు తీవ్రమవ దంతో ఫిర్యాదులు అందుకున్న హైడ్రా జ్యుయెల్ హైట్ గేటెడ్ కమ్యూనిటీ ముందున్న ఆ అక్రమ నిర్మాణాలను పూర్తిగా కూల్చివేసింది. రూ.17కోట్ల విలువైన ఈ స్థలాన్ని రోడ్డు విస్తరణకు అప్పగించి, ప్రజా రవాణాకు మార్గం సుగమం చేసింది.

# బక్రీద్ పండుగ ఐక్యతకు చిహ్నం

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్, విలేకరి**

బక్రీద్ పండుగ ఐక్యతకు చిహ్నం అన్నారు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి బక్రీద్ పండుగ సందర్భంగా న్యూ గంజ్, రహమానియా ఈద్గా దగ్గర జరిగిన ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొని, ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, నిస్వార్థ సేవకు ప్రతీక అని ఆయన చెప్పారు. ఈ పర్వదినం మనలో సేవాభావం పరస్పర సహకారం వంటి విలువలతో కులమతాలకు అతీతంగా స్నేహపూర్వకంగా సహనంతో జీవిద్దామని ఆయన పిలుపునిచ్చారు. మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి అధ్యక్షులు సంజీవ్




ముదిరాజ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు షబ్బీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# పసిపాప కన్నీరు... పాలకుల ఆగ్రహం

## ముగ్గురు ఐపీఎస్ అధికారులపై వేటు




ఆ రోజు కోయంబత్తూరు నగరం ప్రశాంతంగా లేదు... ఒక నిశ్శబ్ద తుఫాను ముంచుకొస్తున్నట్లుంది. పదేళ్ల పసిప్రాయం... లోకమేంటో తెలియని ఒక చిన్నారి జీవితాన్ని చీకటిలోకి నెట్టేసిన ఒక ఘోర కలికాలపు ఘటన రాష్ట్రవ్యాప్తంగా దావానలంలా వ్యాపించింది. టీ కొట్టు నుండి సాఫ్ట్‌వేర్ ఆఫీసుల వరకు ఎక్కడ చూసినా ఆవేదన, గుండెలు పిండేసే ఆగ్రహం. న్యాయం కోసం ప్రజలంతా పోలీసు వ్యవస్థ వైపు ఆశగా చూస్తున్న వేళ... సోషల్ మీడియాలో ప్రత్యక్షమైన ఒకే ఒక్క వీడియో ఇటు ప్రజలను, అటు ప్రభుత్వాన్ని ఒక్కసారిగా షాక్‌కు గురిచేసింది! ఆ చిన్నారి కేసు గురించే చర్చించాల్సిన ఉన్నతాధికారులు కొందరు, అసలు ఏమీ జరగనట్టు అత్యంత నిర్లక్ష్యంగా నవ్వులు పూయిస్తూ, సరదాగా జోకులు వేసుకుంటూ ఆ వీడియోలో కనిపించారు. ఒకవైపు ఒక చిన్నారి భవిష్యత్తు చితికిపోతే... రక్షించాల్సిన రక్షకులే ఇలా బాధ్యతారహితంగా వ్యవహరించడం సామాన్య జనాన్ని నిలువునా దహించివేసింది. నెటిజన్లు, మహిళా సంఘాలు సోషల్ మీడియా వేదికగా సంధించిన ఈ ఒక్క ప్రశ్నతో తమిళనాడంతా అట్టుడికిపోయింది. చిన్నారుల భద్రతకు పెద్దపీట వేస్తామన్న ప్రభుత్వ నమ్మకానికి ఇదొక పెద్ద పరీక్షగా మారింది. ఈ వ్యవహారం కోట దాటి ముఖ్యమంత్రి విజయ్ టేబుల్ చేరడానికి ఎంతో సమయం పట్టలేదు. వీడియో చూసిన సీఎం తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఆ రాత్రే ముఖ్యమంత్రి నివాసంలో అత్యవసర సమీక్షా సమావేశం ఏర్పాటయింది. సమావేశంలో సీఎం విజయ్ గొంతులో గంభీరత, కళ్లలో నిప్పుకణాలు కనిపించాయి. హోంశాఖ ఉన్నతాధికారులను ఉద్దేశించి ఆయన అన్న మాటలు కోటను కదిలించాయి: బాధితురాలికి న్యాయం చేయాల్సిన కుర్చీలో కూర్చుని... ఇంతటి దారుణంపై నవ్వులాటలాడుతారా? ఇది క్షమించరాని నేరం. చట్టం ముందు అందరూ సమానులే!"లి

సీఎం హెచ్చరికల వెనువెంటనే. కొన్ని గంటల వ్యవధిలోనే సంచలన ఉత్తర్వులు వెలువడ్డాయి. బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించిన ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులపై అర్హత వేటు వేశారు. ఈ నిర్ణయం కేవలం ఒక శిక్ష కాదు... మొత్తం తమిళనాడు పోలీస్ వ్యవస్థకు ముఖ్యమంత్రి ఇచ్చిన ఒక స్ట్రాంగ్ వార్నింగ్! ఎంతటి ఉన్నతాధికారులైనా ప్రజాభద్రత, నమ్మకంతో ఆటలాడితే ఊపేక్షించేది లేదని సీఎం విజయ్ చేతల్లో చేసి చూపించారు. ప్రస్తుతం చెన్నై నుంచి కోయంబత్తూరు వరకు ఇదే హాట్ టాపిక్. సీఎం విజయ్ తీసుకున్న నిర్ణయాన్ని సామాన్య ప్రజలు స్వాగతిస్తున్నరు.

కోయంబత్తూరులో మొదలైన ఈ నిశ్శబ్ద విప్లవం ఇప్పుడు దేశవ్యాప్తంగా ఒక పెద్ద ప్రశ్నను లేవనెత్తింది. అధికార కుర్చీల్లో కూర్చున్నవారికి సాటి మనుషుల బాధలను అర్థం చేసుకునే 'సున్నితత్వం' లేనప్పుడు, వారు ఆ పదవులకు అనర్హులు. చివరిగా ఒక్కటే మాట... బాధ్యత ఉన్న చోట నిర్లక్ష్యానికి తావు లేదు, ప్రజాస్వామ్యంలో ప్రజల నమ్మకాన్ని మించినది ఏదీ లేదు!

# చంద్రుని గర్భంలో అమృతం

## చంద్రయాన్-2 ఆర్బిటర్ సృష్టించిన సరికొత్త చరిత్ర!



ల్యాండర్ ప్రయాణం ఆగిపోయినా, నింగిలో తిరుగుతున్న భారత 'కన్ను' (ఆర్బిటర్) జాబిల్లి రహస్యాలను ఛేదిస్తూనే ఉంది. చంద్రుని దక్షిణ ధ్రువంలోని అత్యంత శీతల గుహల్లో, ఉపరితలం కింద భారీగా దాగి ఉన్న 'నీటి మంచు' నిల్వలను కనుగొని ఇస్రో సరికొత్త సంచలనం సృష్టించింది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-2 మిషన్ అనగానే చాలామందికి ల్యాండర్ చివరి నిమిషంలో విఫలమవడమే గుర్తుకు వస్తుంది. కానీ, ఆ మిషన్లో భాగంగా చంద్రుని కక్ష్యలోకి విజయవంతంగా చేరిన ఆర్బిటర్ మాత్రం గత కొన్ని సంవత్సరాలుగా నిశ్శబ్దంగా తన పని తాను చేసుకుపోతోంది. తాజాగా ఆ ఆర్బిటర్ పంపిన డేటా, చంద్రునిపై పరిశోధనల్లో సరికొత్త మైలురాయిని అధిగమించేలా చేసింది. చంద్రుని ఉపరితలం కింద భారీగా మంచు రూపంలో ఉన్న నీటి నిల్వలను శాస్త్రవేత్తలు అధికారికంగా గుర్తించారు. అహ్మదాబాద్లోని ప్రతిష్టాత్మక ఫిజికల్ రీసెర్చ్ లాబొరేటరీ ) శాస్త్రవేత్తలు జరిపిన ఈ అద్భుత పరిశోధన వివరాలు, అంతరిక్ష రంగంలో అత్యంత ప్రముఖ అంతర్జాతీయ జర్నల్ అయిన 'లో ప్రచురితమై ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తల దృష్టిని ఆకర్షించాయి. చంద్రుని దక్షిణ ధ్రువ ప్రాంతం అంతరిక్ష పరిశోధనలకు అత్యంత సవాలుతో కూడుకున్నది. ఇక్కడ బిలియన్ల సంవత్సరాలుగా సూర్యరశ్మి అస్సలు పడని, శాశ్వత చీకటితో నిండిన క్రేటర్లు (పెద్ద లోతైన గుంతలు లేదా కుహరాలు) ఎన్నో ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఊహకందని విధంగా అత్యంత కనిష్ట స్థాయికి (మైనస్ డిగ్రీల్లోకి) పడిపోతాయి. ఈ చీకటి రహస్యాలను ఛేదించడానికి చంద్రయాన్-2 ఆర్బిటర్లోని అత్యంత

అధునాతన అనే పరికరం కీలకంగా పనిచేసింది. ఈ రాడార్ పంపిన అత్యాధునిక సంకేతాలను మరియు డేటాను శాస్త్రవేత్తల బృందం క్షుణ్ణంగా విశ్లేషించింది. ఈ విశ్లేషణలో తేలిన నిజాలు అంతరిక్ష రంగాన్ని ఆశ్చర్యపరిచాయి:

సబ్-సర్ఫేస్ ఐస్ (భూగర్భ మంచు): చంద్రుని పైపైన మాత్రమే కాకుండా, ఉపరితలం నుండి కొన్ని మీటర్ల లోతులోకి వెళ్లే కొద్దీ ఘనీభవించిన మంచు గడ్డలు భారీగా పేరుకుపోయి ఉన్నాయని ఈ రాడార్ డేటా స్పష్టమైన ఆధారాలతో ధృవీకరించింది.

క్రేటర్ల ప్రత్యేకత: పరిశోధనలో భాగంగా శాస్త్రవేత్తలు కొన్ని నిర్దిష్టమైన క్రేటర్లను పరిశీలించారు. ఆశ్చర్యకరంగా, ఈ కుహరాల ఉపరితలంపై ఉన్న మంచు పరిమాణం కంటే, వాటి లోపలి పొరల్లో (పొరల కింద) రెండు నుండి మూడు రెట్లు ఎక్కువగా మంచు నిల్వలు ఉన్నట్లు తేలింది.

మానవాళి భవిష్యత్తుకు ఇదొక 'లైఫ్ లైన్'

భవిష్యత్తులో చంద్రునిపై మానవ నివాసాలను ఏర్పాటు చేయాలనే అమెరికా, చైనా, భారత్ వంటి దేశాల కలలకు ఈ ఆవిష్కరణ ఒక బలమైన పునాది కానుంది. చంద్రునిపై నీటి లభ్యత అనేది కేవలం త్రాగడానికి మాత్రమే కాదు, అంతకు మించిన వ్యూహాత్మక ప్రాధాన్యతను కలిగి ఉంది:

1. వ్యోమగాములకు త్రాగునీరు: భూమి నుండి టన్నుల కొద్దీ నీటిని అంతరిక్షంలోకి తీసుకెళ్లడం అత్యంత ఖరీదైన వ్యవహారం. చంద్రునిపైనే ఉన్న ఈ మంచును వెలికితీసి, శుద్ధి చేయడం ద్వారా అక్కడ నివసించే వ్యోమగాముల ప్రాథమిక నీటి అవసరాలను సులభంగా తీర్చవచ్చు.

2. అంతరిక్షంలో 'రీఫ్యూయలింగ్ స్టేషన్': నీటి అణువును విచ్ఛిన్నం చేయడం ద్వారా లభించే హైడ్రోజన్, ఆక్సిజన్ ల మిశ్రమం రాకెట్లకు అత్యంత శక్తివంతమైన ఇంధనంగా పనిచేస్తుంది. దీనివల్ల చంద్రుడిని ఒక 'స్పేస్ గ్యాస్ స్టేషన్'గా వాడుకోవచ్చు. ఇక్కడి నుండే అంగారకుడి వంటి ఇతర సుదూర గ్రహాలకు వెళ్లే రాకెట్లలో ఇంధనాన్ని నింపుకునే వీలు కలుగుతుంది.

3. సౌర కుటుంబపు పుట్టుక రహస్యాలు: చంద్రుని గర్భంలో దాగి ఉన్న ఈ మంచు నిల్వలు బిలియన్ల ఏళ్ల నాటివని శాస్త్రవేత్తల అంచనా. ఈ మంచును ల్యాబొరేటరీల్లో పరీక్షించడం ద్వారా మన సౌర కుటుంబం ఎలా ఆవిర్భవించింది? భూమిపైకి నీరు ఎలా వచ్చింది? అనే ఆదిమ రహస్యాలను తెలుసుకునే అవకాశం లభిస్తుంది.

"చంద్రయాన్-2 రాడార్ డేటా ద్వారా లభించిన ఈ ఆధారాలు, చంద్రునిపై నీటి లభ్యత గురించి మనకున్న పాత అవగాహనను పూర్తిగా మార్చివేస్తున్నాయి. రాబోయే రోజుల్లో అంతర్జాతీయ సమాజం చేపట్టబోయే భవిష్యత్ చంద్ర మిషన్లకు ఇస్రో అందించిన ఈ సమాచారం ఒక దిక్సూచిలా మారుతుంది."

చంద్రుని దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన మొదటి దేశంగా చంద్రయాన్-3 ద్వారా భారత్ ఇప్పటికే ప్రపంచ రికార్డు సృష్టించింది. ఇప్పుడు చంద్రయాన్-3 విజయవంతమైన జోష్లో ఉన్న ఇస్రోకు, చంద్రయాన్-2 ఆర్బిటర్ అందించిన ఈ సరికొత్త సమాచారం మరింత ఉత్సాహాన్నిస్తోంది.

ఒకప్పుడు భారత్ అంతరిక్ష ప్రయోగాలను తక్కువ చేసి చూసిన దేశాల ముందే, ఇస్రో శాస్త్రవేత్తలు తమ మేధస్సుతో సరికొత్త చరిత్రను లిఖిస్తున్నారు. నింగిలో తిరుగుతున్న భారత 'కన్ను', జాబిల్లి గర్భంలోని అమృతాన్ని (నీటిని) కనిపెట్టి, రేపటి తరం అంతరిక్ష యాత్రలకు సరికొత్త ఆశలను, అపరిమితమైన అవకాశాలను చిగురింపజేసింది. భారత్ సాధించిన ఈ విజయం అంతరిక్ష పరిశోధనల చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుంది

# వరంగల్ ప్రాంతీయ ప్రభుత్వ నేత్ర వైద్య ఆసుపత్రికి మహర్దశ

ప్రైవేటు ఆసుపత్రుల్లో లక్షలు ఖర్చు చేసి కంటి చికిత్సలు చేయించుకోలేని పేదలు, మధ్య తరగతి ప్రజలకు వర ప్రదాయినిగా మారిన వరంగల్ రీజినల్ ఐ హాస్పిటల్ పై



శుభవార్త. వరంగల్ ను వైద్య,ఆరోగ్య రంగంలో ముందుకు తీసుకువెళ్ళే కార్యక్రమంలో మరో ముందడుగు పడింది. ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్య ఆసుపత్రిని అత్యాధునిక స్థాయికి తీర్చిదిద్దే దిశగా మరో ముఖ్యమైన అడుగులు పడుతున్నాయి. వరంగల్ రీజినల్ ఐ హాస్పిటల్ అభివృద్ధికి ప్రణాళికలు ఈ మేరకు కమిటీ సమావేశంలో కీలక నిర్ణయాలను తీసుకున్నారు. వరంగల్ రీజినల్ ఐ హాస్పిటల్ అభివృద్ధికి ప్రస్తుతం 75 పడకలున్న ఆసుపత్రిని 100 పడకల సామర్థ్యానికి విస్తరించాలని నిర్ణయం తీసుకున్నారు. కార్నియా, గ్లకోమా, రెటినా, స్క్వింట్ విభాగాల్లో యూనిట్లను 4 నుంచి 6కి పెంచాలని నిర్ణయించారు. ఆరోగ్యశ్రీ రివాల్వింగ్ ఫండ్ ద్వారా రూ. 1.73 కోట్లతో అత్యాధునిక వైద్య పరికరాలు కొనుగోలు చెయ్యాలని నిర్ణయం తీసుకున్నారు. కంటి చికిత్సకు ఉత్తమ కేంద్రంగా అభివృద్ధి భద్రత, పారిశుధ్యం మరియు పేషెంట్ కేర్ సిబ్బందిని 32 నుంచి 62 మందికి పెంచాలని నిర్ణయించారు. ఖాళీ టెక్నికల్ మరియు నాన్–టెక్నికల్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చెయ్యాలని నిర్ణయించారు. కంటి ఆస్పత్రిని అన్ని విధాలా బలోపేతం చేసి, వరంగల్‌తో పాటు చుట్టుపక్కల జిల్లాల ప్రజలకు కంటి చికిత్సకు ఉత్తమ కేంద్రంగా అభివృద్ధి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. పేదలు–మధ్యతరగతి ప్రజలకు ఉన్నతస్థాయి వైద్య సేవలు ఈ అభివృద్ధి పనులు పూర్తి అయితే వరంగల్ ప్రాంతంలో కంటి వైద్యం రంగం మరింత బలపడి, పేదలు–మధ్యతరగతి ప్రజలు ఉన్నత స్థాయి వైద్య సేవలను సమీపంలోనే పొందేందుకు అవకాశం ఏర్పడనుంది. ఇప్పటికే వరంగల్ రీజినల్ కంటి ఆస్పత్రిలో ప్రతిరోజు సగటున 350 నుంచి 400 మంది వరకు ఔట్ పేషెంట్లు నమోదవుతున్నారు. రోజుకు సగటున 30 మందికి సర్జరీలు జరుగుతున్నాయి. ఈ ప్రాంతాల నుండి రోగులు గత సంవత్సరం మొత్తం 7,212 సర్జరీలు నిర్వహించగా, ఈ సంవత్సరం ఇప్పటికే 2,000 మందికి పైగా కంటి ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేశారు. కాటరాక్ట్, రెటినా సమస్యలతో బాధపడుతున్నవారు ఎక్కువ సంఖ్యలో కంటి చికిత్సల కోసం వస్తున్నారు. వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్, కరీంనగర్‌తో పాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుంచి కూడా రోగులు వస్తున్నారు. ఇప్పుడు ఈ ఆస్పత్రి అభివృద్ధి జరిగితే మరింత మందికి వైద్య సేవలు అందుతాయి.

# నిరుద్యోగులకు శుభవార్త.. భారీగా ఉద్యోగాల భర్తీ.. 15,982 పోస్టులు

(హైద్రాబాద్ , జనసమయం)

తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగార్థులకు శుభవార్త చెప్పింది. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ ఉద్యోగాల భర్తీకి సన్నాహాలు చేస్తోంది. రాష్ట్రంలోని నిరుద్యోగ మహిళలకు ఇది గొప్ప అవకాశంగా మారనుంది. ప్రభుత్వం ఈ ఏడాదిలోనే 15,982 పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించింది. ఈ ప్రక్రియలో హెల్పర్ మరియు టీచర్ పోస్టులు ప్రధానంగా ఉంటాయి. మహిళలకు మాత్రమే ఈ ఉద్యోగాల్లో అవకాశం కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. అంగన్వాడీ కేంద్రాలలో పోస్టుల భర్తీ అంగన్‌వాడీ కేంద్రాలు బాలల సంక్షేమం, పోషణ, మరియు ప్రాథమిక విద్యాభ్యాసానికి కీలకమైనవి. ఈ కేంద్రాల్లో సిబ్బంది కొరత కారణంగా సేవలు సకాలంలో అందకపోవడం జరుగుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఖాళీలను గుర్తించి భర్తీ చేయాలని యోచిస్తోంది. 2025-26 సంవత్సరానికి సంబంధించిన పదోన్నతులు, పదవీ విరమణల వల్ల వచ్చిన ఖాళీలు మరియు కొత్తగా సృష్టించిన 708 పోస్టులను కలిపి మొత్తం 15,982 పోస్టులు ఖాళీ ఉన్నాయి. 22.33 శాతం పోస్టులు ఖాళీ హెల్పర్ పోస్టులు 12,882 ఉండగా, టీచర్ పోస్టులు 3,100 ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 35,781 అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఇక్కడ సుమారు 71,562 మంది సిబ్బంది పని చేస్తున్నారు. గత మూడేళ్లలో పదవీ విరమణ, ప్రమోషన్లు, ఇతర శాఖలకు బదిలీలు వంటి కారణాలతో సుమారు 22.33 శాతం పోస్టులు ఖాళీ అయ్యాయి. ఈ సమస్యను పరిష్కరించడం ద్వారా బాలల సంక్షేమ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా నడపవచ్చని అధికారులు ఆశిస్తున్నారు. ఉద్యోగ భర్తీతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాల మెరుగుదల నిర్ణయం ప్రభుత్వం ఈ ఉద్యోగ భర్తీతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాలను కూడా మెరుగుపరచాలని నిర్ణయించింది. దాదాపు 9,000 కేంద్రాలకు విద్యుత్ కనెక్షన్లు, 7,700 కేంద్రాలకు మరుగుదొడ్లు, 5,000 కేంద్రాల్లో ప్లాంట్లు మరియు స్క్రీన్లు ఏర్పాటు చేయనుంది. అలాగే 3,300 కేంద్రాలకు తాగునీటి సౌకర్యం, 1,000 కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని ప్రణాళికలు ఉన్నాయి. ఈ చర్యలు అంగన్‌వాడీలను మరింత ఆధునికం చేసి, బాలల అభివృద్ధికి దోహదపడతాయి. త్వరలోనే నోటిఫికేషన్ లు శిశు సంక్షేమ శాఖ త్వరలోనే విద్యార్హతలు, నియామక విధానం, వేతనాలు వంటి వివరాలను స్పష్టం చేయనుంది. ముందుగా కొత్త నియామక విధానానికి ఆమోదం పొంది, ఆ తర్వాత జిల్లా స్థాయిలో నోటిఫికేషన్లు విడుదల చేయనుంది. కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రక్రియ సాఫీగా జరగాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ఉద్యోగాలు మహిళల ఆర్థిక స్వాతంత్ర్యానికి, కుటుంబ సంక్షేమానికి ఉపయోగపడతాయి. ప్రభుత్వం మార్గదర్శకాలను త్వరగా జారీ చేసి భర్తీ చేపట్టాలని వినతి ఈ నిర్ణయం తెలంగాణలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో మహిళల సాధికారతను పెంపొందిస్తుందని భావిస్తున్నారు. అంగన్‌వాడీలు సమాజంలో ముఖ్యమైన భాగం కావడంతో, నాణ్యమైన సిబ్బంది ద్వారా సేవలు మెరుగుపడతాయి. ప్రభుత్వం మార్గదర్శకాలను త్వరగా జారీ చేసి, దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేయాలని నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో మహిళా ఉపాధి అవకాశాలు పెరిగుతాయి.

# తెలంగాణాలో తొలిసారి సరస్వతీ నది పుష్కరాలు ప్రారంభించిన కంచి పీఠాధిపతి



( హైద్రాబాద్, జనసమయం ప్రతినిధి )
తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి సరస్వతీ నది పుష్కరాలు తొలిసారి అత్యంత వైభవోపేతంగా ఆరంభమయ్యాయి. ఉదయం కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామి, మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ పుష్కరాలను ప్రారంభించారు. పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి తొలిసారి అంత్య పుష్కరాలు నిర్వహిస్తోంది. అదేసమయంలో వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అసౌకర్యం కలగకుండా భారీ టెంట్లు, కూలర్లు సైతం ఏర్పాటుచేశారు. సరస్వతీ ఘాట్‌తోపాటు ప్రధాన ఘాట్ వద్ద స్నానాలు ఆచరించేవారు దుస్తులు మార్చుకొనేందుకు తాత్కాలిక గదులను 300కు పైగా ఏర్పాటు చేశారు. నదిలో లోతులోకి వెళ్లకుండా భద్రతా చర్యల్లో భాగంగా తాళ్లతో హద్దులు ఏర్పాటు చేశారు. జూన్ 1 వరకు ప్రతిరోజు సాయంత్రం హారతి ఉంటుంది. అంత్య పుష్కరాలకు భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రాణహిత, గోదావరి నదుల్లో అంతర్వాహిణిగా సరస్వతి నది ప్రవహిస్తున్న ప్రాంతంగా కాళేశ్వరం ప్రసిద్ధి చెందింది. దేశంలో సరస్వతి నది ఉన్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, రెండోది కాళేశ్వరంలోనే. అక్కడ కుంభమేళా నిర్వహించటం ఆనవాయితీ. కాగా, తెలంగాణలో తొలిసారి అంత్య పుష్కరాలకు సైతం ప్రాధాన్యమిచ్చి ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయటం విశేషం. ఆది పుష్కరాల్లో నది స్నానం ఆచరించటం.. పితృతర్పణాలు ఇవ్వడం ఎలా ఫలితాలొస్తాయో.. అంత్య పుష్కర సమయంలోనూ ఆయా కార్యక్రమాలతో అవే ఫలితాలుంటాయని వేదపండితులు చెబుతున్నారు.

# కార్మికుల వేతనాలు భారీగా పెంపు.. ఎవరికి ఎంత..!!




**హైద్రాబాద్, జనసమయం**

ముఖ్యమంత్రి రేవంత్ కార్మికులకు భారీ శుభవార్త చెప్పారు. కొంత కాలంగా చేస్తున్న కసరత్తుకు అనుగుణంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. కార్మికుల వేతనాలు సవరిస్తూ నిర్ణయం ప్రకటన చేసారు. ఇప్పటి వరకు ఉన్న వ్యవస్థను జోనల్.. కేటగిరీలుగా విభజించారు. కేటగిరీల వారీగా వేతనాలను పెంచుతూ ఖరారు చేసారు. అనేక రంగాల్లో పని చేస్తున్న కార్మికులకు ఈ నిర్ణయం కారణంగా భారీగా లబ్ది కలగనుందని రేవంత్ స్పష్టం చేసారు.

తెలంగాణలో కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ గుడ్ న్యూస్ చెప్పారు. కార్మికుల కనీస వేతనాల పెంపు పై కేబినెట్ సబ్ కమిటీ నివేదిక మేరకు తీసుకున్న నిర్ణయాలను సీఎం వెల్లడించారు. ఈ నిర్ణయం మేరకు రాష్ట్రంలో 1.11 కోట్ల మంది కార్మికులకు మేలు చేసేలా నిర్ణయించారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో కనీస వేతనాలు నిర్ణయించకపోవటం వలన 1.11 కోట్ల మంది నష్టపోయార ని.. కనీస వేతన పెంపు పై కేబినెట్ సబ్ కమిటీ అన్ని వర్గాలతో సంప్రదింపులు చేసి.. కీలక నివేదిక ప్రభుత్వానికి సిఫారసు చేసింది. అన్ స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హై స్కిల్డ్ కేటగిరీలుగా విభజించింది. కార్మిక వేతనాలు నిర్ణయించేందుకు జోన్లను మూడుగా విభజించారు. జోన్ -1 మున్సిపల్ కార్పోరేషన్లు, జోన్ -2 మున్సిపాల్టీలు, జోన్ -3 గ్రామీణ ప్రాంతాలను ఖరారు చేసారు.

జూన్ 2 నుంచి పెరిగిన వేతనాలు అమలు జోన్ -1 అన్ స్కిల్డ్ కార్మికుల వేతనాన్ని రూ 12,750 నుంచి 16 వేలకు పెంచారు. సెమీ స్కిల్డ్ కార్మికుల వేతనం రూ 13,592 నుంచి 17 వేలకు పెంచుతూ నిర్ణయించారు. స్కిల్డ్ కార్మికుల వేతనం రూ 13,772 నుంచి రూ 18,500 కి పెంచారు. హై స్కిల్డ్ కార్మికులకు రూ 14,607 నుంచి 20 వేలకు పెంచినట్లు సీఎం రేవంత్ వెల్లడించారు. జూన్ 1వ తేదీ నుంచి పెరిగిన వేతనాలు అమల్లోకి వస్తాయని ప్రకటించారు. నైపుణ్యాలు పెంచుకునేందుకు అవసరమైన ప్రోత్సాహకాలను ఇస్తున్నట్లు వివరించారు. దీని ద్వారా విదేశాల్లో భారీ వేతనంతో అవకాశాలు దక్కుతాయని పేర్కొన్నారు. ఉపాధి అవకాశాలు కల్పించలేని చదువులతో ఉపయోగం లేదని రేవంత్ అభిప్రాయ పడ్డారు. రాష్ట్ర యువత స్కిల్స్ పెంచుకొని.. విదేశీ ఉద్యోగాలను అంది పుచ్చు కోవాలని.. ఏఐ వలన వైట్ కాలర్ ముప్పు ఏర్పడిందని వ్యాఖ్యానించారు .

# ఇండియాలో చివరి రైల్వే స్టేషన్ ఏదో తెలుసా?

పర్వతాలు, ఎడారులు, దట్టమైన అడవులు, రాష్ట్రాల సరిహద్దులను దాటుకుంటూ దేశంలోని నలుమూలలను అనుసంధానించే ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే నెట్ వర్క్ లలో భారతీయ రైల్వే ఒకటి. అయితే నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రైలు మార్గాలకు దూరంగా భారత రైలు ప్రయాణానికి ముగింపు పలికే ఒక చివరి రైల్వే స్టేషన్ నిశ్శబ్దంగా వేచి ఉంది. అదే పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఉన్న సింఘాబాద్ రైల్వే స్టేషన్. ఇక్కడికి చేరుకునే పర్యాటకులకు ఎలాంటి ఆర్భాటాలు, భారీ సైన్ బోర్డులు కనిపించవు. కేవలం భౌగోళిక సరిహద్దుల వద్ద నిశ్శబ్దంగా ఆగిపోయే రైలు పట్టాలు మాత్రమే దర్శనమిస్తాయి. భారతీయ రైల్వేల పరిధి ఎక్కడితో ముగుస్తుందో చెప్పడానికి ఈ ప్రదేశమే ఒక సజీవ సాక్ష్యం.

సింఘాబాద్ రైల్వే స్టేషన్ పశ్చిమ బెంగాల్లోని మాల్దా జిల్లాలో భారత్-బంగ్లాదేశ్ అంతర్జాతీయ సరిహద్దుకు అతి సమీపంలో ఉంది. ఇది భారత తూర్పు రైల్వే నెట్వర్క్ చివరి అంచున ఉంటుంది. ఈ పాయింట్ దాటిన తర్వాత భారతీయ రైల్వే పట్టాలు విదేశీ భూభాగంలోకి(బంగ్లాదేశ్) ప్రవేశిస్తాయి. అందువల్ల ఈ దిశలో భారతీయ రైల్వే మ్యాప్లో సింఘాబాద్ను చివరి స్టాప్గా పరిగణిస్తారు. చుట్టూ గ్రామీణ వాతావరణం, ప్రశాంతమైన నివాసాల మధ్య ఉండే ఈ స్టేషన్లో సాధారణ ప్రయాణికుల రద్దీ చాలా తక్కువగా ఉంటుంది. దీని ప్రాధాన్యత వాణిజ్యపరమైనది కాకపోయినా, భౌగోళికంగా, వ్యూహాత్మకంగా దేశంలోనే అత్యంత కీలకమైనది.

ఈ సింఘాబాద్ స్టేషన్ చరిత్ర బ్రిటిష్ కాలం నాటి వలసరాజ్యాల పాలనకు ముడిపడి ఉంది. అప్పట్లో బెంగాల్ ప్రాంతాన్ని, ప్రస్తుతం బంగ్లాదేశ్లో ఉన్న ప్రాంతాలతో అనుసంధానించడానికి ఈ రైలు మార్గాన్ని నిర్మించారు.



1947లో దేశ విభజన తర్వాత ఈ మార్గం ఒక అంతర్జాతీయ సరిహద్దు క్రాసింగ్గా రూపాంతరం చెందింది. చాలా సంవత్సరాల పాటు భారత్-బంగ్లాదేశ్ మధ్య వస్తువుల రవాణాకు ఇది ప్రధాన రవాణా కేంద్రంగా పనిచేసింది. ఈ కారిడార్ ద్వారా రాతి చిప్స్, ఇతర ముడి సరుకులను ఇరు దేశాల మధ్య రవాణా చేసేవారు. కాలక్రమేణా ప్యాసింజర్ రైళ్ల రాకపోకలు తగ్గినప్పటికీ.. రెండు దేశాల మధ్య కుదిరిన రైల్వే ఒప్పందాల వల్ల దీని ప్రాధాన్యత అలాగే ఉంది.

సాధారణ రైల్వే జంక్షన్లతో పోలిస్తే సింఘాబాద్ స్టేషన్కు కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి. బంగ్లాదేశ్ సరిహద్దుకు ముందు భారతదేశపు తూర్పు రైల్వే చివరి పాయింట్ కావడంతో పాటు, ఇరు దేశాల రైల్వే కనెక్టివిటీకి ఇది వ్యూహాత్మక చిహ్నం. అంతేకాకుండా, ఇక్కడికి పర్యాటకులు చాలా అరుదుగా వస్తుండటం వల్ల ఈ ప్రాంతం తన సహజసిద్ధమైన, ప్రశాంతమైన వాతావరణాన్ని కాపాడుకోగలిగింది. ప్రస్తుతం ఈ స్టేషన్ పనిచేస్తున్నప్పటికీ.. దీని కార్యకలాపాలు ఎక్కువగా అధికారిక, పరిమిత సరుకు రవాణాకే పరిమితమయ్యాయి. సరిహద్దు ప్రాంతం కావడం వల్ల ప్యాసింజర్ రైళ్లు చాలా అరుదుగా నడుస్తాయి. అయినప్పటికీ రైల్వే ప్రేమికులకు, భౌగోళికాంశాలపై ఆసక్తి ఉన్నవారికి సింఘాబాద్ ఒక అద్భుతమైన ప్రదేశం అనడంలో సందేహం లేదు.

# ఆడపిల్లల కోసం కేంద్ర ప్రభుత్వ టాప్ 4 స్కీమ్స్ ఇవే వీటిలో చేరితే భవిష్యత్ బంగారమే!

2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో ప్రతి 1,000 మంది పురుషులకు 943 మంది స్త్రీలు ఉన్నారు. ఈ అసమానతను దృష్టిలో పెట్టుకుని, భారత ప్రభుత్వం ఆడపిల్లల రక్షణ కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది. విద్య, ఆరోగ్యం, సమగ్ర అభివృద్ధి వంటి పలు రంగాలలో బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించేందుకు ఈ పథకాలు ఉపయోగపడుతున్నాయి. మహిళల ఆర్థిక భద్రత, విద్యా అవకాశాలకు మద్దతు ఇచ్చేందుకు పలు కార్యక్రమాలను అందిస్తుంది. సుకన్య సమృద్ధి యోజన, మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్, స్మాల్ సేవింగ్స్ స్కీమ్ సహా పలు పథకాలు ఉన్నాయి.

**1.సుకన్య సమృద్ధి యోజన** సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్‌వై) అనేది 'బేటీ బచావో బేటీ పఢావో' కార్యక్రమం కింద ప్రారంభించిన కేంద్ర ప్రభుత్వ మద్దతున్న పొదుపు పథకం. ఈ పథకంలో 10 సంవత్సరాల లోపు బాలికల విద్య, వివాహ ఖర్చుల కోసం పొదుపును ప్రోత్సహిస్తుంది. సుకన్య సమృద్ధి యోజన పోస్ట్ ఆఫీసులు, బ్యాంకుల్లో అందుబాటులో ఉంది. ఒక బాలిక పుట్టినప్పటి నుంచి ఆమెకు 10 సంవత్సరాలు నిండే వరకు, తల్లిదండ్రులు లేదా సంరక్షకులు ఆమె కోసం ఈ ఖాతాను ఓపెన్ చేయవచ్చు. బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్ కంటే ఎస్ఎస్‌వై అధిక వడ్డీ రేట్లను అందిస్తుంది. ప్రస్తుతం ఎస్ఎస్‌వై వడ్డీ రేటు 8.2% (ఏప్రిల్-జూన్ 2026-27)గా ఉంది. ఈ పథకంలో సేవ్ చేసిన అమౌంట్ పై సెక్షన్ 80(జ) కింద పన్ను మినహాయింపు ఉంటుంది. తల్లిదండ్రులు/సంరక్షకులు ఏడాదికి రూ. 250 నామమాత్రపు పెట్టుబడితో ఆడపిల్ల భవిష్యత్తు కోసం పొదుపు చేసుకోవచ్చు. అకౌంట్ ఓపెన్ చేసిన తేదీ నుంచి లేదా ఆడపిల్ల వివాహం జరిగిన తేదీ నుంచి, 21 ఏళ్లు మెచ్యూరిటీ పీరియడ్

**2. బాలికా సమృద్ధి యోజన**

బాలికా సమృద్ధి యోజన స్కీమ్ ను 1997లో బాలికల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ స్కీమ్ కింద బీపీఎల్ కుటుంబాలలోని ఆడపిల్లలకు ఆర్థిక సహాయం అందిస్తుంది.

పథకం ముఖ్య లక్షణాలు

1997 ఆగస్టు 15న లేదా ఆ తర్వాత పుట్టిన ఆడపిల్లలు ఈ పథకానికి అర్హులు ఆడపిల్ల పుట్టినప్పుడు తల్లిదండ్రులకు రూ. 500 ఆర్థిక సహాయం అందిస్తారు. ఆడపిల్ల 10వ తరగతి పూర్తి చేసే వరకు ఆమెకు ఏడాదికి రూ. 300 నుండి రూ. 1,000 వరకు స్కాలర్‌షిప్ ఇస్తారు. ఒక కుటుంబం నుంచి ఇద్దరు కుమార్తెల వరకు ఈ స్కీమ్ కు అర్హులు

**3. సీబీఎస్ఈ ఉడాన్ పథకం** సీబీఎస్ఈ ఉడాన్ స్కీమ్ బాలికల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్న?న్న స్కీమ్. ఇంజినీరింగ్, సాంకేతిక సంస్థలలో బాలికల విద్యను ప్రోత్సహించడానికి, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఈ స్కీమ్ ను అమలు చేస్తున్నాయి. ఈ పథకం ముఖ్య లక్షణాలు 11వ, 12వ తరగతులలో చేరే బాలికలకు ఉచిత ఆన్‌లైన్ కోర్సు మెటీరియల్

ప్రతిభావంతులైన విద్యార్థుల నుంచి తోటి విద్యార్థులకు మార్గదర్శకత్వం వర్చువల్ క్లాసులు, చదువులో సహాయం ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ విభాగాలలో చేరిన బాలికలకు ఈ స్కీమ్ అందుబాటులో ఉంది. కనీస మార్కులు, ప్రతిభ ఆధారంగా సెలక్షన్ జరుగుతుంది

**4. బాలికల విద్యకు ప్రోత్సాహకాలు**

2008లో ప్రారంభించిన ఈ స్కీమ్ ను ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) వర్గాలకు చెందిన బాలికలకు సెకండరీ ఎడ్యుకేషన్ లో చేరికను పెంచడం, బడి మానేసే వారి సంఖ్యను తగ్గించడం దీని లక్ష్యం.

# ఆడబిడ్డల, రైతుల సంక్షేమమే మా కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం


## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




(మహబూబ్‌నగర్, ప్రతినిధి)

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు పూర్తయ్యాయని, ఈ కాలంలో ప్రజా సంక్షేమానికి విశేష ప్రాధాన్యతనిస్తూ అనేక పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన 160 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 2,500 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేసే అవకాశం లభించిందని, గతంలో ఎప్పుడూ ఇంత పెద్ద సంఖ్యలో చెక్కులు ఇవ్వలేదని చెప్పారు. రాబోయే రోజుల్లో మరింత మంది అర్హులైన వారికి ఈ పథకం అందేలా కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, వారి విద్య, ఉపాధి, స్వయం సమృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పథకం కింద తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు సుమారు 4.5 లక్షల ఇళ్లు నిర్మించామని, వచ్చే సంవత్సరం జూన్ 2 నుండి 2 లక్షల ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన వెల్లడించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, సుమారు 25 లక్షల రైతు కుటుంబాలు అప్పుల భారం నుంచి విముక్తి పొందాయని తెలిపారు. మహిళల ఆశీర్వాదం, ప్రజల మద్దతు తమ ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కార్పొరేటర్లు భాను చందర్, కిషన్ నాయక్, అనుప ఆంజనేయులు, తాహేర్, ఫయాజ్, శేఖర్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, నాయకులు రాములు యాదవ్, టంకర కృష్ణయ్య యాదవ్, లీడర్ రఘు, జాజి మొగ్గ నర్సింహులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గురి తప్పని 'వాయు అస్త్ర'.. 100 కిలోమీటర్ల అవతల శత్రువు ఖేల్ ఖతం!




రక్షణ రంగంలో స్వదేశీ పరిజ్ఞానాన్ని చాటుతూ పుణెకు చెందిన నిబే లిమిటెడ్ సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. భారత సైనిక అవసరాలకు తగ్గట్టుగా అత్యంత అత్యాధునికమైన ఆయుధ వ్యవస్థలను రూపొందిస్తూ, దేశ రక్షణ సామర్థ్యాన్ని మరో మెట్టు ఎక్కించింది. తాజాగా ఈ సంస్థ అభివృద్ధి చేసిన 'వాయు అస్త్ర' లోయ్టరింగ్ మ్యునిషన్ (ఆత్మహుతి డ్రోన్), ' సూర్యాస్త్ర' రాకెట్ లాంచర్ వ్యవస్థలు జరిపిన ప్రయోగాలు అద్భుత విజయాలను నమోదు చేశాయి. భారత రక్షణ మంత్రిత్వ శాఖ నిబంధనల ప్రకారం ఎలాంటి ముందస్తు చెల్లింపులు, కొనుగోలు హామీ లేని పద్ధతిలో 'వాయు అస్త్ర-1' పరీక్షలను నిర్వహించారు. రాజస్థాన్‌లోని తారు ఎడారి (పోఖ్రాన్), ఉత్తరాఖండ్‌లోని మంచు పర్వతాలు (జోషిమఠ్) వేదికగా జరిగిన ఈ పరీక్షల్లో 'వాయు అస్త్ర' అమోఘమైన ప్రదర్శనతో ఆకట్టుకుంది. ఇజ్రాయెలీ డిజైన్ ఆధారంగా రూపొందించిన ఈ ఆయుధం శత్రువుల స్థావరాలను క్షణాల్లో బూడిద చేయగలదు.

**పోఖ్రాన్ ఎడారిలో అమోఘమైన గురి!**

ఏప్రిల్ 18, 19 తేదీల్లో పోఖ్రాన్ రేంజ్‌లో జరిగిన యాంటీ-పర్సనల్ (వ్యక్తులపై దాడి చేసే) పరీక్షల్లో ఈ డ్రోన్ తన విశ్వరూపాన్ని చూపించింది. ఖచ్చితమైన దాడి: 10 కిలోల వార్‌హెడ్‌ను మోసుకెళ్తూ, 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాన్ని కేవలం ఒక మీటర్ కన్నా తక్కువ తేడాతో (జజూ) ఒకే ప్రయత్నంలో ఛేదించింది. కమాండ్ బదిలీ: గ్రౌండ్ కంట్రోల్ స్టేషన్ నుండి 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫార్వార్డ్ కంట్రోల్ సెగ్మెంట్‌కు దీని నియంత్రణను విజయవంతంగా బదిలీ చేశారు. రాత్రి వేళల్లోనూ రౌద్రం: చీకట్లో కూడా శత్రువుల ట్యాంకులను ఇన్‌ఫ్రారెడ్ కెమెరా సాయంతో రెండు మీటర్ల కచ్చితత్వంతో ధ్వంసం చేసింది. తిరిగి వచ్చే సామర్థ్యం: ఒకవేళ దాడిని మధ్యలోనే రద్దు చేస్తే, సురక్షితంగా వెనక్కి తిరిగి వచ్చి, మరోసారి దాడికి సిద్ధమయ్యే అద్భుత టెక్నాలజీని ఇది ప్రదర్శించింది. జోషిమఠ్ కొండల్లో 'వాయు అస్త్ర' స్టామినా పోఖ్రాన్ ఎడారిలోనే కాకుండా, ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్ (మాలారీ) వద్ద ఉన్న మంచు పర్వతాల పైన కూడా ఏప్రిల్ 26, 27 తేదీల్లో ఈ వ్యవస్థను పరీక్షించారు. సుమారు 14,000 అడుగుల అత్యంత ఎత్తైన ప్రాంతంలో, ఏకధాటిగా 90 నిమిషాలకు పైగా గాల్లో ఎగురుతూ తన లక్ష్యాలను విజయవంతంగా పూర్తి చేసింది. మిషన్ పూర్తయిన తర్వాత క్షేమంగా ల్యాండ్ అయి, తదుపరి విమానాలకు కూడా సిద్ధంగా ఉండే రికవరీ సామర్థ్యాన్ని చాటిచెప్పింది. ఒడిశా తీరంలో గర్జించిన 'సూర్యాస్త్ర' కేవలం డ్రోన్ల రంగాగారంలోనే కాకుండా, రాకెట్ లాంచర్ వ్యవస్థల్లోనూ నిబే లిమిటెడ్ దూసుకుపోతోంది. ఒడిశాలోని చాందీపూర్ ఇంటరీమ్ టెస్ట్ రేంజ్ లో మే 18, 19 తేదీల్లో 'సూర్యాస్త్ర యూనివర్సల్ రాకెట్ లాంచర్' వ్యవస్థను విజయవంతంగా పరీక్షించారు. నిర్దేశించుకున్న అన్ని రక్షణ లక్ష్యాలను ఈ లాంచర్ అత్యంత కచ్చితత్వంతో చేరుకుందని సంస్థ ప్రకటించింది.

# భారత రాజ్యాంగము

## రాజ్యాంగం




ఆర్టికల్ 19

అవి 18వ ఆర్థికలు అర్థము లోవల బిరుదులుగా పరిగణించబడవు. సమానత్వ సిద్ధాంతం. వలన ప్రతిభను గుర్తించరాదనుట శిరోధార్యమైనది కాదని పేర్కొనింది.

స్వేచ్ఛ స్వాతంత్ర్యములకు హక్కు
(స్వేచ్ఛ హక్కు)

ఆర్టికల్ 19 : వాక్ స్వాతంత్ర్యము భావ ప్రకటనా స్వేచ్ఛ (Right to Freedom) మొదలగు వాటి విషయంలో రక్షణ :-(1) పౌరులందరు,

(ఎ) వాక్ స్వాతంత్ర్యము (Freedom of Speech), భావ ప్రకటన స్వాతంత్ర్యము (Freedom of expression)

(బి) శాంతియుతముగ, ఆయుధములు లేకుండ సమావేశమగుటకు;

చేయుటకు; (సి) అసోసియేషన్లు, లేదా యూనియన్లు లేదా సహకార సంఘాలు) ఏర్పాటు [Inst. by the Const. (97th Amdt.) Act, 2011, w.e.f. 15-02-2011]

(డి) భారతదేశ భూభాగము నందంతటను స్వేచ్ఛగా సంచరించుటకు;

(ఇ) భారతదేశ భూభాగమందు ఏ భాగంలో నైనను నివసించుటకు, మరియు స్థిర నివాసము ఏర్పరచుకొనుటకు; మరియు

(25) రాజ్యాంగం (44వ సవరణ) చట్టం, 1978 ద్వారా తొలగించబడింది, 20-6-1979 నుండి అమలులోకి వచ్చిందిరి

(జి) ఏదేని వృత్తిని ఆచరించుటకు లేదా ఏదేని ఉపజీవిక (occupation), వాణిజ్య, వ్యాపారాలను లేదా వర్తకం కొనసాగించడానికి హక్కు కలిగివుందురు.

(2) క్లాజు(1)లోని సబ్-క్లాజు (ఎ)లో ఉన్న దేదియూ, సదరు ఉప క్లాజు ద్వారా ఈవ్వబడిన హక్కును వినియోగించుట పై, అమలులో ఉన్న లేదా చేయబడునదైన ఏదేని శాసనం, యుక్తమైన నిర్బంధనలు విధించునది అయిన యెడల అట్టి నిర్బంధనలు భారతదేశ సార్వభౌమత, అఖండత), రాజ్య భద్రతని, విదేశీ రాజ్యములతో స్నేహ సంబంధాలు, ప్రజాశాంతి, సభ్యత లేక నైతికత వీటి హితముల దృష్ట్యాగాని, న్యాయస్థాన ధిక్కారం, పరువు నష్టం, లేక ఏదేని అపరాధ ప్రేరణ వీటి హితముల దృష్ట్యా విధించబడినచో, అంత మేరకు ఆ శాసనము యొక్క అమలుకు భంగం కలిగించదు లేదా ఆ శాసనము చేయుట నుండి ప్రభుత్వమును [Subs, by the Const. (1st Amdt.) Act, 1951] నివారించదు. (రాజ్యాంగం ద్వారా స్థాపించబడింది. (16వ సవరణ) చట్టం, 1963)

(3) సదరు క్లాజులోని సబ్-క్లాజు (బి)లో ఉన్నదేదియూ, ప్రస్తుతమున్న లేదా చేయబడునదైన ఏదేని శాసనం సదరు ఉపక్లాజు క్రింద ఇవ్వబడిన హక్కు వినియోగంపై ళిభారత దృష్ట్యా విధించునది అయినచో. అంతమేరకు దాని అమలుకు భంగం కలిగించదు. లేదా ఆ శాసనము చేయుట

నుండి ఈ క్లాజులో ఉన్నదేదియూ ప్రభుత్వమును నివారించదు.

(రాజ్యాంగం ద్వారా స్థాపించబడింది. (16వ సవరణ) చట్టం, 1963)

(4) సదరు కాజులోని సబ్-కాజు(సి)లోని దేదియూ, ప్రస్తుతము అస్తిత్వములో నున్నదైననూ, లేదా చేయబడునదైన ఏదేని శాననం, నదరు ఉపకాజు క్రింద ఇవ్వబడిన హక్కు

**ప్రాథమిక హక్కులు**

నియోగంపై (భారత సార్వభౌమత, అఖండత లేకరి ప్రజాశాంతి లేక నైతికత వీటికి సంబంధించిన అతముల దృష్యా యుక్తమైన నిర్బంధనలు విధించబడినచో అంతమేరకు ఆకాశాననముల యొక నులుకు భంగము కలిగించదు లేక ఆ శాననము చేయుట నుండి ఈ నల్-కాజులో ఉన్న దేదియూ ప్రభుత్వమును నివారించదు.

(రాజ్యాంగం ద్వారా స్థాపించబడింది. (16వ సవరణ) చట్టం, 1963)

(5) అస్తిత్వములో ఉన్నదెనను. చేయబడునదెనను ఏదేని శాననము నదురు కాజు యొక్క సబ్ క్లాజు (డి) మరియు (ఇ)రి ద్వారా ప్రదత్తమైన ఏదేని హక్కును వినియోగించుట పై యుక్తమైన సబ్బంధనలను విధించునదైన యెడల, అటి నిర్బంధనలు జనసామాన్య హితము కొరకుగాని. 12 షెడ్యూలు తెగ యొక్క హితముల రక్షణ కొరకు గాని విధించబడినచో అంతమేరకు ఆ ము యొక్క అమలుకు సదరు ఉపకాజులో నున్నదేదియు భంగము కలిగించదు. లేక ఆ ననమును చేయుట నుండి ఆ నబ్-క్లాజులలో నున్నదేదియూ రాజ్యమును నివారించదు.

(రాజ్యాంగం (44వ సవరణ) చట్టం, 1978 ద్వారా, 20-6-1979 నుండి అమలులోకి వచ్చే విధంగా మార్చబడింది)

(6)అస్తిత్వములో ఉన్న ఏదేని శాననము లేక చేయబడునదైన ఏదేని శాననము నదరు రాజు యొక్క నబ్-క్లాజు (జి) ద్వారా ప్రదత్తమైన ఏదేని హక్కును వినియోగించుటపై యుక్తమైన నిర్బంధనలను విధించునదైన యెడల, అట్టి నిర్బంధనలు ప్రజల హితము కొరకు విధించబడినవైనచో, అంతమేరకు ఆ శాననము అమలుకు నదరు నబ్-క్లాజులో నున్నదేదియూ భంగము కలిగించదు, లేక ఆ శాననమును చేయుట నుండి ఆ నబ్-క్లాజులో నున్నదేదియు రాజ్యమును నివారించదు, మరియు ప్రత్యేకించి, అస్తిత్వములో నున్నదైనను. చేయబడునదైనను ఏదేని శాననము, ఈ క్రింద తెలిపిన వాటికి సంబంధించినదైన యెడల, అంతమేరకు ఆ శాన్నము అమలుకు, నదరు నబ్-క్లాజులో నున్నదేదియు భంగము కలిగించదు, లేక ఆ శాననమును చేయుట నుండి ఆ నబ్-క్లాజులో నున్నదేదియూ రాజ్యమును నివారించదు, అవేవనగా

(1) ఏదేని వృత్తి అవలంబించుటకు లేక ఏదేని ఉపజీవిక, వ్యాపారము లేదా వర్తకమును కొనసాగించుటకు అవశ్యకమగు వృత్తి సంబంధమైన అర్హతలు లేక సాంకేతిక అర్హతలకు, లేక

(2) పూర్తిగాగాని లేదా పాక్షికంగాగాని పౌరులను మినహాయించి లేక ఇతర విధంగా ప్రభుత్వంచే లేదా ప్రభుత్వమునకు చెందిన లేక ప్రభుత్వం యొక్క నియంత్రణలో వున్న ఏదేని కార్పొరేషనుచే ఏదేని వ్యాపారము, వర్తకము, వరిశ్రమ లేదా నర్వీనుకు సంబంధించినదైన యెడల, ఆ మేరకు ఆ శాననముల అమలుకు భంగము కలిగించదు లేక ఆ శాననము చేయుట నుండి ఈ నబ్-క్లాజులో ఉన్నదేదియూ ప్రభుత్వమును నివారించదు.

(1951 నాటి రాజ్యాంగ (మొదటి సవరణ) చట్టం ద్వారా సవరించబడింది)

స్వాతంత్ర్యపు హక్కు (19 నుండి 22వరకు గల ఆర్టికల్స్)

ఆర్టికల్ 19 పై వాఖ్యానము

ఈ ఆర్టికల్, భారత పౌరులకు ఆరు ప్రాథమిక

స్వాతంత్ర్యాలకు హామీ ఇస్తున్నది. ఇది చాలా ముఖ్యమైన ఆర్థికలు. ఆగష్టు 15, 1947 లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినపుడు, అంతకుముందు బ్రిటీష్ ప్రభుత్వం విధించిన ఆంక్షల వల్ల ప్రజలు, జాతి తమ హక్కులు కోల్పోయి బలహీనులు అయ్యారు కాబట్టి, వారు ఆంక్షలు లేని, సంపూర్ణమైన స్వేచ్ఛ కావాలని పట్టుబట్టారు. అయితే, ఆ నాటికి స్వాతంత్ర్య భారతదేశం శైశవ దశలో వుంది, సిర పడవలసిన అవసరం వుంది. అందుచేత, ప్రతి వ్యక్తి తాను Const-10 అనుకొన్నది సాధించేందుకు స్వేచ్ఛ ఇస్తే, దేశం స్థిరత్వం సాధించడం సాధ్యంకాదు. అందుచేత

ఈసారి 2,

9 పాఠశాలల్లో ఫ్రీ ప్రైమల

44

ఎన్నికల సంఘానికి అధికారం ఉంది.

విశ్వసనీయతా ముఖ్యమే

రు కీలక తీర్పు

ఆర్టికల్ 19

సమయంలో, యుక్తమైన నిర్బంధనలతోటి పౌరులకు స్వాతంత్ర్యం ఇవ్వాలని భావించారు. అందుచేత 19 ఆర్టికలు, రెండు తీవ్రతల మధ్య సమతుల్యతతో రూపొందించబడింది. ఈ ఆర్టికలును 1951, 1963, 1978 లలో కొత్త నిర్బంధనలను చేర్చుట ద్వారా సవరించడం జరిగింది.

అరికలు 19(1) ఆరు ప్రాథమిక స్వాతంత్ర్యాలను గురించి వివరిస్తున్నది. కాగా ఆరికలు 19(2) నుండి 19(6) వరకు స్వాతంత్ర్యాల పై వున్న పరిమితులను లేదా నిర్బంధనలను గురించి వివరిస్తున్నది. ఆర్థికలు 19(1) క్రింద పొందుపరచబడిన స్వాతంత్ర్యాలు ఏవంటే, సహజ న్యాయసూత్రాలకు అనుగుణంగాను మరియు పౌర న్యాయ సూత్రాలలో అంతర్గతమైనవిగాను గుర్తించబడిన హక్కులు ఈ హక్కులు పరిపూర్ణమైనవి మరియు నియంత్రణ లేనివి కావు. 19వ ఆర్థికలు క్రింద హక్కులు భారత పౌరులకు మాత్రమే లభించును. 19వ ఆర్టికలు క్రింద స్వాతంత్ర్యాల వినియోగం పై పొందుపరచబడిన నిబంధనలు రెండు షరతులకు సంతృప్తి పరచవలసి ఉంటుంది. అవి :

19(1) వ ఆర్టికలు క్రింద హామీ ఇవ్వబడిన స్వాతంత్ర్యాలు

ప్రాథమిక స్వేచ్ఛలు

సహేతుకమైన పరిమితులు

ఆర్థికలు 19(1) క్రింద హామీ ఇవ్వబడిన స్వాతంత్ర్యాలు

ఆర్టికలు 19(2) నుండి 19(6) వరకు గల క్లాజుల 3 క్రింద రాజ్య నిబంధనలు విధించుటకు ఆధారపడవలసిన కారణాలు.

ఆర్థికలు 19(1)(ఎ):వాక్ మరియు భావ ప్రకటన స్వాతంత్ర్యం.

ఆర్థికలు 19(2) భారతదేశ సార్వభౌమత, అఖండత, దేశ భద్రత, విదేశీ రాజ్యములతో స్నేహ పూర్వక సత్సంబంధాలు, ప్రజా శాంతి, మర్యాద లేక నైతికత, న్యాయస్థానధిక్కారము, పరువు నష్టము, అపరాధమునకు ప్రేరేపించుట మొదలగు వాటి యొక్క హితములు.

ఆర్థికలు 19(1) (బి) : ఆయుధములు లేకుండగను, శాంతి యుతముగను సమావేశ మగుట.

భౌమత్వము మరియు అఖండత ప్రజా శాంతి. ఆర్టికలు 19(3) క్రింద భారతదేశ సార్వ

ఆర్థికలు 19(1) (సి) : అసోసియేషన్లు లేదా సంఘములు ఏర్పాటు చేయుట.

ఆర్టికలు 19(4) క్రింద భారతదేశ సార్వభౌమత్వము మరియు అఖండత, ప్రజా శాంతి.

ఆర్థికలు 19(1)(డి) భారత దేశ భూభాగమునంతటను స్వేచ్ఛగా సంచరించుట.

ఆర్టికలు 19(5) క్రింద జన సామాన్యము యొక్క హితము కొరకు ఏదేని షెడ్యూల్డు జాతి యొక్క హితము కొరకు రక్షణ కొరకు.

ఆర్థికల్ 19

ప్రాథమిక హక్కులు

147

ఆర్థికలు 19(1) (ఇ): భారతదేశ భూభాగమునందు ఏ భాగములో నైనను నివసించుటకు మరియు స్థిర నివాసము ఏర్పరచుకొనుట.

ఆర్థికలు 19(1) (జి) : ఏదేని వృత్తిని అవలంబించుటకు లేక ఉపజీవికను, వ్యాపారమును లేక వర్తకమును సాగించుటకు.

ఆర్థికలు 19(5) క్రింద జన సామాన్యము యొక్క హితము కొరకు ఏదేని షెడ్యూల్డు జాతి యొక్క హితము కొరకు రక్షణ కొరకు.

19(6)

(1) ఏదేని వృత్తిని అవలంభించుటకు లేక ఏదేని ఉపజీవికను వ్యాపారము లేక వర్తకమును సాగించుటకు ఆవశ్యకమగు వృత్తి సంబంధమైన లేక సాంకేతిక అర్హతలు.

(2) ప్రభుత్వముచే, దేశ ప్రభుత్వమునకు చెందిన లేక ప్రభుత్వ నియంత్రణలో వున్న ఏదేని కార్పొరేషనుచే పూర్తిగా లేదా పాక్షికముగా పౌరులను మినహాయించి అయినను ఇతర విధముగానైనను ఏదేని వ్యాపారము, వర్తకము, పరిశ్రమ లేక సేవ కొనసాగించబడుట.

(1) ఈ నిర్బంధన, ఒకానొక హక్కుపై నిర్బంధన విధిస్తూ అనుమతించిన క్లాజులో పేర్కొనబడిన నిర్దిష్ట ప్రయోజనమును సాధించేదిగా వుండాలి.

(2) ఆ నిర్బంధన హేతుబద్ధమైనదిగా వుండాలి. 19వ ఆర్టికలు క్రింద హక్కులు మరియు నిర్బంధనలు.

(సహేతుకమైన పరిమితులు):

భారత రాజ్యాంగం, యుక్తమైన నిర్బంధనలు అంటే ఏమిటో నిర్వచించలేదు. అందుచేత 19(1)వ ఆర్థికలు క్రింద హామీ ఇవ్వబడిన స్వాతంత్ర్యాలకు మరియు ఆర్థికలు 19(2) నుండి

(6) క్లాజుల వరకు ఆర్థికలులో ఏదేని మినహాయింపు క్రింద అనుమతించబడిన సామాజిక నియంత్రణ మధ్య సమతుల్యతను సాధించడానికి ఈ నిర్బంధనలు ఉన్నాయి. వీటిని, కార్యనిర్వహక లేదా శాఖీయ ఉత్తరువుల ద్వారా కాకుండా శాసనము ద్వారా విధించవచ్చును.

చింతామణి రావు VS. స్టేట్ ఆఫ్ ఎం.పి. (AIR 1951 SC 118) కేసులో, సుప్రీంకోర్టు, ఒక యుక్తమైన నిర్బంధన అంతిమమైనదీ, నిర్ణయకమైనదీ అవునా, కాదా అనేది సుప్రీంకోర్టు పర్యవేక్షణకు లోబడి ఉండునని అభిప్రాయపడింది.

భారత సుప్రీంకోర్టు, ఎప్పటికప్పుడు తనచే ఈయబడిన వివిధ తీర్పుల్లో. 'యుక్తమైన నిర్బంధన' అనే పదాన్ని నిర్వచించడానికి ప్రయత్నించింది. 'యుక్త నిర్బంధన' అనే పదబంధమును నిర్ణయించడంలో ఈ క్రింది మార్గ దర్శక సూత్రాలను ప్రకటించింది :

1. ఒక నిర్బంధన, యుక్తమైందా కాదా అనే విషయాన్ని శాసన సభ కాకుండా, న్యాయస్థానాలే అంతిమంగా నిర్ణయించాలి. చింతామణి రావు VS. స్టేట్ ఆఫ్ ఎం.పి. (AIR 1951 SC 118)2.

# అంపశయ్య

## సాహిత్యం



ప్రియాతి ప్రియమైన కవితా! నన్ను వెతుక్కొని చాలా సార్లు వచ్చావని విన్నాను.

నువ్వు నా గుండె తలుపుల్ని తట్టినప్పుడు కరెన్సీనీ, కీర్తినీ కాక్టైల్ చేసుకుని తాగుతున్నాను.
ఆడపిల్లల మీదా, గుఱ్రప్పందాల మీదా రీసెర్చ్ చేస్తున్నాను.
వైట్ కాలర్ లేబరర్స్లో వెర్రిక్రేజ్ పెంచుకున్నాను.
వీధి మేధావిగా పేరు తెచ్చుకున్నాను.

అలాంటప్పుడొచ్చి
నీకు కాల్షిట్ ఇవ్వ లేదంటే ఎలా చెప్పు?

అప్పుడెప్పుడో అమాయకపు చక్రవర్తిగా వున్నప్పుడు నీతో రాత్రీ పగలూ తిరిగిన మాట వాస్తవమే ఆరోజులే వేరు. అమ్మతో చెప్పకుండా, అన్నమైనా ముట్టకుండా నీ వెంటే తిరిగే వాణ్ణి.

ఎక్కడ చూసినా మనమిద్దరమే కదా! సముద్రపు వొడ్డున వెన్నెల కుండపోతగా కురుస్తున్నప్పుడు కావాలని తడిసి ముద్దయి మనం గాఢంగా కౌగలించుకోలేదూ!

వెండి కెరటాలు గట్టెక్కి గుండెలు బాదుకొని విలపిస్తోంటే వెళ్ళి ఓదార్చింది మనమిద్దరమే కదా!

తూరుపు దిబ్బ మీద ప్రకృతి సూర్యుణ్ణి ప్రసవిస్తోంటే మంత్రసాని పనులు చేసింది మనం కాదూ?

తర్వాత తర్వాత, నాకా వయసొచ్చింది అమాయకత్వం పోయి అతి తెలివొచ్చింది.

నువ్వు పరాయి దానిలా కనిపించావ్ నీకు గుర్తుందో లేదో–
ఒక్కోసారి నువ్వు పలకరించినా నాకు మాట పెగలేది కాదు
అప్పటికే నేను–సెక్స్ పుస్తకాల్లో శరీరాల్ని చదువుతున్నాను.

తీపి పెరిగిన బతుకులోకి నేరాభిరుచిని ఇన్సులిన్లా ఇంజెక్ట్ చేసుకుంటున్నాను.
భయాన్నీ, నేరాన్నీ మిళితం చేశాను.
అద్భుతంగా వుంది ప్రపంచానికి పట్టించేశాను అది నా మేను మీద పూలు చల్లింది మనసు వాల్చి నిద్రపోయాను.
సరిగ్గా అప్పుడే వచ్చి నా నాసికారంధ్రాలలో జీవవాయువు ఊదావ్ తియ్యని బాధ
గర్భస్త శిశువులా ముడుచుకున్నాను. అంతా నిద్రలోనే.
కలలో ముఖాల్ని పోల్చుకునేంత కాంతి లేదు.
రాని మెలకువలో పోని భ్రమవు నువ్వు. నిజానికి, నిజానివే నువ్వు.
ఏం లాభం?

ఉరకలు వేసే కోరికలు నీవి. నేలబారు పాటలు నావి.
నీకు స్వీట్ డ్రీమ్స్. నాకు నైట్ మేర్స్.
నీ కోసం శాపగ్రస్తుడిలా నిరంతరం పీడకలల్నే కంటున్నాను.
నాకు కల నిజం, జీవితం భ్రమ
అందుకే కాబోలు–
ఈ మధ్య నువ్వు మాటిమాటికీ గుర్తొస్తున్నావ్ నిన్ను పగలు కలవలేక పోతున్నాను.
దేవతవు నువ్వు
ఎప్పుడూ నవయవ్వనివే.
కానీ నేను
నటించి నటించి నీరసించి పోయాను.
కీర్తి తాగి తాగి కృశించి పోయాను.
మనిద్దరి సంగమం అసాధ్యమసాధ్యం.
మనిద్దరిదీ
అగ్ని, ఆజ్యాల విరహానురాగం
మనం దహించుకు పోయే చోట పెట్టే
శిలాఫలకం మీద ఈ మాటలే రాయాలన్నది
నా వీలునామా:
'అమాయకత్వం, కవిత్వం–

ఈ రెండే
భూమ్మీద దొరికే
అరుదైన వజ్రాలు'
(వెనుదిరిగిన కవి మిత్రులకు జాలిగా)


# Advertisment Tariff

**కలర్ ఫుల్ పేజీ (బ్యాక్) : రూ.50,000/-**
**కలర్ ఆఫ్ పేజీ (బ్యాక్) : రూ.30,000/-**
**కలర్ క్వాటర్ పేజీ (బ్యాక్) : రూ. 20,000/-**

## బ్లాక్ & వైట్

**ఫుల్ పేజీ : రూ.30,000/-**
**ఆఫ్ పేజీ : రూ. 20,000/-**
**క్వాటర్ పేజీ (బ్యాక్) : రూ. 10,000/-**

**Cell : 9381205266**
**8977022449**

## విలేకరులు కావలెను

తెలంగాణ వ్యాప్తంగా మీ ముందుకు వస్తున్న
**జన సమయం** పక్షపత్రికకు
**తెలంగాణలోని అన్ని నియోజక వర్గాల నుండి విలేకరులు కావలెను**

ఆసక్తి కలిగినవారు సంప్రదించండి

**సెల్ : 9381205266**
**8977022449**

# ఆరు గంటల కంటే తక్కువ నిద్రపోతున్నారా..!?

ఆరోగ్యం



ప్రతీ ఒక్కరికీ ఆరోగ్యానికి ఆహారం ఎంత అవసరమో.. నిద్ర అంతే ముఖ్యం. నిద్రపోవటం వల్ల శరీరానికి విశ్రాంతి లభిస్తుంది. శారీరకంగానూ.. మానసికంగా నిద్ర చాలా అవసరం. కానీ నేటి కాలంలో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. ఎంత ప్రయత్నించినా సరిగ్గా నిద్ర పోలేకపోతున్నామంటూ వైద్యులను సంప్రదిస్తున్నారు. ప్రతీ రోజూ 6 గంటలకంటే తక్కువ నిద్రపోతే ఆరోగ్యం దెబ్బ తినే అవకాశం ఉంది. నిద్రలేమి కారణంగా హైపర్ టెన్షన్ మరింత పెరుగుతుంది. నిద్ర లేకపోతే ఏం జరుగుతుందీ.. మంచి నిద్ర ఎలా అలవాటు చేసుకోవాలో నిపుణులు సూచిస్తున్నారు.

మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే నిద్ర చాలా అవసరం. నిద్రపోవటం వల్ల శరీరానికి విశ్రాంతి లభిస్తుంది. శారీరకంగానూ.. మానసికంగా నిద్ర చాలా అవసరం. ప్రతీ రోజూ 6 గంటలకంటే తక్కువ నిద్రపోతే ఆరోగ్యం దెబ్బ తినే అవకాశం ఉంది. నిద్రలేమి కారణంగా హైపర్ టెన్షన్ మరింత పెరుగుతుంది. తగినంత నిద్రపోకపోతే మీ మెదడు సరిగ్గా పనిచేయదు. నిద్ర లేకపోవడం వల్ల చర్మ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. దీని వలన చర్మంపై ముడతలు, నల్లటి వలయాలు కనిపిస్తాయి. దీని ఫలితంగా ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయిలు పెరుగుతాయి. ఇది ఆందోళన, చిరాకు, రక్తపోటు, ఆకలిని కూడా ప్రభావితం చేస్తుంది. కాలక్రమేణా టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచుతుంది. సాధారణంగా మనం నిద్రపోతున్నపుడు హార్ట్ రేట్, బ్లడ్ ప్రెషర్ 10 నుంచి 20 శాతం తగ్గుతాయి. తద్వారా గుండె, రక్త నాళాలు విశ్రాంతి పొంది, రికవర్ అవుతాయి.

**ఆరు గంటల నిద్ర తగ్గితే... తీవ్ర ప్రభావం**

రోజుకు 6 కంటే తక్కువ గంటలు నిద్రపోయే వారిలో హైపర్ టెన్షన్ 20 నుంచి 32 శాతం అధికంగా వచ్చే అవకాశం ఉందని పరిశోధనల్లో తేలింది. కార్టిసాల్, అడ్రినలిన్ వంటి హార్మోన్ల ఉత్పత్తి పెరగటం వల్ల హార్ట్ రేట్ పెరుగుతుంది. రక్త నాళాలు కుంచించుకుపోతాయి. అంతేకాదు.. తగినంత నిద్రపోలేకపోతే ఇన్సులిన్ రెసిస్టెన్స్ పెరుగుతుంది. ఇన్ఫ్లమేషన్ వచ్చే అవకాశం ఉంది. హైపర్ టెన్షన్ సమస్య ఉన్నవారిలో సగం మందికి అసలు తమకీ సమస్య ఉందనే తెలియదు. బీపీని కంట్రోల్‌లో ఉంచాలన్నా 7 నుంచి 9 గంటలు మంచి నిద్ర ఉండాల్సిందే. మగత నిద్ర వల్ల శరీరానికి ఎలాంటి లాభం ఉండదు. ప్రతీ రోజూ ఒకే సమయానికి నిద్రపోవాలి. ఒకే సమయానికి లేవాలి. నిద్రలేమి, గురక ఇతర సమస్యలపై తప్పకుండా దృష్టిపెట్టాలి. నిద్రపోయే ముందు సెల్ ఫోన్ అస్సలు వాడకూడదు. రోజుకు ఆరు గంటల కన్నా తక్కువ నిద్రపోవడం వల్ల గుండె సమస్యలు, స్ట్రోక్, ఊబకాయం, మధుమేహం, నిరాశ, ఒత్తిడి వంటి సమస్యలు వస్తాయి. దీంతో.. నిద్రకు దూరంగా కాకుండా జాగ్రత్తలు పడటం అవసరం.

# షుగర్ ఉన్న వాళ్లకు బెస్ట్ నేచురల్ మెడిసిన్ పనస పిండి, దీనిని ఎలా తీసుకోవాలంటే?



మనం రోజూ తినే పదార్థాల్లో, మన వంట గదిలో ఉండే పదార్థాల్లో అనేక ఔషధ గుణాలు ఉన్నాయనే విషయాన్ని మనం గుర్తించం. ఒకప్పుడు పనస కాయలను కూరగానో, పండుగానో తినేవారు. కానీ నేటి ఆధునిక కాలంలో పనస పిండి ఒక వండర్ పౌడర్ రూపంలో ఆరోగ్య ప్రియుల దృష్టిని ఆకర్షిస్తుంది. షుగర్, కొలెస్ట్రాల్‌తో బాధపడే వారికి, అధిక బరువు తగ్గాలనుకునే వాళ్లకు ప్రకృతి సిద్ధమైన పరిష్కారంగా నిలుస్తోంది. రక్తంలోని చక్కెర స్థాయిలను అదుపు చేస్తూనే గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే రక్షణ కవచంలా నిలుస్తోంది.

ప్రకృతి మనకు ప్రసాదించిన అనేక అద్భుతమైన పండ్లలో పనస పండు కూడా ఒకటి. అయితే ఇది కేవలం పండుగానే కాకుండా పిండి రూపంలో కూడా ఆధునిక ఆరోగ్య ప్రపంచంలో విప్లవాన్ని సృష్టిస్తోంది. మన పూర్వీకులు పనస పండును కేవలం రుచికరమైన ఆహారంగానే చూశారు. కానీ నేటి శాస్త్రీయ పరిశోధనలు, అధ్యయనాలు పనస పండును శక్తివంతమైన సూపర్ ఫుడ్ చెబుతున్నారు. ముఖ్యంగా అనేక లైఫ్ స్టైల్ వ్యాధులతో బాధపడుతున్న నేటి కాలంలో షుగర్‌ని అదుపు చేయడంలో ఈ పనస పిండి బాగా ఉపయోపడుతుందని చీూవీ అధ్యయనం సైతం పేర్కొంది. బియ్యం, గోధుమలు వంటి కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహారానికి ఇది ఒక అద్భుతమైన ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయం. ఈ పనస పిండి రక్తంలోని షుగర్ లెవల్స్‌ని స్థిరంగా ఉంచడమే కాకుండా శరీరానికి అవసరమయ్యే పీచు పదార్థాన్ని కూడా పుష్కలంగా అందిస్తుంది. దీనిని ఇడ్లీ, దోశ, చపాతీ పిండిలో సులభంగా కలుపుకోవచ్చు. తక్కువ కేలరీలు, ఎక్కువ పోషకాలతో నిండిన ఈ పనస పిండిని మన ఆహారంలో భాగం చేసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. పనస పిండిలో ఉండే ముఖ్యమైన ప్రయోజనం ఏమిటంటే ఇది గ్లైసెమిక్ ఇండెక్స్‌ని తగ్గిస్తుంది. వరి లేదా గోధుమ పిండితో పోలిస్తే ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. కాబట్టి భోజనంలో లేదా ఇడ్లీ లేదా దోశ పిండిలో ఒక చెంచా కలుపుకుని తినడం వల్ల బ్లడ్‌లో షుగర్ లెవల్స్ అకస్మాత్తుగా పెరకుండా ఉంటాయి.

**బరువు తగ్గడానికి**

పనస పిండిలో పీచు పదార్థం అధికంగా ఉంటుంది. ఇది తిన్న తర్వాత కడుపు నిండుగా ఉన్న అనుభూతి కలుగుతుంది. దీని వ్లల బాగా ఎక్కువగా తినేయడం తగ్గుతుంది. అలాగే తక్కువ కేలరీలు ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది బెస్ట్ ఆప్షన్. ఇందులో ఉండే విటమిన్లు, ఖనిజాలు ఆహారం శక్తిగా మారే ప్రక్రియను వేగవంతం చేస్తాయి. శరీరంలో అనవసరంగా పేరుకుపోయిన కొవ్వు నిల్వలు పేరుకుపోకుండా అడ్డుకుంటుంది.

**జీర్ణశక్తి మెరుగుపడుతుంది**

ఈ పనస పిండి అధిక ఫైబర్ కంటెంట్ కలిగి ఉండటం వల్ల మలబద్ధకం సమస్య తగ్గుతుంది. ఇది ప్రేగుల్లోని మంచి బ్యాక్టీరియాను పెంచి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అలాగే పేగుల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి సిస్టమ్‌ను క్లీన్‌గా ఉంచుతుంది. మంచి బ్యాక్టీరియాను పెంచి గ్యాస్, ఎసిడిటీ, ఉబ్బరం సమస్యలు తగ్గుముఖం పట్టడానికి తోడ్పడుతుంది.

# టీ20ల్లో డబుల్ సెంచరీ: నా ఆశ, ఆశయం అదే: వైభవ్ సూర్యవంశీ

క్రీడలు




ఐపీఎల్ ప్లేఆఫ్స్ బెర్తులు ఖరారయ్యాయి. రాజస్థాన్ రాయల్స్ ఆఖరి ప్లేఆఫ్ స్థానాన్ని సుస్థిరం చేసుకోవడంతో ఈ సీజన్ నాకౌట్ దశకు రంగం సిద్ధమైంది. వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ 30 పరుగుల తేడాతో విజయం సాధించి, చివరి నాలుగు స్థానాల్లో చోటు దక్కించుకుంది. దీంతో లీగ్ దశకు తెర పడింది. ఇక ప్లేఆఫ్స్ మొదలు కానున్నాయి.

రాజస్థాన్ రాయల్స్ ప్లేఆఫ్స్ కు అర్హత సాధించడంలో కీలక పాత్ర పోషించాడు ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ. ఆరంభం నుంచీ ఐపీఎల్ లో సత్తా చాటుతూనే వస్తోన్నాడు. రెండు సీజన్లల్లో 21 మ్యాచ్‌ల్లో 39.76 సగటు, 223.87 స్ట్రైక్ రేట్‌తో 835 పరుగులు సాధించాడు. వీటిలో రెండు శతకాలు, నాలుగు అర్ధ శతకాలు ఉన్నాయి. అతని అత్యధికంగా వ్యక్తిగత స్కోరు 103. మొత్తం 77 సిక్సర్లు కొట్టాడు. తాజాగా తన లక్ష్యం ఏమిటో వివరించాడు. క్రిస్ గేల్ రికార్డును బద్దలు కొట్టి, టీ20 క్రికెట్‌లో తొలి డబుల్ సెంచరీ చేయడమే తన తదుపరి లక్ష్యమని తెలిపాడు. టీ20ల్లో 200 పరుగుల సాధించిన ప్లేయర్‌గా చరిత్ర సృష్టించాలనేది తన టార్గెట్ అని స్పష్టం చేశాడు. ఇంగ్లాండ్ మాజీ సారథి కెవిన్ పీటర్సన్ యూట్యూబ్ షో 'ది స్విచ్'లో నిర్వహించిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో వైభవ్ సూర్యవంశీ మాట్లాడాడు. వైభవ్ తన అంతిమ లక్ష్యం టీ20లో 200 పరుగులు చేయడమేనని వెల్లడించాడు. "టీ20లో 200 పరుగులు చేయాలనుకుంటున్నాను" అని పీటర్సన్‌తో చెప్పాడు. 2013లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున క్రిస్ గేల్ 175 పరుగులు చేసి అత్యధిక టీ20 స్కోరును నెలకొల్పాడు. ఈ రికార్డును అధిగమించడమే తన లక్ష్యమని వైభవ్ పేర్కొన్నాడు. ఏ మ్యాచ్‌లో అయినా తాను 20 ఓవర్లు బ్యాటింగ్ చేస్తే, ఆ రికార్డును కచ్చితంగా బద్దలు కొడతానని తేల్చి చెప్పాడు.

టీ20 క్రికెట్‌లో వైభవ్ సూర్యవంశీకి అత్యధిక స్కోరు 144 పరుగులు. అండర్-19 వరల్డ్ కప్ ఫైనల్‌లో ఇంగ్లాండ్‌పై 175 పరుగుల మ్యాచ్-విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడి సత్తా చాటాడు. అలాగే యూత్ వన్డే క్రికెట్‌లో వేగవంతమైన సెంచరీ (ఇంగ్లాండ్‌పై 52 బంతుల్లో 100 పరుగులు) రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు.

# 'దృశ్యం 3' క్లైమాక్స్ ఒక్కటే కాపాడాలి

సినిమా

దృశ్యం' ఫ్రాంచైజీకి కల్ట్ ఫ్యాన్ బేస్ వుంది. థ్రిల్లర్ ఎలా తీయాలి, ఎలా తీయొచ్చు... అని చెప్పడానికి ఓ బెస్ట్ ఎగ్జాంపుల్ ఈ సినిమా. ప్రతీ సామాన్యుడులోనూ ఓ హీరో ఉంటాడు. ప్రతీ తండ్రీ.. తన కుటుంబాన్ని కాపాడుకోవడానికి ఎంత దూరమైనా వెళ్తాడు అని చెప్పిన స్క్రిప్టు ఇది. సామాన్య జనానికి చాలా ఈజీగా కనెక్ట్ అయ్యింది. అందుకే ఏ భాషలో తీసినా సూపర్ హిట్ కొట్టింది. 'దృశ్యం 2' కూడా అంచనాల్ని అందుకోగలిగింది. ఒకే కేసు చుట్టూ ఈ రెండు సినిమాలూ తిరిగినా ఎక్కడా గ్రిప్ తప్పలేదు. ఇప్పుడు దృశ్యం 3 వచ్చింది. ఈసారీ అదే కేసు. దాని చుట్టూనే ఇన్వెస్టిగేషన్. మరి దృశ్యం 1, 2లలో ఉన్న సస్పెన్స్, థ్రిల్లింగ్ మూమెంట్స్... 3వ భాగంలోనూ ఉన్నాయా? ఈ కేసుకి ఈసారైనా ముగింపు పలికారా..?

జార్జ్ (మోహన్ లాల్) పాత విషయాలన్నీ తన కుటుంబంతో కలిసి సంతోషంగా జీవితం గడిపేస్తుంటాడు. తన జీవితానుభవాలతో ఓ సినిమా కూడా తీస్తాడు. అది సూపర్ హిట్ అవుతుంది. కూతురు అంజు (అన్సిబా హాసన్)కు పెళ్లి చేయాలనుకొంటాడు. అయితే కుదిరిన ప్రతీ సంబంధం వెనక్కి వెళ్లిపోతుంటుంది. తన గురించి ఎవరో తప్పుగా ప్రచారం చేసి, సంబంధాల్ని చెడగొడుతుంటారు. ఆ అవసరం ఎవరికి వచ్చిందన్న వేదన... జార్జ్ ని కుదురుగా ఉండనివ్వదు. అంతే కాదు... తనని, తన కుటుంబాన్నీ ఎవరో ఫాలో అవుతున్నారనిపిస్తుంది. అర్థరాత్రి పూట.. తన తోటలోకి ఎవరో వచ్చి వెళ్తున్నట్టు అనుమానాలు మొదలవుతాయి. అంతేకాదు.. ముగిసిపోయిందనుకొన్న కేసు మళ్లీ ఎవరో తిరగతోడుతున్నట్టు అనిపిస్తుంది. ఇవన్నీ తన అనుమానాలేనా, లేదంటే నిజంగానే.. ఎవరైనా తనని ఫాలో




అవుతున్నారా, ఆరేళ్ల క్రితం దాచి పెట్టిన రహస్యాల్ని తవ్వుతున్నది ఎవరు? తన కుటుంబానికి ఆపద వస్తే.. జార్జ్ ఈసారి ఏం చేశాడు? అనేదే 'దృశ్యం 3' కథ.

'దృశ్యం' గుర్తుండే ఉంటుంది. ఓ హత్య కేసు తన కుటుంబంపై పడకుండా అడ్డుపడిపోతాడు హీరో. అందుకు ఆ హీరో చేసిన ప్రయత్నాలు, సాహసాలు అబ్బురపరుస్తాయి. సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ ఎక్స్‌పీరియర్స్ ఇచ్చిన ఫ్యామిలీ డ్రామా. దర్శకుడు జీతూ జోసెఫ్ సక్సెస్ అయ్యింది ఇక్కడే. ఓ థ్రిల్లర్‌ని ఫ్యామిలీ డ్రామా నేపథ్యంలో చెప్పడం నచ్చింది. పార్ట్ 2 కూడా అంతే. ముగిసిపోయిందనుకొన్న కేసు మళ్లీ విచారణకు వస్తుంది. ఈసారి కూడా జార్జ్ తన కుటుంబానికి అండగా నిలుస్తాడు. ఇప్పుడు పార్ట్ 3 వంతు. ఈసారీ కథ మారలేదు. కేసూ మారలేదు. అదే కేసు.. మళ్లీ విచారణకు వస్తుందేమో, తన కుటుంబం జైలు పాలు అవుతుందేమో అని భయపడ్డ ఓ తండ్రి.. ఈసారి ఎలా రక్షకుడిగా మారాడు అనేదే కథ.

పార్ట్ 1, 2, 3 సేమ్ కథ, సేమ్ డ్రామా. అయితే పార్ట్ 3లో మునుపటి భాగాలతో పోలిస్తే సస్పెన్స్, థ్రిల్ మిస్సయ్యాయి. ఫస్టాఫ్ మరీ... నిదానంగా సాగుతుంటుంది.

అక్కడక్కడ ఇన్వెస్టిగేషన్ మూడ్ వస్తుంది. తన కూతురికి పెళ్లి సంబంధాలు చూడడం, అవి తప్పిపోవడం, జార్జ్ మదనపడడం, అందుకు గల కారణాలు తెలుసుకోవడంతో... ఇంట్రవెల్ కార్డ్ పడుతుంది. ఇంట్రవెల్ కి ముందు ఓ కొత్త పాత్ర ప్రవేశించి, కథలో ఆసక్తి పెంచే ప్రయత్నం చేశారు. కానీ అది పూర్తి స్థాయిలో ఫలితాన్ని అందివ్వలేదు. జర్నలిస్టు కోణంలో ఇన్వెస్టిగేషన్ జరపడం మంచి ఆలోచనే. అయితే దాన్ని పూర్తి స్థాయిలో వాడుకోలేదు. సహదేవన్ (మురళీ గోపీ) పాత్ర ప్రవేశించినప్పటి నుంచీ కాస్త కన్ఫ్లిక్ట్ మొదలవుతుంది. అయితే ఇంట్రవెల్ తరవాత కూడా కథనంలో వేగం రాదు. దర్శకుడు ఏవేవో చెప్పుకొంటూ వెళ్తుంటాడు. అవేం పెద్దగా రిజిస్టర్ కావు. మైండ్ గేమ్ తో పెద్దగా పని లేకుండా సన్నివేశాలు సాగుతుంటాయి. జీతూ నుంచో, దృశ్యం ఫ్రాంచైజీ నుంచో.. ప్రేక్షకులు ఇంకా ఎక్కువ కోరుకొంటూ ఉంటారు. వాళ్లకి ఇవన్నీ సాధారణ సన్నివేశాలుగా అనిపిస్తాయి. అంతే తప్ప సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ ఫీలింగ్ ఇవ్వవు. పైగా... దృశ్యం అనగానే తెలుగు ప్రేక్షకులకు రాంబాబు (వెంకటేష్) గుర్తొస్తాడు. తెలుగులో రీమేక్ చూసి, అలవాటు చేసుకోవడం వల్ల.. కొన్ని పాత్రలు, వాటి నేపథ్యం తెలుగు ప్రేక్షకులకు కొంత కొత్తగా అనిపించొచ్చు.

సినిమా మరో 30 నిమిషాల్లో ముగుస్తుందగా దర్శకుడు మళ్లీ పట్టు సాధించాడు. అక్కడ సహదేవన్ పాత్రని మరింత యాక్టీవ్ చేశాడు. అంతేకాదు... ప్రభాకరన్ (సిద్దిఖీ) పాత్రని తీసుకురావడం, తాను రివైంజ్ కోసం ఓ డ్రామా ఆడడం ఇవన్నీ.. పర్ఫెక్ట్ గా కుదిరాయి. ఈసారి జార్జ్ తన కుటుంబాన్ని ఎలా కాపాడుకొంటాడో అనే ఆసక్తిని పెంచాయి. అయితే ఇప్పుడు కూడా జార్జ్ తన ప్రత్యర్థుల కంటే ఓ అడుగు ముందే ఆలోచిస్తాడన్న విషయం ప్రేక్షకులకు తెలుసు. హీరో గెలుపు ప్రేక్షకులకు కొత్తగా అనిపించదు కానీ, కాస్త థ్రిల్ అయితే కలిగిస్తుంది. –ఇకనైనా వదలేద్దాం... ఈ కథకు ముగింపు పలుకుదాం–




అని ఓ పాత్రతో చెప్పించి –పార్ట్ 3–తో దృశ్యం ఫ్రాంచైజీకి శుభం కార్డు వేసినట్టు కనిపించారు. కానీ.. చివర్లో –నాకు అది కావాలి– అని ఐజీ గీతా (ఆశా శరత్) తన భర్తని కోరడంతో జీతూ ఈ కథని ఇంకా కొనసాగించాలని అనుకొంటున్నాడన్న సంగతి అర్థం అవుతుంది. సో.. పార్ట్ 3 ఫలితం ఎలా ఉన్నా, పార్ట్ 4 కోసం సిద్ధంగా ఉండాల్సిందే. మోహన్ లాల్ పాత్ర ఔచిత్యం తెలిసిన నటుడు. జార్జ్ పాత్రకు ఎంత కావాలో అంతా చేశాడు. అంతే చేశాడు. ఒక్క మిల్లీ మీటర్ కూడా ఎక్కువ నటించలేదు. ఓ నగటు తండ్రిగా మరోసారి ఆకట్టుకొన్నాడు. మురళీ గోపీలో క్రూరత్వం ఉట్టిపడింది. తన కళ్లు కూడా భయంకరంగా కనిపించాయి. మీనా పాత్రకు పెద్దగా ప్రాధాన్యం లేదనే చెప్పాలి. పిల్లల పాత్రలూ అంతే. 'దృశ్యం' ఫ్రాంచైజీని ఓ థ్రిల్లర్ గా చూడడం లేదు. ఫ్యామిలీ డ్రామానే అనుకొంటున్నారు. కానీ ప్రేక్షకులు మాత్రం ఈ సిరీస్ ని థ్రిల్లర్ గానే అనుకొంటున్నారు. వాళ్లకు సీట్ ఎడ్జ్ మూమెంట్స్ ఇవ్వాల్సిందే. ఈ విషయంలో 'పార్ట్ 3' కొంత తడబడింది. పాటలు లేకపోవడం పెద్ద ప్లస్. రెండు మూడు లొకేషన్లతోనే సినిమాని నడిపించేశారు. ఈ కథకు అంతకు మించి అవసరం కూడా లేదు. ఫస్టాఫ్ లో లాగ్, సెకండాఫ్ లో కొంత విసుగు లేకుండా ఉంటే బాగుండేది. క్లైమాక్స్ లో మాత్రం జీతూ తన మార్క్ చూపించాడు. అదే బిగి.. ఫస్టాఫ్ లో కూడా ఉంటే బాగుండేది.

# జడ్చర్లలో రూ.80 లక్షలతో నూతన ప్రభుత్వ పాఠశాల భవనానికి శంకుస్థాపన








## నూతన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యంపిపిఎస్ భవనానికి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి భూమిపూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు

**మహబూబ్‌నగర్,జన సమయం ప్రతినిధి:**

జడ్చర్ల మండల పరిధిలోని బాదేపల్లి పాతబజార్ హరిజనవాడలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ సహకారంతో రూ. 80 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యంపిపిఎస్ భవనానికి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి భూమిపూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, పాఠశాల భవన సమస్యను ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. అనంతరం అరబిందో ఫార్మా యాజమాన్యంతో నిరంతరం చర్చలు జరిపి, వారి సామాజిక బాధ్యత సిఎస్ఆర్ నిధుల కింద నూతన పాఠశాల భవన నిర్మాణానికి ముందుకు తీసుకువచ్చినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రతి కార్పొరేట్ సంస్థ తమ లాభాల్లో రెండు శాతం నిధులను సామాజిక బాధ్యత కింద సమాజ శ్రేయస్సు కోసం ఖర్చు చేయాల్సి ఉంటుందని కలెక్టర్ గుర్తు చేశారు. ముఖ్యంగా విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ఈ నిధులను వినియోగిస్తే సమాజానికి మరింత మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న అరబిందో ఫార్మా సంస్థ యాజమాన్యానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అనేక ప్రభుత్వ పాఠశాలలు శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటి పునర్నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అరబిందో ఫార్మా సంస్థ రూ. 4 కోట్ల ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చిందని ఎమ్మెల్యే వెల్లడించారు. ఇందులో భాగంగానే బాదేపల్లిలో రూ. 80 లక్షల వ్యయంతో నూతన పాఠశాల భవన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆమోదంతో పాత భవనాన్ని తొలగించి కొత్త భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఉరుకొండ మండలం గుడిగానిపల్లిలో రూ. 1.20 కోట్ల వ్యయంతో మరో నూతన పాఠశాల భవన నిర్మాణానికి కూడా అరబిందో ఫార్మా సంస్థ ముందుకు వచ్చిందని తెలిపారు. రాబోయే రోజుల్లో అమ్నియల్, హెటరో ఫార్మా సంస్థల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతుల ఏర్పాటు, వాటి నిర్వహణ బాధ్యతలు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ, మౌలిక వసతుల కొరత కారణంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తే భవిష్యత్తులో వారు కూడా ఐఎఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత ఉద్యోగాలు సాధించగలరని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత, మండల విద్యాధికారి మంజులాదేవి, అరబిందో ఫార్మా కంపెనీ డి.జి .ఎంజనార్ధన్ రెడ్డి,అరబిందోఫార్మా ఏ.జి.యం. (సి.ఎస్.ఆర్) ఆరుట్ల నరసింహా రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు,విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

TGTEL/26/A2074


# బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి








(మహబూబ్‌నగర్, జనసమయం)

పవిత్ర బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పర్వదినాన్ని పురస్కరించుకొని మహబూబ్‌నగర్ నగరంలోని మయూరి పార్కు వద్ద గల హైలే హద్దీస్ ఈద్గా వద్ద ఘనంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం ఎమ్మెల్యే ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పర్వదినం త్యాగం, నిస్వార్థత, దానధర్మాల ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. సమాజంలో పరస్పర ప్రేమ, సౌహార్దం, సహనం పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. సమాజంలో మత భేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి జీవించడం ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి పండుగ మనలోని మానవత్వాన్ని, సేవాభావాన్ని పెంచేందుకు దోహదపడు తుందని చెప్పారు. ముఖ్యంగా బక్రీద్ పర్వదినం మనకు త్యాగం, పరస్పర సహకారం, పేదలకు సహాయం చేయడం వంటి విలువలను గుర్తు చేస్తుందని ఆయన అన్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా విద్యా రంగంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, డిజిటల్ లెర్నింగ్ సెంటర్ల స్థాపన, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాల కల్పన వంటి చర్యలతో విద్యా రంగాన్ని బలోపేతం చేస్తున్నామని వివరించారు. అలాగే, సమాజంలో శాంతి, సామరస్య వాతావరణం నెలకొనాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా వ్యవహరిం చాలని పిలుపునిచ్చారు. చిన్న చిన్న విభేదాలను పక్కనబెట్టి సోదరభావంతో జీవిస్తేనే సమాజం ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో యూసుఫ్ బిన్ బదర్, మహ్మద్ సలీమ్, జియౌద్దీన్ సైఫ్, నేమతుల్లా సాబ్, జాబేర్ బిన్ సయీద్, ఇస్సా అమోధి తదితరులు పాల్గొన్నారు .

**Editor, Publisher & Owner, & Place of Publication:** V. YADAMMA H.No. C154,Parvathapur Village,Ghanapur Mandal Wanaparthy Dist.Telangana - 509380, email : janasamayam@gmail.com, **Cell : 9381205266,8977022449**
**Printed at :** Mythri Art Printers, Shop No. 10, Dcc Bank Complex, Mahabubnagar,Telangana-509001.
**Office :** H.No. 4-42-332, Chennareddy Nagar, Asbestos Colony, Hyderabad (TG) 500037 www.janasamayam.com